ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖపట్నం
మంగళవారం 29 ఆగస్టు 2017 | 16


రావికమతం మండలం జి.చీడిపల్లిలో చెరువును తలపిస్తున్న పొలాలు

ఖరీఫ్ సాగుకు వాతావరణం పూర్తి సానుకూలంగా మారింది. జిల్లావ్యాప్తంగా ఆదివారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని మండలాల్లో ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తూనే ఉంది. ఏజెన్సీలోని అన్ని మండలాల్లో వర్షాలు విస్తారంగా పడుతున్నాయి. గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల కల్వర్టులపై నాలుగైదు అడుగుల ఎత్తున నీరు ప్రవహిస్తుండడంతో పదుల సంఖ్యలో గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. ముంచంగిపుట్టు మండలం ఎకరచ్చపల్లి వద్ద గెడ్డలో పడి ఓ గిరిజనుడు కొట్టుకుపోయి మృతి చెందాడు. జోలాపుట్టు జలాశయానికి ప్రధాన నీటి వనరు అయిన మత్స్యగెడ పాయలు వరద నీటితో పోటెత్తాయి. హుకుంపేట, అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగుడ మండలాల్లో రహదారులు పలుచోట్ల కోతకు గురయ్యాయి. భారీ వర్షాల కారణంగా ఏజెన్సీ వ్యాప్తంగా జన జీవనం స్తంభించింది. మైదాన ప్రాంతంలోని ఐదారు మండలాలు మినహా మిగిలిన అన్ని మండలాల్లో సోమవారం భారీ వర్షం పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. చోడవరం, మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని పల్లపు ప్రాంతాల్లో పంట భూములు నీటి మునిగాయి. శారద, పెద్దేరు, బొడ్డేరు, సర్పా, వరహా నదుల్లో వరద నీటి ప్రవాహం పెరిగింది. 7

కుండపోత


పాడేరు: బొక్కెళ్లు-ఈ కొత్తూరు గ్రామాల మధ్య పొంగి ప్రవహిస్తున్న మత్స్యగెడ్డ

జిల్లా అంతటా కరువుతీరా వర్షాలు

- పంట పొలాల్లో భారీగా చేరిన నీరు
- చెరువులను తలపిస్తున్న లోతట్టు ప్రాంతాల్లోని పొలాలు
- పలుచోట్ల నీటమునిగిన వరినాట్లు
- ఖరీఫ్ సాగుకు సానుకూలంగా మారిన వాతావరణం
- మెట్ట పంటలకు జీవం పోసిన వానలు
- అన్నదాతల మోముల్లో ఆనందం
- జి.మాడుగుల మండలంలో అత్యధికంగా 166.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు


రాంబిల్లి మండలంలోని కొత్తూరు వద్ద పాత వంతెనను తాకుతూ ప్రవహిస్తున్న మేజర్ శారదా నది

మన్యం జలదిగ్బంధం

- పొంగుతున్న వాగులు, గెడ్డలు
- కల్వర్టుల మీదుగా వరద ప్రవాహం
- 200 గ్రామాలకు రాకపోకలకు బంద్
- జి.మాడుగులలో గెడ్డలో పడి గిరిజనుడి మృతి
- పలుచోట్ల ఛిద్రమైన రహదారులు 7


పాడేరు: నక్కలపుట్టు-పాడేరు రహదారిలో ప్రవహిస్తున్న గెంజిగెడ్డ

.... ఫొటోలు సెంటర్‌స్ప్రెడ్‌లో

నేడు కూడా భారీ వర్షాలు

విశాఖపట్నం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో రానున్న 24 గంటల్లో భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక ఉప కలెక్టర్ సీహెచ్ సత్తిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి అధికారులు ఆయా కేంద్రాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే జిల్లా అధికారులకు సమాచారం అందజేయాలని కోరారు.


సీలేరు: జీకే వీధి మండలం అగ్రహారం వద్ద వంతెనపై నుంచి ప్రవహిస్తున్న వరద నీరు

ముడసర్లోవ పార్కులో
మినీ వైజాగ్


విలేకరులతో మాట్లాడుతున్న వుడా వీసీ

- 1000 నుంచి 1500 గజాల్లో మినియేచర్ సిటీ నిర్మాణం
- 1930-40 నాటి నగరాన్ని ప్రతిష్ఠించే యత్నం
- విశాఖ నగరాభివృద్ధి సంస్థ కసరత్తు
- సీనియర్ ఆర్కిటెక్ట్ రాజ్ ఎక్స్‌పెడిత్‌కు బాధ్యతలు
- రెండు నెలల్లో టెండర్లు
- పర్యాటకులను ఆకట్టుకునేలా పార్కు కూడా అభివృద్ధి 6

దేశంలో విజయోత్సాహం

వైసీపీలో నైరాశ్యం

- చంద్రబాబు పాలనా దక్షతకు నంద్యాల ఓటర్లు పట్టంకట్టారన్న అధికార పార్టీ నేతలు
- కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ విజయం ఖాయమని ధీమా
- సీఎంను ఉద్దేశించి జగన్ చేసిన వ్యాఖ్యలే తమ కొంప ముంచాయంటున్న విపక్ష నేతలు
- ప్రతిపక్షం చేసిన తప్పులు టీడీపీకి కలిసివచ్చాయన్న కాంగ్రెస్


నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించిన సందర్భంగా మంత్రి అయ్యన్నపాత్రుడుకు మిఠాయి తినిపిస్తున్న ఎంపీపీ సుకల రమణమ్మ

నర్సీపట్నం, ఆగస్టు 28: నంద్యాల విజయం అధికార తెలుగుదేశం పార్టీలో ఆనందోత్సాహాలను నింపింది. రాష్ట్ర విభజన అనంతరం సమర్థ నాయకత్వంతో నవ్యాంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి దిశగా నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలనా దక్షతకు నంద్యాల ఓటర్లు పట్టం కట్టారన్న భావన అధికార పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. నంద్యాల ఉప ఎన్నికను అధికార, ప్రతిపక్ష పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ప్రతిపక్ష నేత జగన్ తన స్థాయి, హోదాను కూడా పక్కనపెట్టి గెలుపుకోసం 15 రోజులపాటు శ్రమించినప్పటికీ ఫలితం లేకపోయింది. అధికార పార్టీ నుంచి వచ్చిన శిల్పా మోహన్‌రెడ్డిని తమ పార్టీ అభ్యర్థిగా వైసీపీ రంగంలోకి దించినప్పటికీ 27 వేల ఓట్లకు పైగా తేడాతో వైసీపీ పరాజయం పాలుకావాల్సి వచ్చింది. నంద్యాల విజయోత్సవాన్ని అధికార పార్టీ శ్రేణులు జిల్లావ్యాప్తంగా వేడుకగా జరుపుకోవడం గమనార్హం. మంగళవారం జరగనున్న కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా టీడీపీ విజయం తథ్యమనే భావన ఆ పార్టీ నాయకుల్లో వ్యక్తమవుతోంది. ఇక వైసీపీ విషయానికొస్తే ఎన్నికల ప్రచారంలో ... మిగతా 6వ పేజీలో

మళ్లీ తెరపైకి నెల్లిపూడి భూవివాదం

- కలెక్టర్ ఆదేశాలతో రైతులకు నోటీసులు
- పరిహారం వస్తుందని చెప్పి అప్పట్లో డబ్బులు వసూళ్లు చేశారని రైతుల ఆరోపణ
- 'కొండకు టెండర్' శీర్షికతో ప్రచురించిన 'ఆంధ్రజ్యోతి'
- రికార్డుల నుంచి పేర్లు తొలగిస్తాం : తహసీల్దార్


తహసీల్దార్‌ను కలిసిన రైతులు

నక్కపల్లి : మండలంలోని నెల్లిపూడి గ్రామంలో గత ఏడాది వెలుగు చూసిన భూ వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. గ్రామంలోని సర్వే నెంబరు 88 లక్ష్మీదేవి కొండ, సర్వే నెంబరు 39 మరో కొండపై రైతులు సాగులో ఉన్న భూములు రాత్రికి రాత్రే రికార్డులు మార్చిన విషయంపై 'కొండకు టెండర్' అనే శీర్షికతో 2016 ఆగస్టు 4వ తేదీన 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. ఈ రెండు కొండ భూముల రికార్డులు మార్చి రూ.కోట్లాది పరిహారం స్వాహా చేయాలని వేసిన స్కెచ్‌ను 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తేవడం అప్పట్లో సంచలనం కల్గించింది. నెల్లిపూడిలో జరిగిన భూకుంభకోణాలపై ఇటీవల కొందరు సిట్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో వెబ్‌లాండ్‌లో అడ్డగోలుగా పేర్లు నమోదైన వారందరికీ నోటీసులివ్వాలని తహసీల్దార్ రాణీ అమ్మాజీని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. దీంతో తహసీల్దార్ రాణీ అమ్మాజీ ఇటీవల 90 మందికి నోటీసులు జారీ చేశారు. రికార్డుల్లో మీ పేర్లు ఎలా నమోదయ్యాయో తెలియజేయాలంటూ నోటీసులు పేర్కొన్నారు. దీంతో నోటీసులు అందుకున్న వారంతా ఉలిక్కిపడ్డారు. ఈ మేరకు సోమవారం తమకు అందిన నోటీసులను పట్టుకుని వారంతా తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. తాము ఈ భూముల్లో లేమని కోస్టల్ కారిడార్‌లో తమ గ్రామం ఉందన్నారు. అందుచేత ఇలా కొండపై సాగులో ఉన్నట్లు పేర్లు నమోదు చేస్తే ఎకరానికి రూ.13లక్షలు ప్రభుత్వం పరిహారం అందజేస్తుందని తమ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు తమను నమ్మించారని చెప్పారు. ఇందుకుగానూ తమ వద్ద నుంచి భారీగా వసూళ్లు చేశారని, పరిహారం వచ్చిన తరువాత మరికొంత సొమ్ము ముట్టజెప్పాలని షరతు పెట్టారని తహసీల్దార్‌కు నేరుగా తెలియజేశారు. ఈ భూముల్లో తమ పేర్లు ఎలా నమోదు చేశారో ?ఎక్కడ చేశారో కూడా తమకు తెలియదన్నారు. దాదాపు రూ.25 లక్షలు వసూళ్లు చేసినట్టు వారు చెబుతున్నారు. తమ వద్ద ఎటువంటి ఆధారాల్లేవని చెప్పడంతో రికార్డుల నుంచి ఈ పేర్లు తొలగిస్తామని తహసీల్దార్ స్పష్టం చేశారు. తమకు నోటీసులివ్వడం వల్ల తాము రెండు విధాలుగా మోసపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో ఆ గ్రామ ఉప సర్పంచ్ గూడుపు సింహాద్రి, రైతులురాజబాబు, అప్పలరాజు, నారాయణరాజు, రమణ, గిడుతూరు సత్యవతి, సురేష్‌వర్మ, జోగా చిన్నబ్బాయి, తదితరులున్నారు.



ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం



ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల తమ నెలవారి కార్యకలాపాల ఆర్థిక వ్యవహారాలన్నింటినీ సబ్ ట్రెజరీ కార్యాలయాల ఆధ్వర్యంలో నిర్వహిస్తుంటారు. పాత సమితి కేంద్రాలలో ఉన్న ట్రెజరీ కార్యాలయాల పరిధిలో పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల వివరాలు, వారి ఆర్థిక వ్యవహారాలన్నీ ఈ కార్యాలయం ద్వారా పర్యవేక్షణ చేస్తుంటారు. ఇంతవరకు ఈ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా జరుగుతుండగా... రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఈ-నిధి అనే విధానాన్ని అమలు జరుపుతోంది. దీనిగురించి ఈ వారం 'ఉద్యోగపర్వం'లో తెలుసుకుందాం...

ఈ-నిధి పాలన

ఉద్యోగపర్వం

ఆర్థికశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు

ట్రెజరీ కార్యాలయాల్లో ఈ-నిధి ఏర్పాటు

అవకతవకలకు తావులేకుండా కార్యకలాపాలు

భీమునిపట్నం-రూరల్, ఆగస్టు 28: తాలూకా కేంద్రాలలో ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయాలు, జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ట్రెజరీ కార్యాలయానికి అనుసంధానమై ఉంటాయి. వీటిని రాష్ట్ర కేంద్రం ద్వారా సమన్వయం చేస్తుంటారు. ఇప్పుడు ఈ-నిధి విధానంలో మొత్తం కార్యక్రమాలన్నీ ఒకే విభాగంలో చేరాయి. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో ఉన్న సబ్ ట్రెజరీ కార్యాలయం నుంచైనా ఏ ప్రాంతంలో ఉన్న ఏ ఉద్యోగుల వివరాలనైనా తెలుసుకునే అవకాశం ఉంది. ఉద్యోగులు సమర్పించే బిల్లులు, వాటి పాస్ ఆర్డర్లు, వారు ప్రభుత్వం నుంచి పొందిన జీతాలు, అలవెన్సులు... ఇవన్నీ ఈ-నిధిలో నమోదవుతాయి. దీనివల్ల తప్పుడు విధానంలో బిల్లులు సమర్పించడానికి కాని వాటిని పాస్ చేయించుకోవడానికి గాని అవకాశం ఉండదు. గతంలో ఈ-నిధి విధానం లేనప్పుడు అధికారులు, ఉద్యోగులు ఒక అంగీకారానికి వస్తే వివరాలు, ఆధారాలు లేని బిల్లులు కూడా పాస్ అయిపోయేవి... వాటికి నగదు చెల్లింపులు కూడా జరిగిపోయేవి. అయితే ఈ-నిధి అమల్లోకి రావడంతో ఇప్పుడు ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండాపోయింది. ప్రస్తుతం ఈ-నిధి విధానం ఉద్యోగులందరికీ అందుబాటులోకి వచ్చింది. ఇది ఎంతో ఉపయోగకరంగా కూడా ఉందని పలువురు పేర్కొంటున్నారు. ట్రెజరీ అధికారులు కూడా దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్నారు. ఉద్యోగులకే కాకుండా పింఛన్‌దారులకు కూడా ఇది ఎంతగానో ఉపకరిస్తోంది. ఉద్యోగులకు సంబంధించిన సమస్త వ్యవహారాలు రాష్ట్ర స్థాయి నుంచి మోనటరింగ్ చేయడానికి కూడా ఈ-నిధి విధానం ద్వారా అవకాశం లభించినట్టయింది.

ఈ-నిధి అంటే..?

ఈ-నిధి అంటే ఉద్యోగులకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకుని వచ్చే ప్రత్యేకమైన విధానంగా పిలుస్తారు. అన్ని సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో ఈ-నిధి పేరుతో ఉద్యోగులకు సంబంధించిన వ్యవహారాలన్నీ నిర్వహిస్తారు. ఇందుకోసం ప్రభుత్వం రూపొందించిన పోర్టర్ ద్వారా కార్యకలాపాలను నిర్వహిస్తుంటారు. సాధారణ పద్ధతిలో గతంలో మాదిరిగా ఎటువంటి ఆర్థిక వ్యవహారాలను నిర్వహించకూడదు. ఈ ఈ-నిధి పోర్టర్ ద్వారానే అన్ని కార్యకలాపాలను నిర్వహించాలని ఆర్థికశాఖ కార్యదర్శి పీవీ రమేశ్ జీవీ నంబర్-70 ఉత్తర్వులను జారీ చేశారు. ఈ విధానంలో ఉద్యోగులందరికి ఒక్కో ఐడీ నంబర్‌ను కేటాయించి వారికి సంబంధించిన వివరాలను ట్రెజరీ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేస్తారు. సంవత్సరానికి ఒకసారి ఉద్యోగులకు అందించే వార్షిక ఇంక్రిమెంట్లు, వారు నగదుగా తీసుకునే సరెండర్ లీవ్ బిల్లులు, సెలవులను నగదుగా మార్చుకుని జీతాలతో కలిపి తీసుకున్న నగదు మొత్తాలను కూడా ఇందులో నమోదు చేస్తారు. ఈ-నిధిలో ఉన్న వివరాల ఆధారంగానే ఉద్యోగులకు వార్షిక ఇంక్రిమెంట్లు, వారు ప్రభుత్వానికి జమ చేయాల్సిన జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ వంటి చెల్లింపులు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి జమ అవుతాయి. జీతాల బిల్లులతో పాటు ఉద్యోగులు తీసుకున్న రుణాలకు వివిధ రకాల కటింగ్‌లను చూపకపోతే ఈ-నిధి ద్వారా ఆ సమచారం పై అధికారులకు తెలిసిపోతుంది. పదవీ విరమణ సమయంలో కూడా ఉద్యోగులకు రావాల్సిన మొత్తాలను ఈ-నిధి విధానం ద్వారా చెల్లింపులు జరుగుతాయి. పారదర్శకంగా అమలు జరుగుతున్న ఈ విధానం వల్ల అధికారులు అవినీతికి పాల్పడే అవకాశం ఉండదు. ఈ-నిధిలో నమోదైన సమాచారం ఆధారంగానే ఉద్యోగి పదవీ విరమణ చేసేంతవరకు అన్ని రకాల చెల్లింపులకు అవకాశం ఉంటుంది. ఆర్థికశాఖ కాంప్రహెన్షియల్ ఫైనాన్స్ మేనేజ్‌మెంటు సిస్టమ్ (సీఎఫ్ఎంఎస్) విధానంలో ఉద్యోగుల నుంచి తీసుకున్న వివరాలను ట్రెజరీలలో ఏర్పాటు చేస్తున్న ఈ-నిధిలోకి మార్పు చేస్తున్నారు. ఈ విధానాన్ని ఎన్ఐటీ టెక్నాలజీ ఆధ్యర్యంలో ఎప్పటికప్పుడు అభివృద్ధి చేస్తామని ఉత్తర్వులలో పేర్కొన్నారు

ఈ-నిధి వల్ల ఉపయోగాలు

- ఈ-నిధి విధానం వల్ల ఉద్యోగులకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలన్నీ ఎంతో పారదర్శకంగా జరుగుతాయి.
- రాష్ట్ర ఆర్థికశాఖ అందరి ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్త సమాచారాన్నీ ఒకే దగ్గర ఉంచుకునే వీలు కలిగుతుంది.
- ఉద్యోగుల జీతాల బిల్లులను తయారు చేసే డ్రాయింగ్ అండ్ డిస్‌పర్సింగ్ (డీడీవో) అధికారులు ఎటువంటి పొరపాట్లు చేయడానికి అవకాశం ఉండదు.
- ఉద్యోగుల వార్షిక ఇంక్రిమెంట్లు ఏడాదికొకసారి జమ అయ్యే సంపాదిత సెలవులు వంటి వివరాలన్నీ ఈ-నిధి ద్వారా సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుంది.
- ఉద్యోగుల బడ్జెట్, వారి రెవెన్యూ వివరాలు, డెబిట్ మేనేజీమెంట్ వంటి విషయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం ఉంటుంది.
- జిల్లా స్థాయిలో ఎంతమంది ఉద్యోగులు ఏఏ విభాగాలలో ఉన్నారు, ఎందరు మృతి చెందారు, ఇతర జిల్లాలకు ఎంత మంది వెళ్లిపోయారు, ఆయా జిల్లాల నుంచి ఎంతమంది బదిలీలపై వచ్చారు, జిల్లాల్లో మొత్తం ఎన్ని ఖాళీలు వంటి వివరాలను తెలుసుకునే జిల్లా స్థాయి కేడర్‌వైజ్ స్ట్రెంక్త్ వివరాలను ఈ-నిధి ద్వారా సులభంగా తెలుసుకోవచ్చు.
- ఉద్యోగులు అందించే బిల్లులలో పొరపాట్లు ఉన్నాయో లేదో సరిచూసేందుకు, వాటికి పాస్ ఆర్డర్లు ఇవ్వడానికి ఈ-నిది విధానం ఎంతగానో ఉపయోగపడుతోంది.
- ఆర్థికశాఖకు...ఉద్యోగులకు మధ్య సంధానంగా ఉండడానికి ఈ-నిధి విధానం ఎంతో తోడ్పడుతుంది.
- ఈ-నిధి విధానం అమలులోకి రావడం వల్ల నిర్దిష్టమైన సమయంలో ఏ బిల్లు అయినా పాస్ అవుతుంది. ఒకవేళ జాప్యం జరిగితే దానికి ట్రెజరీ అధికారులు వివరణ ఇచ్చుకోవాలన్న జవాబు దారితనం ఈ విధానం కల్పించింది.
- ఈ-నిధి ద్వారా ఏ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు, వారి జీతాల నమోదు వంటి వివరాలను తెలుసుకునే అవకాశం ఉంది.

ఈ-నిధి ఎంతో ప్రయోజనకరం



ఉద్యోగుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ-నిధి ఎంతో ప్రయోజనకరంగా ఉంది. ఉద్యోగులలో జవాబుదారితనం ఏర్పడింది. ఉద్యోగులకు సంబంధించిన బిల్లులలో ఎటువంటి ఎటువంటి పొరపాట్లు లేకుండా కచ్చితత్వం ఉండేలా కార్యకలాపాలు జరుగుతున్నాయి. ఈ-నిధి విధానం వల్ల ఉద్యోగులు ఎటువంటి శ్రమ లేకుండా తమ జీతాలను, అలవెన్సులను త్వరితంగా పొందే వీలు కలుగుతోంది.

-బి.కుసుమ, జూనియర్ ఇంజనీర్, విశాఖపట్నం

మరింత విస్తరించాలి



ఈ-నిధిని మరింత విస్తరించాలి. ఈ విధానం ద్వారా నేరుగా బిల్లులు సమర్పించడానికి అవకాశం ఉన్నా... ప్రస్తుతం డీడీవోల ద్వారానే జరుగుతోంది. రానున్న కాలంలో ఈ-నిధి విధానం వల్ల ఉద్యోగులు తమకు సంబంధించిన అలవెన్సులు, ఇతర రాయితీలకు సంబంధించి తమ శాఖాధిపతుల సంతకాలతో నేరుగా ట్రెజరీలకు అందించి ఆమోదం పొందే అవకాశం కల్పించాల్సి ఉంది.

-ఆర్.ఆదినారాయణ, టీచర్ల సంఘ నాయకుడు, భీమిలి

విశ్రాంత ఉద్యోగులకు వరం



విశ్రాంత ఉద్యోగులకు ఈ-నిధి వరంలా ఉంది. ఇందులో నమోదైన వివరాల వల్ల విశ్రాంత ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతోంది. పింఛన్ తీసుకోవడానికి ఏ ట్రెజరీ నుంచైనా దీనిద్వారా అవకాశం కలిగింది. ఉద్యోగంలో ఉప్పప్పుడు ట్రెజరీ కార్యాలయాల్లో నమోదై ఉన్నపేర్లు, వివరాలు... పదవీ విరమణ చేశాక విశ్రాంత ఉద్యోగుల విభాగంలో మారిపోయే అవకాశం గతంలో ఉండేది. అయితే ఇప్పుడు పదవీ విరమణ చేసిన వారు కొత్తగా వివరాలు సమర్పించడానికి అవకాశం లేకుండా వెసులుబాటు కలిగించినట్టయింది.

-బి.రాజరాజేశ్వరి, విశ్రాంత గెజిటెడ్ హెచ్ఎం, నర్సీపట్నం

గెడ్డలో కొట్టుకుపోయి గిరిజనుడి మృతి



జి.మాడుగుల: సొలభం పంచాయతీ ఎకరచ్చపల్లి గ్రామానికి చెందిన సెగ్రెకి రామారావు (35) గెడ్డలో కొట్టుకుపోయి మృతి చెందాడు. ఆదివారం మధ్యాహ్నం నిత్యావసర సరుకులు కొనుగోలుకు నిట్టాపుట్టు వెళ్లాడు. సాయంత్రం ఇంటికి చేరుకునేందుకు మార్గ మధ్యంలో ఉన్న గెడ్డ దాటే ప్రయత్నం చేయగా, కాలు జారి పోవడంతో కొట్టుకుపోయాడు. రామారావు ఇంటికి చేరుకోకపోవడంతో కుటుంబీకులు, గ్రామస్థులు గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం గెడ్డ ఉధృతి తగ్గడంతో మృతదేహం బయటపడింది. ఈ సంఘటనపై ఎస్ఐ శ్రీను కేసు నమోదు చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. రామారావు కుటుంబీకులకు చంద్రన్న బీమా వర్తించేలా చూస్తామని టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు హామీ ఇచ్చారు.





కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి అయ్యన్న... నంద్యాలలో టీడీపీ విజయంపై కేక్ కట్ చేస్తున్న మంత్రి

నేషనల్ హైవేలుగా ప్రధాన రహదారులు

ఆర్అండ్‌బీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు

దేవరాపల్లి: రాష్ట్రంలో ప్రధాన రహదారులను నేషనల్ హైవేలుగా తీర్చిదిద్దుతామని రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. సోమవారం సాయంత్రం దేవరాపల్లిలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఇందుకోసం రూ.450 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. చోడవరం-చీడికాడ రోడ్డుకు రూ.8 కోట్లతో ఇటీవల టెండర్లు అయ్యాయన్నారు. సీలేరు-ఒరిశా సరిహద్దు వరకూ, నర్సీపట్నం-చోడవరం, సబ్బవరం వంద అడుగుల వెడల్పున నేషనల్ హైవే నిర్మించడానికి గుర్తించామన్నారు. అలాగే నర్సీపట్నం, తుని, కొత్తకోట, రోలుగుంట, వంద అడుగుల వెడల్పున 280 కిలోమీటర్లు నేషనల్ హైవేకి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించామన్నారు. రాజమండ్రి, రంపచోడవరం, జెడి.పేట, లంబసింగి, చింతపల్లి, పాడేరు, అరకు ప్రాంతాలను కలుపుతూ విజయనగరం కలెక్టర్ కార్యాలయం వరకూ రోడ్డును అనుసంధానం చేస్తామన్నారు. ఇందులో భూములు కోల్పోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందన్నారు.

చేయి చేయి కలిస్తేనే అభివృద్ధి

చేయిచేయి కలిస్తేనే అభివృద్ధి సాధ్యమని మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. స్థానిక రాజరాజేశ్వరి మోటార్స్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వెయ్యి చేతుల గణపతిని సోమవారం దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఆయన మాట్లాడుతూ, ధరణి రక్షిత రక్షితహః పేరుతో 30 అడుగుల మట్టి వినాయకున్ని ఏర్పాటు అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమం ఎక్కడా జరగలేదని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు మాట్లాడుతూ, మాడుగుల నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే అయ్యన్న చలవేనన్నారు. అనంతరం నంద్యాలలో టీడీపీ విజయం సాధించడంపై కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు బండారు రామారావు, షుగర్స్ ఉపాధ్యక్షుడు కొప్పాక కాసుబాబు, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు రావాడ సింహాద్రినాయుడు, పోతల రమణమ్మ, పాత్రిని సింహాచలంనాయుడు, రైవాడ, కోనాం జలాశయాల చైర్మన్‌లు బొడ్డు తాతయ్యబాబు, గండి ముసలినాయుడు, గాలి రవికుమార్, కొరుపోలు జయరాం తదితరులు పాల్గొన్నారు.

తాజంగి బాధితులకు మెరుగైన వైద్యం

ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

చింతపల్లి: తాజంగి గ్రామంలో జ్వర బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి తెలిపారు. గ్రామంలో సోమవారం రాత్రి ఆయన పర్యటించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, బేస్ క్యాంప్ నిర్వహణ, మరణాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాజంగి గ్రామంలో ఈ నెల 14 నుంచి 26 వరకూ ఆరుగురు గిరిజనులు వివిధ కారణాలతో మృతి చెందారని చెప్పారు. గ్రామంలో 42 మంది సాధారణ జ్వరాలతో బాధపడుతున్నారని, వారికి రక్త పరీక్షలు చేయగా ఎవరికీ మలేరియా పాజిటివ్ రాలేదని తెలిపారు. రోగుల ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామంలో లోతుగెడ్డ వైద్యాధికారి ఎల్.సత్యనారాయణ పర్యవేక్షణలో ఐదు రోజుల పాటు తాజంగి వైద్యాధికారి సతీష్‌కుమార్, పారా మెడికల్ సిబ్బంది స్థానిక నివాసం ఉంటూ సేవలు అందిస్తున్నారని పీవో వివరించారు. సోమవారం ఎంపీడీవో భాగ్యారావు, ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్, ఏడీఎంహెచ్‌వో గురునాథరావు ఇంటింటి సర్వే నిర్వహించారన్నారు. ఆదివాసీలు వ్యాధి సోకిన వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చి చికిత్స చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యారావు, ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్, తహసీల్దార్ ఉమామహేశ్వరావు, వైద్యులు సత్యనారాయణ, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పీవో

ప్రభుత్వం దృష్టికి కారిడార్ రైతుల సమస్య

గ్రీవెన్స్‌లో రైతుల విన్నంపై జిల్లా కలెక్టర్ స్పందన: 'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్

నక్కపల్లి: మండలంలో విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ రైతులకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం భూములు సేకరించి ఏడాది గడచినా పరిహారం అందక రైతులు పడుతున్న ఇబ్బందులు, పరిహారంలో జరుగుతున్న జాప్యంపై 'ఆంధ్రజ్యోతి'లో సోమవారం ప్రచురితమైన 'పరిహారం.. పరిహాసం' కథనానికి కలెక్టర్ స్పందించారు. రైతు సంఘం నాయకులు ఎం.అప్పలరాజు, లొడగల చంద్రరావు, శంకరశెట్టి చిన్న, రఘు, సుబ్బరాజు తదితరులు కలెక్టర్‌ను కలిసి, తమ భూములకు పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనాన్ని తాను కూడా చూశానని చెప్పారు. ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తానని, వీలైనంత త్వరగా భూ పరిహారం మంజూరయ్యేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



జిల్లా కలెక్టర్‌కు సమస్య తెలుపుతున్న రైతులు



మాజీ మంత్రి రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి

మాజీ మంత్రి 'రెడ్డి'కి అస్వస్థత

పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి

చీడికాడ: రాష్ట్ర మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ అస్వస్థతకు గురయ్యారు. మూడు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ పక్కన ఉన్న ఏఎంజీ ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు సోమవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అలాగే రెడ్డిని పరామర్శించిన వారిలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి సన్యాసినాయుడు, మాజీ ఎంపీపీ పోతల రమణమ్మ, తెలుగుయువత మండల అధ్యక్షుడు కొల్లి సూరినాయుడు తదితరులు ఉన్నారు.



వసతి గృహంలో రికార్డులు తనిఖీ చేస్తున్న పీవో రవి పట్టన్‌శెట్టి



విద్యార్థులు తక్కువగా ఉండడంతో ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న పీవో

బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

ఐటీడీఏ పీవో రవిపట్టన్‌శెట్టి హెచ్చరిక ● రాత్రి వేళలో సీహెచ్‌సీ, ఆశ్రమాల తనిఖీ

ముంచంగిపుట్టు: విధుల పట్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని పాడేరు ఐటీడీఏ పీవో రవిపట్టన్‌శెట్టి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఐటీడీఏపీవో ఆకస్మికంగా పర్యటించారు. స్థానిక సీహెచ్‌సీ సందర్శించి రాత్రి వేళ రోగులకు అందుతున్న వైద్య సేవలను గమనించారు. ఎప్పటికప్పుడు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల-1ను సందర్శించారు. ఆ సమయంలో విద్యార్థినులు తక్కువ సంఖ్యలో ఉండడాన్ని గమనించారు. 249 మందికి 80 మంది మాత్రమే ఉండడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల వసతి గృహ రికార్డులను పరిశీలించారు. అనుమతి లేకుండా కొంత మంది విద్యార్థినులు గ్రామాలకు వెళ్లిపోవడంతో హెచ్‌ఎం రాజేశ్వరిని అడిగి తెలుసుకున్నారు. రాత్రి వేళల్లో స్థానికంగా వసతి గృహంలో ఉండే ఉపాధ్యాయుల వివరాలు అడిగారు. అలాగే జ్వరాలతో ఉన్న వారికి అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఆ సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడంతో చీకట్లోనే పది నిమిషాల పాటు పీవో ఉండిపోవాల్సి వచ్చింది. అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠవాల-2ను సందర్శించారు.

అక్కడ కూడా 202 మంది విద్యార్థులకు గాను 52 మంది విద్యార్థులు ఉండడంపై పీవో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆ సమయంలో విద్యార్థులతో ఎవరూ లేకపోవడంతో విద్యార్థులతో మాట్లాడి ప్రతీ రోజూ ఇదే పరిస్థితి నెలకొంటుందా అని ప్రశ్నించారు. ఈ విషయం తెలుసుకున్న వార్డెన్ చిన్నయ్య.. పీవో వద్దకు వచ్చి ఇప్పుడే పిల్లలకు భోజనాలుపెట్టి వెళ్లడం జరిగిందని పీవోకు తెలిపారు.

ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు అనుమతి లేనిదే గ్రామాలకు వెళ్లే హెచ్‌ఎం, వార్డెన్‌లపై శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. రాత్రి సమయంలో పీవో ఆకస్మికంగా తనిఖీలకు రావడం వసతి గృహ నిర్వాహకులకు పరుగులు పెట్టించినట్టయ్యింది.

డి.పట్టా భూములను పర్యాటక శాఖకు ఇవ్వొద్దు

గిరిజన సంఘం డిమాండ్



నినాదాలు చేస్తున్న గిరిజనులు

అరకులోయ, ఆగస్టు 28: మండలంలోని తురాయిగుడ, కరాయిగుడ గ్రామాలకు చెందిన గిరిజనులు డి.పట్టా భూములను ప్రభుత్వం టూరిజం శాఖకు అప్పజేప్పే ప్రయత్నం మానుకోవాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆయా గ్రామస్థులు తహసీల్దార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ సభ్యుడు కిల్లో సురేంద్ర మాట్లాడుతూ, 1970 సంవత్సరం నుంచి సాగులో ఉన్న వజ్రాలకొండను ప్రభుత్వం టూరిజం శాఖకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తోందని పేర్కొన్నారు. దీంతో ఈ భూమిపై ఆధారపడి సాగు చేస్తున్న 18 కుటుంబాల గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సర్వే నం.32, 30తో డి.ఫారం పట్టాలు కలిగిన ఉన్న ఈ భూములపై కన్ను వేయడం సరికాదన్నారు. ఈ వజ్రాల తోటలో జీడితోటలు, సిల్వర్ ఓక్ మొక్కలు వేసి సాగు చేస్తున్నారన్నారు. టూరిజం శాఖకు అప్పజెప్పే ప్రయత్నాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కె.దయా, పి.పితంబర్, కె.కొండలరావు, రెండు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

దేవుడువలస, వసబంధ గ్రామాల్లో నిర్వహణ

డుంబ్రిగుడ: మండలంలోని సొవ్వా పంచాయతీ దేవుడువలస, సాగర పంచాయతీ వసబంధ గ్రామాల్లో మంగళ, బుధవారాల్లో.. ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నారు. సంజీవని స్వచ్ఛంద సంస్థ, పాడేరు ఐటీడీఏ ఆధ్వర్యంలో ఈ మెగావైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు ఆ సంస్థ కార్యదర్శి దేవుళ్ల తెలిపారు. భీమిలిపట్నం అనిల్ నిరుకొండ ఆస్పత్రి నుంచి 15 మంది వైద్యులు వైద్యసేవలు అందిస్తారన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వైద్య శిబిరానికి స్పందన

పెదబయలు: మండలంలోని మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ఎన్టీఆర్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సంతకు వచ్చిన గిరిజనులు అధిక సంఖ్యలో వైద్య శిబిరానికి తరలివచ్చారు. ఈ వైద్య శిబిరాన్ని విశాఖపట్నం స్టార్ పినాకల్ హార్ట్ సెంటర్ నుంచి ప్రత్యేక గుండె సంబంధిత వ్యాధి నిపుణులు హాజరయ్యారు. అలాగే సాగర దుర్గా ఆస్పత్రి వైద్య నిపుణులు హాజరై గిరిజనులకు వైద్య సేవలు అందించారు. ఈ శిబిరానికి మొత్తం 255 మంది హాజరయ్యారు. వీరిలో దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులను మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సాయికిరణ్, శ్రీకాంత్, శివకాంత్, స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి సుల్తాన, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నంద్యాల ఓటర్లు అభివృద్ధిని గెలిపించారు

● విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యే కిడారి



ర్యాలీ చేస్తున్న ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, ఇతర నాయకులు

అరకులోయ: నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటర్లు అభివృద్ధిని గెలిపించారని అరకు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరావు అన్నారు. నంద్యాలలో టీడీపీ విజయం సాధించిన నేపథ్యంలో అరకులోయ మండల కేంద్రంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు విలేకరులతో మాట్లాడుతూ, నంధ్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం ప్రతి పక్షానికి చెంపపెట్టులాంటిదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు రాష్ట్రం అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నారు. ప్రజలు ఆయన శ్రమ, అభివృద్ధి, కష్టం గుర్తించారన్నారు. ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ కమీషన్ సభ్యులు సివేరి సోమ, జిల్లా ఉపాధ్యాక్షుడు పాంగి రాజారావు, జడ్పీ ఉపాధ్యాక్షుడు కె.అప్పారావు, పెదలబుడు సర్పంచ్ గులాబీ, వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, నాయకులు రెహమాన్, భూర్జ లక్ష్మీ, వనాది, సులేమాన్, పెదబయలు, ముంచంగిపుట్టు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుకుంపేట: నంధ్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ వర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది. ఈ అంశమై టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాకూరు వెంకటరమణ, సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు అక్కడి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వచ్చే ఎన్నికల్లో సైతం 13 జిల్లాల్లో టీడీపీయే ఆధిపత్యం చాటుకుంటోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శెట్టి లక్ష్మణుడు, జిల్లా ఉపాధ్యక్షురాలు సాగరి సత్యవతి, మండల అధ్యక్షుడు తులసీరావు, మహిళ మండల అధ్యక్షురాలు సూర్యకాంతం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'మధ్యాహ్న భోజనం'పై అవగాహన

పెదబయలు: మండలంలోని 167 పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు సోమవారం స్కూల్ కాంప్లెక్స్‌లో అవగాహన సదస్సు, శిక్షణను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈవో కె.సింహాచలం హాజరై మాట్లాడారు.

వర్కర్లు ఉదయాన్నే స్నానాలు చేసి రోజూ వారి మెనూ ప్రకారం విద్యార్థులకు వంట చేపట్టాలన్నారు. పాఠశాలల్లోని వంట గది వద్దే వంటలు చేయాలని, తాజాగా ఉన్న కూరగాయలు పెట్టాలన్నారు. వంట పాత్రలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుని వినియోగించాలని, కాచిన నీటిని విద్యార్థులకు అందివ్వాలన్నారు. వంటకాలపై ఈగలు, దోమలు వాడకుండా జాగ్రత్తలుపాటించాలన్నారు. అదే విధంగా పరిశుభ్రత పాటించాలన్నారు. కాగా వర్కర్లకు ఆన్‌లైన్ ద్వారా సొంత బ్యాంకుఖాతాల్లో గౌరవ వేతనాలు జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 167 మంది వర్కర్లు హాజరయ్యారు.

రుణాలను సద్వినియోగించాలి

నిరుద్యోగులకు ఎంపీడీవో ప్రభాకర్ పిలుపు



ట్రైకార్ రుణాల ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంకర్లు, అధికారులు

ముంచంగిపుట్టు: మండలంలోని నిరుద్యోగులకు కల్పిస్తున్న ట్రైకార్ రుణాలను పొంది అభ్యర్థులు సద్వినియోగించుకోవాలని ఎంపీడీవో ప్రభాకర్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీవో కార్యాలయ సమావేశం మందిరంలో ట్రైకార్ రుణాలకు సంబంధించి ఇంటర్వ్యూలను బ్యాంకర్లు, అధికారులు నిర్వహించారు. 293 దరఖాస్తులు కోసుకోగా , 25 మంది మాత్రమే ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వారి ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రస్తుతం మండలంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మారుమూల ప్రాంతాలకు చెందిన ట్రైకార్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు పూర్తి స్థాయిలో హాజరు కాలేకపోయాయి. దీంతో మంగళవారం సైతం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తామన్నారు. సోమవారం హాజరైన వారిని ఇంటర్వ్యూలు చేపట్టామన్నారు. ఈ రుణాలను పొందే అభ్యర్థులు సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గణనాథుడి నిమజ్జనం

అరకురూరల్: మండలంలో గణనాథుడి నిమజ్జన ఊరేగింపు సోమవారం ఘనంగా నిర్వహించారు. జోరువాన లోనూ లెక్కచేయకుండా భక్తులు నిమజ్జనానికి భక్తులు తరలివచ్చారు. ప్రధాన రహదారిపై ఊరేగించడంతో సందడి నెలకొంది. యువత థింసా నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా నిర్వహించారు.


ముంచంగిపుట్టులో నివాస గృహాల మధ్య వర్షపునీరు


అరకులో భారీ వర్షం

మన్యంలో కుండపోత

ముంచంగిపుట్టు మండలంలో 42 గ్రామాలు జల దిగ్బంధం ● ఉధృతంగా ప్రవహిస్తున్న గెడ్డలు ● నీట మునిగిన పంటపొలాలు

ముంచంగిపుట్టు: ముంచంగిపుట్టు మండలంలో సోమవారం కుండ పోతగా భారీ వర్షం కురిసింది. ఈ వర్షంతో వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. మారుమూల లక్ష్మీపురం పంచాయతీ కేంద్రం నుంచి బుంగాపుట్టు వెళ్లే ప్రధాన మార్గంలో సుత్తిగుడ, ముంతగుమ్మి, బిరిగూడ గెడ్డలు పొంగి రహదారిపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించాయి. దీంతో అటుగా రాకపోకలు నిలిచిపోయాయి. బుంగాపుట్టు, బూసిపుట్టు,వనుగుమ్మ, రంగబయలు, లక్ష్మీపురం, బాబుసాల పంచాయతీల్లో 42 గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. ఆ గ్రామాల గిరిజనులు నిత్యావసర సరుకులు, అత్యవసర పనులు కోసం ప్రాణాలకు తెగిస్తున్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు గెడ్డలు దాటుకుంటూ పంచాయతీ కేంద్రానికి, మండల కేంద్రానికి వస్తున్న పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో పలు గృహాల్లోకి వరద నీరు చేరడంతో విలువైన వస్తువులు, నిత్యవసర సరుకులు తడిచి పోయాయి. ఇళ్లలోంచి వరద నీరు తోడేందుకు ప్రజలు నానా అవస్థలుపడ్డారు. ఇందిరా కాలనీలో వర్షంతో పురింద్రో అనే గిరిజనుడి గృహం సంబంధించిన మట్టి గోడలు శిథిలమై నేలకొరిగింది. అలాగే పలు గ్రామాల్లో పంట పొలాల్లోకి భారీగా వరద నీరు చేరింది.

పెదబయలులో భారీ వర్షం

పెదబయలు: మండల కేంద్రంలో సోమవారం జరిగిన వారపుసంతలో కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షంతో సంతకు వచ్చిన వ్యాపారులు, ప్రజలు క్రయవిక్రయాలు చేసుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కనీసం నిలబడేందుకు కూడా వీల్లేని పరిస్థితి నెలకొంది. సంత ప్రాంగణంలో సరైన షెడ్లు అటవీ, వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు వ్యాపారులు నానా అవస్థలు పడ్డారు. అలాగే సంతకు వచ్చిన ప్రజలు ఇళ్లకు వెళ్లేందుకు పలు ఇబ్బందులుఎదుర్కొన్నారు. గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో భయం భయంతో ఇళ్లకు చేరుకోవాల్సి వచ్చింది. మత్స్యగెడ్డలు దాటేందుకు గిరిజనులు నానా అవస్థలు పడుతూ వెళ్లారు.

పనులు లేక కార్మికులు ఇబ్బందులు

అరకులోయ: అల్పపీడన ప్రభావంతో అరకులోయ మండల వ్యాప్తంగా గత మూడు రోజులుగా భారీ వర్షం కురుస్తోంది. ఈ వర్షాలు ఏకధాటిగా కురుస్తుండడంతో పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. రహదారులు సైతం జలమయ్యాయి. దీంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు నెలకొంది. అలాగే పంట పొలాలన్నీ నిండాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే రోజూవారీ పనులు చేసుకునే కార్మికులు మాత్రం ఇబ్బందులు పడుతున్నారు. వారికి పని లేక ఇంట్లోనే ఉండడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు.

డుంబ్రిగుడలో..

డుంబ్రిగుడ: మండలంలోని పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతంతో పాటు గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పంట పొలాలు వర్షపునీటితో నిండి కళకళలాడుతున్నాయి.

ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల పాటు వర్షం ముసురు పట్టేయడంతో గిరిజనులు పలు ఇబ్బందులు పడ్డారు. అరకు సంత బయలు గ్రామ వీధులన్నీ జలమయమయ్యాయి. మండల కేంద్రం డుంబ్రిగుడతో పాటు కించుమండ, గుంటసీమ, అరమ, తూటంగిలో ముసురుతో జోరు వాన కురిసింది. ఈ వర్షాల కారణంగా వేరుశెనగ పంట లోపల కుళ్లిపోయి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కురిడి, గుంటసీమ, అరకులో వరిపంట నీట మునిగింది. కురిడి సమీపంలో ఉన్న పెద్దబ్రిడ్జి వద్ద చాపరాయి గెడ్డ, అరకులోయ గెడ్డ కలుస్తుండటంతో ప్రవాహంతో ప్రమాదకరంగా ఉంది.

హుకుంపేటలో..

హుకుంపేట: మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం నుంచి సుమారు రెండు గంటల వర్షం కురవడంతో మండల కేంద్ర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాగే సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. రహదారిపై డ్రైనేజీలోని చెత్తమొత్తం కొట్టువచ్చింది. దీంతో రాకపోకలకు కాస్త ఇబ్బందిగా మారింది. అలాగే పంటపొలాలన్నీ వర్షపు నీటితో నిండిపోయాయి. మండల కేంద్రం నుంచి ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించే వాహనాలు సోమవారం రాకపోకలు సాగించకపోవడంతో పలుప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

చెరువులను తలపిస్తున్న ఘాట్‌రోడ్డు

అనంతగిరిరూరల్: మండంలలో కురిసిన వర్షాలకు రహదారులు జలమయం అయ్యాయి. అనంతగిరి ఘాట్‌రోడ్డులో వర్షం కారణంగా రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. రహదారికి ఇరువైపులా అంచులు కోతకు గురవడంతో వర్షపు నీరు రహదారి పైనే ప్రవహిస్తోంది దాంతో వాహనరాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ఎప్రోచ్ రోడ్డు వరదనీరు దాటి ఎక్కువగా ఉండే ప్రాంతాలలో డైవర్షన్ కాలువలు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.




పెదబయలులో మత్స్యగెడ్డ దాటుతున్న గిరిజనుడు, డుంబ్రిగుడలో నీట మునిగిన పొలం, అనంతగిరి ఘాట్‌రోడ్డులో భారీ వర్షం

తాగునీటి పథకాలకు పంచాయతీ నిధులతో మరమ్మతులు

ఏఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్, డుంబ్రిగుడ

ఇంటర్వ్యూ



ప్రశ్న: ఈ వర్షాకాలంలో తాగునీటి సమస్య తీవ్రతరంగా ఉంది. దీనిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: ప్రస్తుతం మండలంలోని తాగునీటి ఇబ్బందులు ఉన్నాయి. అయితే హెబిటేషన్ గ్రామాల్లో ఉన్న తాగునీటి పథకాలను పంచాయతీ నిధులతో మరమ్మతులు చేపడుతున్నాం. దాని ద్వారా గిరిజనులకు తాగునీరు అందిస్తాం.

ప్రశ్న: మండలంలోని తాగునీరు గ్రావిటీ పథకాల ద్వారా గ్రామాలకు నీరు అందుతుందా?

జవాబు: 18 గ్రామ పంచాయతీల్లో 284 గ్రామాలకు 127 గ్రావిటీ పథకాలు ఉన్నాయి. పీడబ్ల్యూఎస్ పథకంలో భాగంగా 57, ఎంపీడబ్ల్యూఎస్ పథకంలో 69, సీపీడబ్ల్యూఎస్ పథకం ద్వారా ఒక పథకం అందుబాటులో ఉన్నాయి. అందులో 157 ఈఏపీ ద్వారా ప్రతిపాదనలు పెట్టాం. మంజూరైతే 284 గ్రామాలకు తాగునీటీ పథకాలు అందుబాటులో తెస్తాం.

ప్రశ్న: తాగునీరు ఇక్కట్లపై ఉన్నతాధికారులకు తెలిపారా?

జవాబు: మండలంలోని తాగునీటి కోసం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక సార్లు ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకు వెళ్తున్నాం. నిధులు విడుదలైతే సమస్యలు తీరుతాయి.

- డుంబ్రిగుడ

దీపం పథకాన్ని సద్వినియోగించాలి: కిడారి

డుంబ్రిగుడ: గిరిజనులకు ఎంతో మేలు చేసే దీపం పథకాన్ని సద్వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని గిరిజనులకు దీపం పథకం ద్వారా అందిస్తున్న ఉచిత 5 కిలోల గ్యాస్ కనెక్షన్లను ఆయన అందజేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక ఎంపీపీ వి.జమున ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండంలోని సుమారు 1288 మంది గిరిజన లబ్ధిదారులకు గ్యాస్‌సిలెండర్, గ్యాస్ స్టవ్‌లను అందజేశారు. మరో విడతగా మిగతా వారికి అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమలో మాజీ ఎమ్మెల్యే సివేరి సోమజడ్పీటీసీ ఎం.కుజ్జమ్మ, తహసీల్దార్ బాబుసుందర్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో మీనాకుమారి, దేశం పార్టీ మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు, జన్మభూమి అధ్యక్షుడు కె.సుబ్బారావు, ఎంపీటీసీలు లవణ్య, ప్రమీల, సర్పంచ్‌లు ఆనంద్, వేంకటరావు, ఆర్‌ఐ గోవింద్, విఆర్‌వోలు కోటేశ్వరావు, భాస్కర్‌రావు గిరిజనులు పాల్గొన్నారు.

గ్యాస్‌సరఫరాను వేగవంతం చేయాలి: ఆర్డీవో

అనంతగిరి:మండలంలో గ్యాస్ సరఫరాను వేగవంతం చేయాలని పాడేరు ఆర్‌డిఓ వేణుగోపాల్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలో జిసిసి-భారత్ గ్యాస్ ఏజన్సీ ని ఆయన పరిశీలించారు. గోదాము ను పరిశీలించిన ఆయన గ్యాస్ కార్యాలయం కూడా గోదాము వద్దే ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.మండలంలో అందరికీ సకాలంలో గ్యాస్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శృంగవరపుకోట భారత్ గ్యాస్ డీలర్ వద్ద ఉన్న అనంతగిరి మండలవాసుల గ్యాస్ కనెక్షన్‌లు అనంతగిరి కి బదిలీ జరిగేలా చర్యలు తీసుకోవాలని సిపియం మండల కార్యదర్శి మోస్యా ఆయన దృష్టికి తీసుకువెల్లారు అధికారులతో మాట్లాడి కనెక్షన్‌లు బదిలీ అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆయనతో పాటు తహశీల్దార్ జయప్రకాష్ జిసీసీ గ్యాస్ ఇంచార్జి సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

బినామి రిసార్ట్స్ నిర్మాణాలపై విచారణ

అరకులోయ: పట్టణంలోని పరిసరాల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా బినామి పేర్లతో రిసార్టుల నిర్మాణాలపై విచారణ చేపట్టామని, ఆ నిర్మాణాలు బినామి నిర్మాణాలుగా రుజువైతే ప్రభుత్వ నిబంధనాల ప్రకారం చట్టపరమైన చర్యలు తప్పవని పాడేరు ఆర్డీవో వేణుగోపాల్ అన్నారు. సోమవారం అరకులోయ పర్యటించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ, నిబంధనలను అతిక్రమించి బినామి పేర్లతో కట్టడాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆయా నిర్మాణాలను కూల్చి వేస్తామన్నారు. అరకులోయ నుంచి అక్రమ, బినామీ నిర్మాణాలపై అధిక ఫిర్యాదు అందాయన్నారు. 1/70 చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్ధార్ కృష్ణమూర్తి, డీటీ లక్ష్మణ్ పాల్గొన్నారు.

'దేశం'లో విజయోత్సాహం

... మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఉద్దేశించి తమ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలు, హెచ్చరికలే కొంపముంచాయనే అభిప్రాయాన్ని వ్యక్తంచేయడం విశేషం. అయితే నంద్యాలలో ఓడిపోవడం తమకే మంచిదని వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికైనా జగన్ పూర్తిగా మారతాడని వైసీపీ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా నంద్యాల గెలుపుతో మరింత ధీమా పడకుండా వ్యవహరించాల్సిన బాధ్యత వుందని టీడీపీ నాయకులు భావిస్తున్నారు. రానున్న ఏడాదిన్నరలో ప్రజలకు మరింత చేరువ కావాల్సిన అవసరం వుందని పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీలో కొనసాగుతున్న ఒక నాయకుడు వ్యాఖ్యానించారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా గెలుపు తథ్యమని భావిస్తున్న అధికార పార్టీ నేతలు ఇదే ఊపులో విశాఖ జీవీఎంసీ ఎన్నికలు కూడా నిర్వహించాలని కోరుకుంటున్నారు. అంతేకాకుండా రానున్న అసెంబ్లీ ఎన్నికలు కూడా 2018 సంవత్సరాంతంలోనే జరిగే అవకాశం వున్నదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా ఇప్పటికే ప్రకటించడంతో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అధికార పార్టీలో ఎన్నికల సందడి మరింత ఊపందుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

పునఃపరిశీలన చేసుకుని తప్పులు దిద్దుకోవాలి

మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు



నంద్యాలలో గెలుస్తామన్న ఆశతోనే తమ పార్టీ నేత పదిహేను రోజుల పాటు ప్రచారం చేశారు. అయితే అక్కడ ఎదురైన ఓటమి వైసీపీకి గుణపాఠం వంటిదే. భూమా దంపతుల మరణం ప్రభావంతో సానుభూతి ఓట్లు, అధికార పార్టీ ప్రలోభాలు, అధికార యంత్రాంగం అండదండల వల్లనే టీడీపీ గెలుపొందింది. గెలిచినా, ఓడినా ఐదు వేల ఓట్లు లోపు తేడా ఉంటుందనుకున్నాం. 27 వేల ఓట్ల తేడాతో ఓటమి ప్రభావం రానున్న రోజుల్లో శిల్పా మోహన్‌రెడ్డి కుటుంబంపై వుంటుంది. నంద్యాల ఎన్నికల్లో ఓటమిపై పార్టీ పునఃపరిశీలన చేసుకుని తప్పులు సరిదిద్దుకుంటేనే భవిష్యత్తులో విజయం సాధ్యమవుతుంది

నంద్యాలలో అభివృద్ధిని గెలిపించారు

మంత్రి అయ్యన్నపాత్రుడు



నంద్యాలలో ఊహించిన విధంగానే టీడీపీని ప్రజలు గెలిపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పేదవాడి సంక్షేమానికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నంద్యాల నియోజకవర్గ ప్రజలు ఓటు వేశారని చెప్పవచ్చు. 2019 ఎన్నికలకు ఈ ఉప ఎన్నికలో విజయం నాంది కాబోతుంది. జగన్ ఇప్పటికైనా తన మాటతీరును మార్చుకుని బుద్ధి తెచ్చుకుని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వానికి తగిన సూచనలు చేయాలి. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయి.

ప్రతిపక్షం తప్పులతో అధికార పార్టీ విజయం

డీసీసీ అధ్యక్షుడు పి.బాలరాజు



నంద్యాలలో ఊహించిన విధంగానే టీడీపీని ప్రజలు గెలిపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పేదవాడి సంక్షేమానికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు నంద్యాల నియోజకవర్గ ప్రజలు ఓటు వేశారని చెప్పవచ్చు. 2019 ఎన్నికలకు ఈ ఉప ఎన్నికలో విజయం నాంది కాబోతుంది. జగన్ ఇప్పటికైనా తన మాటతీరును మార్చుకుని బుద్ధి తెచ్చుకుని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వానికి తగిన సూచనలు చేయాలి. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయి.

అభివృద్ధికి పట్టం

వంగలపూడి అనిత, ఎమ్మెల్యే, పాయకరావుపేట



నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటర్లు అభివృద్ధికి పట్టం కట్టారు. ఈ ఎన్నికలు ధర్మానికి, అధర్మానికి పోటీ అని జగన్ అన్నారు. ఈ రోజు ధర్మమే గెలిచింది. సీఎం చంద్రబాబునాయుడిని నడిరోడ్డుపై కాల్చినా తప్పులేదన్న జగన్‌కు నంద్యాల ఓటర్లు తమ ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పారు. ఇక వైసీపీ కార్యాలయాలను మూసుకోవాల్సిందే.

గెలుపు కాదు... వాపు

బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే, మాడుగుల



నంద్యాల ఉప ఎన్నికల్లో గెలుపుతో 2019లో జరగే ఎన్నికల్లో విజయం సాధిస్తామని టీడీపీ చెప్పడం పగటికలే. నంద్యాల ప్రజలను భయభ్రాంతులను చేయడంతోపాటు, డబ్బు పంచారు. దీనికితోడు సానుభూతి కూడా పని చేసింది. మంత్రులు, ఎమ్మెల్యేలు అక్కడ మోహరించి, ఎన్నికలను తమకు అనుకూలంగా మార్చుకున్నారు.

నంద్యాలలో గెలుపు ఊహించిందే

పప్పల చలపతిరావు, ఎమ్మెల్సీ



నంద్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ముందే ఊహించాం. ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. ఒక్కటి మినహా అన్ని రౌండ్లలో టీడీపీ అభ్యర్థికి మెజారిటీ రావడం విశేషం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజారంజక పాలనకు ఈ ఎన్నికల ఫలితం దర్పణం పడుతుంది. ప్రతిపక్ష నేత జగన్ ఇప్పటికైనా తన భాష తీరును మార్చుకుంటే మంచిది.

చంద్రబాబు పనితీరుకు నిదర్శనం

కేఎస్ఎన్ఎస్ రాజు, ఎమ్మెల్యే, చోడవరం

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనితీరు, అభివృద్ధికి



నంద్యాల ప్రజలు ఇచ్చిన తీర్పు. అటు సంక్షేమ కార్యక్రమాలు, ఇటు అభివృద్ధి పనులతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తూ, మెరుగైన పాలన అందిస్తున్నాం. ప్రతిపక్షం ఎంత దిగజారుడు ప్రచారానికి దిగినప్పటికీ నంద్యాల ప్రజలు చంద్రబాబుపై నమ్మకంతో టీడీపీ అభ్యర్థినిగెలిపించారని అన్నారు. వచ్చే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశందే గెలుపు అని చెప్పడానికి ఈ ఉప ఎన్నికలు ఒక రిహార్సల్స్.

అభివృద్ధికి నంద్యాల ఓటరు పట్టం

పంకర్ల రమేష్‌బాబు, ఎమ్మెల్మే, టీడీపీ రూరల్ అధ్యక్షుడు



నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటర్లు అభివృద్ధికి పట్టం కట్టారు. టీడీపీ అభ్యర్థికి భారీ మెజారిటీ రావడానికి సీఎం చంద్రబాబు పనితీరుకు నిదర్శనం. అభివృద్ధితోపాటు ప్రజా సంక్షేమానికి పెద్ద పీటవేస్తున్న టీడీపీ ప్రభుత్వానికి నంద్యాల ఓటర్లు జైకొట్టారు. సీఎం చంద్రబాబును ఉద్దేశించి ప్రతిపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలకు నంద్యాల ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారు. చంద్రబాబు పాలనకు ప్రజలు పెద్ద ఎత్తున ఆమోదం తెలుపుతున్నారడానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం.

నైతిక విజయం వైసీపీదే

గిడ్డి ఈశ్వరి, ఎమ్మెల్యే, పాడేరు



నంద్యాల ఉప ఎన్నికల్లో నైతిక విజయం వైసీపీదే. తెలుగుదేశం అభ్యర్థి విజయం కోసం ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. టీడీపీకి ఓటు వేయకపోతే పింఛన్లు రద్దు చేస్తామని ఓటర్లను భయభ్రాంతులకు గురిచేశారు. మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు నంద్యాలలో మకాం చేసి, డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేశారు.

ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు

పీలా గోవింద, ఎమ్మెల్యే, అనకాపల్లి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి పనులకు నంద్యాల ఓటర్లు పట్టంకట్టారు. గత ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీ చేసిన భూమా నాగిరెడ్డికి వచ్చిన మెజారిటీ కంటే, ఇప్పుడు టీడీపీ అభ్యర్థికి ఏడు రెట్లు అధికంగా మెజారిటీ వచ్చింది. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారు కాబట్టే ఇంత భారీ మెజారిటీతో టీడీపీని గెలిపించారు.

2019లో జరిగే ఎన్నికల్లో కూడా రాష్ట్రం అంతటా ప్రజలు ఇదే విధంగా తీర్పు ఇస్తారు. వైసీపీకి ప్రతిపక్ష హోదాకూడా దక్కదు.



ముడసర్లోవ పార్కులో మినీ వైజాగ్

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)


విశాఖ నగరం 1930-40 మధ్య కాలంలో ఎలా వుండేదో మన కళ్ల ముందు సాక్షాత్కరించబోతోంది. విశాఖ నగరాభివృద్ధి సంస్థ (వుడా) ఈ దిశగా ప్రయత్నం చేస్తోంది. ఇందుకు ముడసర్లోవ పార్కును వేదికగా చేసుకుంటోంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఏడాదిలో 80 ఏళ్ల క్రితం విశాఖ ఎలా వుండేదో ప్రతి ఒక్కరూ చూడగలుగుతారు. నిజంగా ఇది ఒక అద్భుతమే. దీని సుసాధ్యం చేయడానికి ముందుకు వచ్చారు సీనియర్ ఆర్కిటెక్ట్ రాజ్ ఎక్స్‌పెడిత్. 70 ఏళ్లు పైబడిన ఆయన హైదరాబాద్‌లో వుంటారు. హైదరాబాద్ యూనివర్సిటీని, లుంబినీ పార్క్‌ను, కేబీఆర్ పార్క్‌ను కళాత్మకంగా తీర్చిదిద్దింది ఆయనే. ల్యాండ్ స్కేపింగ్‌లో స్పెషలిస్టు. పార్కు విస్తీర్ణం, అక్కడి వాతావరణం, మొక్కలు, చెట్లు ఆధారంగా వాటిని తీర్చిదిద్దుతారు. ముడసర్లోవ పార్కును అభివృద్ధి చేయాలని జీవీఎంసీ ఆ బాధ్యతలను వుడాకు అప్పగించిన సంగతి తెలిసిందే. దీనికి వుడా ఆసక్తి గలవారిని ఆహ్వానిస్తే రాజ్ ఎక్స్‌పెడిత్ ముందుకువచ్చారు. ముడసర్లోవ పార్కును సోమవారం వుడా అధికారులతో కలిసి సందర్శించారు. ఇందులో ప్రకృతి అందాలు చెడిపోకుండా, ఏ చెట్టును తీసేయకుండా కొత్తగా, అందరినీ ఆకట్టుకునేలా తీర్చిదిద్దడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తనకార్యాలయంలో విలేఖరులకు తెలిపారు.

26 ఎకరాల్లో అభివృద్ధి

ముడసర్లోవ పార్కులో రిజర్వాయరు, దాంతో పాటు క్యాచ్‌మెంట్ ఏరియా వుంది. వాటిని ముట్టుకోకుండా, భంగం కలగకుండా మిగిలిన 26 ఎకరాల్లో పార్కును రీమోడలింగ్ ద్వారా అభివృద్ధి చేస్తారు. రెండు దశల్లో పనులు చేపడతారు. మొదటి దశలో పార్కు, అక్కడికి వచ్చే సందర్శకులకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తారు. రెండో దశలో పార్కు నిర్వహణకు అవసరమైన ఆర్థిక వనరుల కోసం ఆదాయం వచ్చే థీమ్‌పార్కుల అభివృద్ధిపై దృష్టి సారిస్తారు. మౌలిక వసతులు అంటే..వచ్చేవారికి ఆహ్లాదకరమైన వాతావరణం, కూర్చోడానికి అవసరమైన సదుపాయం, తాగునీరు, టాయిలెట్లు, వాహనాలను పార్కింగ్ చేసుకోవడానికి అనువైన స్థలం వంటివి సమకూరుస్తారు. పార్కును మొక్కలు, చెట్లతో అందంగా తీర్చిదిద్దేందుకు ఏపీ గ్రీన్ కార్పొరేషన్ కూడా సహకరిస్తుందని మేనేజింగ్ డైరెక్టర్ చంద్రమోహన్ తెలిపారు.

- ఇక్కడ 100 ఏళ్ల నాటి మర్రిచెట్టు వుంది. దాన్ని పార్కులో ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దనున్నారు.
- పెద్ద మామిడి తోట ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో వుంది. ఇక్కడ సందర్శకులు వన భోజనాలు చేసుకునే విధంగా రూపొందిస్తారు.
- తొగరు, పొగడ చెట్లను పరిరక్షిస్తూ వాటిని మరింత ఆకర్షణీయంగా మారుస్తారు.
- సింహాచలం పుణ్యక్షేత్రానికి వెళ్లి తిరిగి వచ్చే భక్తులు ఎక్కడైనా కాసేపు సేద తీరేందుకు అనువైన ప్రదేశం లేదు. దీన్ని అందుకు అనుగుణంగా మార్చితే భక్తులు అంతా ఇక్కడికి వచ్చే అవకాశం వుందని భావిస్తున్నారు.
- పర్యాటకులను ఆకట్టుకోవడానికి ప్రత్యేక ఆకర్షణీయమైన ఏర్పాట్లు చేయాలని కూడా యోచిస్తున్నారు.





మినీ వైజాగ్ ఏమిటంటే...?

ప్రపంచంలో చాలాచోట్ల మినీయేచర్ సిటీలు వున్నాయి. మొట్టమొదట ఇండోనేషియాలోని జకర్తాలో దీనిని ఏర్పాటుచేశారు. భారతదేశంలో ఇప్పటివరకు ఎక్కడా ఇలాంటి మినీయేచర్ లేదు. ముడసర్లోవ పార్క్‌లో వైజాగ్ మినీయేచర్ సిటీని ఏర్పాటుచేయాలని ప్రణాళిక రూపొందిస్తున్నామని రాజ్ ఎక్స్‌పెడిత్ వెల్లడించారు. 1930-40 మధ్య కాలంలో బెస్తపల్లెగా వున్న విశాఖపట్నం రూపురేఖలతో అచ్చుగుద్దినట్టుగా వేయి నుంచి 1,500 గజాల విస్తీర్ణంలో ఈ మినీయేచర్ సిటీని రూపొందిస్తున్నామని వివరించారు. దీనిని సందర్శించేవారు కనీసం 1.5 కిలోమీటర్లు దూరం నడవాల్సి వుంటుందని, సందర్శకులకు గంట సేపు సిటీని చూసేందుకు అనుమతిస్తామని పేర్కొన్నారు. ఇందులో అప్పట్లో లైట్‌హౌస్, సాగర తీరం, వాల్తేరు రైల్వేస్టేషన్ తదితరాలన్నీ వుంటాయి.

రెండు నెలల్లో టెండర్: వుడా వీసీ

ప్రస్తుతం ముడసర్లోవ పార్కును ఎలా అభివృద్ధి చేయాలనే అంశంపై ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఆ తరువాత దానికి ఎంత వ్యయం అవుతుందనే అంశంపై అంచనాలు రూపొందిస్తామని వుడా వీసీ బసంత్ కుమార్ తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత టెండర్లు ఆహ్వానిస్తామన్నారు. దీనికి రెండు నెలలు పడుతుందన్నారు.

కుండపోత

జిల్లా అంతటా కరువుతీరా వర్షాలు

అనకాపల్లి : విశాఖ గ్రామీణ జిల్లాలో భారీ వర్షం కురిసింది. అనకాపల్లి పట్టణం, మండలంలోని సీతానగరం,తగరంపూడి,మెట్టపాలెం,జగన్నాథపురం గ్రామాల్లో ఉదయం పది నుంచి నాలుగుగంటల పాటు ఏకధాటి వర్షం కురిసింది. పట్టణంలోని గవరపాలెం పార్కు సెంటర్ వద్ద నీరు భారీగా నిలిచిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి. గుండాల జంక్షన్ నుంచి తుమ్మపాల వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో వాహనదారులకు ఇబ్బందులు తప్పలేదు. మునగపాకలోని నాగులాపల్లి, మునగపాక, తిమ్మరాజుపేట గ్రామాల్లోనూ భారీ వర్షం కురిసింది. అచ్యుతాపురంలో ముసురు పట్టింది.రాంబిల్లిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాజుకోడూరు, పంచదార్ల, కొత్తూరు, నారాయణపురం, దిమిలి, కట్టుబోలు మర్రిపాలెం గ్రామాల్లోని పొలాల్లో వర్షపు నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. పంట కాలువలు కూడా నీటితో కళకళలాడుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో భారీగా వర్షాలు పడడంతో మేజర్, మైనర్ శారదా నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎలమంచిలిలో ఓ మోస్తారు వర్షం కురిసింది. నక్కపల్లిలో ఉదయం నుంచి చిరుజల్లులు కురుస్తూనే ఉన్నాయి. ఈ వర్షంతో ఖరీఫ్ పనులు మరింత ఊపందుకుంటాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

నర్సీపట్నంలో అంతంతమాత్రమే..

నర్సీపట్నం : నర్సీపట్నంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు చిరు జల్లులే పడుతున్నాయి. ఈ వర్షానికే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మాకవరపాలెంలో రెండు గంటల పాటు కురిసిన వర్షానికి పల్లపు ప్రాంతాల్లోని వరినాట్లు నీట మునిగాయి. గొలుగొండలోని పలు ప్రాంతాల్లోనూ వర్షం భారీగానే కురిసింది. నాతవరంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వర్షం పడి సాయంత్రం కొంత తెరిపినిచ్చింది.

రావికమతంలో కూలిన రెండు ఇళ్లు

చోడవరం : చోడవరం, మాడుగులలో వర్షం కురిసింది. చోడవరం, రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల్లో ఉదయం 10 గంటల నుంచి ఓ మోస్తరు వర్షం కురవగా, మాడుగుల, చీడికాడ, దేవరాపల్లి, కె.కోటపాడులో మోస్తరు నుంచి చిరుజల్లులు కురిశాయి. రావికమతం గ్రామానికి చెందిన రొట్ట నూకాలమ్మ, కొత్తకోట గ్రామానికి చెందిన అడ్డూరి అమ్మన్నఅబ్బాయికి చెందిన పక్కా ఇళ్లు వర్షానికి కూలిపోయాయి.

మండలాల వారీగా వర్షపాతం

జిల్లాలో జి.మాడుగులలో అత్యధికంగా 166.2 మిల్లీమీటర్లు, గొలుగొండలో 106.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలో సగటు వర్షపాతం 27.33 మిల్లీమీటర్లు. వివిధ మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు మిల్లీ మీటర్లలో....

ముంచంగిపుట్టు	45.4
పెదబయలు	28.9
హుకుంపేట	38.2
డుంబ్రిగుడ	15.3
అరకులోయ	24.5
అనంతగిరి	5.9
దేవరాపల్లి	32.4
చీడికాడ	74.1
మాడుగుల	39.9
పాడేరు	67.7
జి.మాడుగుల	166.2
చింతపల్లి	12.9
జి.కె.వీధి	8.00
కొయ్యూరు	30.4
గొలుగొండ	106.8
నాతవరం	8.9
నర్సీపట్నం	11.5
రోలుగుంట	38.7
రావికమతం	57.1
బుచ్చయ్యపేట	40.1
చోడవరం	48.0
కె.కోటపాడు	50.3
సబ్బవరం	29.4
పెందుర్తి	8.2
ఆనందపురం	19.6
పద్మనాభం	5.3
భీమునిపట్నం	5.2
విశాఖ అర్బన్	19.7
విశాఖపట్నం రూరల్	17.9
గాజువాక	7.9
పెదగంట్యాడ	3.8
పరవాడ	6.3
అనకాపల్లి	5.4
మునగపాక	4.9
కశింకోట	9.3
మాకవరపాలెం	7.6
కోటవురట్ల	22.0
పాయకరావుపేట	16.7
నక్కపల్లి	14.2
ఎస్.రాయవరం	12.2
ఎలమంచిలి	4.0
రాంబిల్లి	1.9
అచ్యుతాపురం	3.2

మన్యం.. జలదిగ్బంధం

- ఏజెన్సీలో భారీ వర్షం
- పొంగుతున్న వాగులు, గెడ్డలు
- రహదారులు, వంతెనల మీదుగా నీటి ప్రవాహం
- పలు గ్రామాలకు స్తంభించిన రాకపోకలు

పాడేరు రూరల్ : ఏజెన్సీ వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం నుంచి ఏకధాటిగా వర్షం కురుస్తోంది. దీంతో మన్యంలో జన జీవనం స్తంభించింది. పాడేరులోని రాయిగెడ్డ వద్ద మత్స్యగెడ్డ, పాల్‌మాన్ సంక, వాకపల్లి, కోడిగుడ్లు, లింగాపుట్టు గ్రామాల వద్ద గెడ్డలు పొంగి ప్రవహించడంతో 30 గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. డి. గొందూరు గ్రామ సమీపంలో ప్రధాన రహదారి చిత్తడిగా మారడంతో ప్రైవేటు వాహనం చిక్కుకుని రెండు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. జీకేవీధిలోని ధారకొండలో వర్షం కుంభవృష్టిగా కురిసింది. రహదారులు, వంతెనలపై నుంచి నీరు ప్రవహిస్తోంది. చింతపల్లి, కొయ్యూరు మండలాల్లో పలు రహదారులు, లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపించాయి. కొండ వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. అనంతగిరి మండలంలో భారీ వర్షానికి రహదారుల కోతకు గురయ్యాయి. డుంబ్రిగుడలో జన జీవనం స్తంభించింది. ఇక్కడ గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ముంచంగిపుట్టులో 42 గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. మండల కేంద్రంలోని ఇందిరాకాలనీలో ఓ పూరిల్లు కూలిపోయింది. అలాగే హుకుంపేట, అరకు, పెదబయలు మండలాల్లోనూ భారీ వర్షం కురిసింది.

గెడ్డలో కొట్టుకుపోయిన గిరిజనుడు

జి.మాడుగుల : మండలంలోని సొలభం పంచాయతీలో ఆదివారం సాయంత్రం గెడ్డలో పడి ఓ గిరిజనుడు కొట్టుకుపోయాడు. సొలభం పంచాయతీ పరిధిలోని ఎకరచ్చపల్లి గ్రామానికి చెందిన సెర్రెకి రామారావు (35) ఆదివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో నిత్యవసర సరుకులు కొనుగోలుకునిట్టాపుట్టు గ్రామానికి వెళ్లాడు. సాయంత్రం భారీ వర్షం కురవడంతో స్వగ్రామానికి వచ్చే గెడ్డలో నీటి ఉధృతి అధికమైంది. గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తున్న విషయాన్ని గమనించని ఆయన గెడ్డ దాటే ప్రయత్నం చేశాడు. దీంతో కాలు జారిపడిపోవడంతో కొట్టుకుపోయాడు. సోమవారం తెల్లవారిజాము వరకు ఆయన ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు, గ్రామస్థులు గాలింపు చర్యలు చేపట్టారు. ఉదయానికి గెడ్డ ఉధృతి తగ్గడంతో అక్కడికి సమీపంలో మృతదేహం బయట పడింది. ఈ సంఘటనపై ఎస్‌ఐ శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.


మృతి చెందిన గిరిజనుడు

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

గెడ్డలో పడి మృతి చెందిన రామారావు కుటుంబాన్ని టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజు సోమవారం పరామర్శించారు. కుటుంబానికి చంద్రన్నబీమా అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.


రాంబిల్లి మండలంలోని నారాయణపురం వద్ద మైనర్ శారదా నది పరవళ్లు


మాకవరపాలెంలో నీటి మునిగిన వరినాట్లు

జలాశయాల్లో గరిష్ఠ నీటి మట్టం

- మరో 1.2 అడుగులకు చేరితే డొంకరాయి రిజర్వాయర్‌లో పూర్తిస్థాయి నీటి మట్టం
- అప్రమత్తమైన జెన్‌కో అధికారులు
- నీటి మట్టం నిలకడగా ఉంచేందుకు చర్యలు

సీలేరు/ముంచంగిపుట్టు : ఏజెన్సీలోని ఎగువ ప్రాంతాల్లో పడుతున్న వర్షాలతో డొంకరాయి, డుడుమ జలాశయాల్లో గరిష్ఠ నీటిమట్టం పెరిగింది.ఆదివారం రాత్రి నుంచి సీలేరు పరిసరప్రాంతాల్లో ఎడతెరిపిలేకుండా పడుతున్న వర్షానికి సీలేరు కాంప్లెక్సు పరిధిలోని డొంకరాయి రిజర్వాయర్‌కు భారీగా వరద నీరు చేరుతోంది.సోమవారం సాయంత్రానికి పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువలో ఉండడంతో జెన్‌కో అధికారులు అప్రమత్తమయ్యారు.డొంకరాయిపూర్తిస్థాయి నీటి మట్టం 1037 అడుగులు కాగా ఆదివారం ఉదయానికి 1034.2 అడుగుల నీటి మట్టం ఉంది. ఆదివారం రాత్రి నుంచి తూర్పు కనుముల్లో విస్తారంగా వర్షాలు పడడంతో సోమవారం సాయంత్రానికి 1035.8 అడుగులకు చేరుకుంది. మరో 1.2అడుగుల నీటి మట్టం పెరిగితే రిజర్వాయర్ నీటి మట్టం పూర్తిస్థాయికి చేరుకుంటుంది. దీంతో జెన్‌కో అధి కారులు రిజర్వాయర్‌కు వరద తాకిడి తగ్గించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక జెన్‌కో ఈఈ రమేష్ మాట్లాడుతూ గత ఆదివారం రాత్రి నుంచి కుండపోతగా కురిసిన వర్షానికి వలసగెడ్డ, పాలగెడ్డ, ఇతర చిన్న చిన్న వాగుల నుంచి సుమారుగా రెండు టీఎంసీల వరద నీరు వచ్చి చేరిందన్నారు. వరద నీటి తాకిడిని తగ్గించేందుకు డొంకరాయిజలవిద్యుత్ కేంద్రంలో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించామని చెప్పారు. అలాగే కెనాల్ ద్వారా మరో 4 వేల క్యూసెక్కులనీటిని ఫోర్‌బేకు పంపించి నీటి మట్టం నిలకడగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మధ్యాహ్నం నుంచి వర్షం తగ్గడంతో వరద తాకిడి తగ్గిందని, ప్రస్తుతానికి ముప్పు తప్పినట్లేనన్నారు. జలాశయం వద్ద 1036.5 నీటి మట్టం చేరితేనే గేట్లు ఎత్తివేస్తామన్నారు. కాగా సీలేరు కాంప్లెక్సు పరిధిలోని సీలేరుజలాశయం నీటి మట్టం 1360 అడుగులు కాగా ఆదివారం సాయంత్రం వరకు 1347.1 అడుగులు ఉంది. సోమవారం పడిన వర్షాలకు 1352.5 అడుగులకు పెరిగింది. బలిమెల జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 1516 అడుగులు కాగా, ప్రస్తుతానికి 1475.8 అడుగుల ఉంది.


గరిష్ఠ నీటి మట్టానికి చేరుకున్న డొంకరాయి జలాశయం



డుడుమ జలాశయం నుంచి విడుదల చేసిన నీరు

బలిమెలకు 6 వేల క్యూసెక్కుల నీరు విడుదల

ఆంధ్రా- ఒడిశా రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రానికి నీరు అందించే డుడుమ జలాశయంలో నీటి మట్టం గరిష్ట స్థాయికి చేరింది. సరిహద్దు ప్రాంతంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జలాశయంలోకి భారీగా వరద నీరు చేరుతోంది. జలాశయం సామర్థ్యం 2590 అడుగులు కాగా సోమవారం నాటికి 2589 అడుగులకు చేరింది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది 7, 8 నంబర్ల గేట్లు ఎత్తి వేసి బలిమెల రిజర్వాయర్‌కు 6 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. అలాగే మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం 1,2,4,5 నంబర్ల జనరేటర్ల సహాయంతో 75 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది.



పాడేరు: బొక్కెళ్లు-ఈ కొత్తూరు గ్రామాల మధ్య పొంగి ప్రవహిస్తున్న మత్స్యగెడ్డ



ఊరూ.. వాడ.. జలమయం

మాడుగుల: కింతలి, జేడీపేట గ్రామాల్లో ముంపునకు గురైన వరి పొలాలు



అనంతగిరి: కాశీపట్నం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోస్తని నది

జిల్లావ్యాప్తంగా సోమవారం భారీ వర్షం పడింది. కొన్ని మండలాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు కురుస్తూనే వుంది. మైదాన ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం పడగా..ఏజెన్సీలో భారీ వర్షం కురిసింది. దీంతో గెడ్డలు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. హుకుంపేట, అరకు, అనంతగిరి, డుంబ్రిగుడ మండలాల్లో రహదారులు కోతకు గురయ్యాయి. ముంచంగిపుట్టు మండలంలో 42 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వర్షానికి ఏజెన్సీలో జన జీవనం స్తంభించింది.



హుకుంపేట: తడిగిరి జంక్షన్- మట్టుజోరు మధ్య పంట పొలాల్లో నిలిచిన వర్షపునీరు



రావికమతం: కరగానగెడ్డకు గండి పడడంతో ముంపునకు గురైన వరిపొలాలు



కె.కోటపాడు: బొట్టవానిపాలెం పొలాల్లో నిలిచిన వర్షపు నీరు



బుచ్చెయ్యపేట: లోపూడిలో నీటమునిగిన వరి పొలాలు



చెరువును తలపిస్తున్న అనకాపల్లి గవరపాలెం పార్కు సెంటర్



మార్టూరు జంక్షన్ సమీపంలో వర్షం కురుస్తున్న దృశ్యం



అనకాపల్లిలో కుండపోతగా కురుస్తున్న వాన



డుంబ్రిగుడ: చాపరాయి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గెడ్డ



మాడుగుల: జంపెన వంతెన వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దేరు నది



కోటవురట్ల: పూర్తిగా నిండిన సుంకపూర్ చెరువు



చింతపల్లి: రాజుపాకలులో వర్షపు నీటి ప్రవాహంతో వాగును తలపిస్తున్న రహదారి



పాడేరు: పట్టణంలో భారీ వర్షం కురుస్తున్న దృశ్యం



గూడెంకొత్తవీధిలో కుండపోత వాన....



డుంబ్రిగుడ: కురిడి వద్ద గెడ్డ ఉధృతంగా ప్రవహిస్తున్న గెడ్డ

ఆటో డ్రైవర్‌కు మూడు రోజుల జైలు

అనకాపల్లి టౌన్: మద్యం సేవించి ఆటో నడిపిన డ్రైవర్‌కు స్పెషల్ జ్యూడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎస్వీ రమణగుప్త మూడురోజుల జైలు శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారని ట్రాఫిక్ సీఐ కె.శ్రీనివాసరావు తెలిపారు. మునగపాకకు చెందిన ఆటో డ్రైవర్ సూరిఅప్పారావు శనివారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్టు పట్టుబడడంతో కేసు నమోదు చేశారు. సోమవారం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి మూడురోజులు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారని ఆయన తెలిపారు.

వ్యాన్ ఢీకొనడంతో వృద్ధురాలికి తీవ్రగాయాలు

కశింకోట రూరల్: మండలంలోని జాతీయ రహదారిపై బయ్యవరం వదకద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధురాలికి తీవ్రగాయాలయ్యాయి. కశింకోటకు చెందిన దాసరి అచ్చియ్యమ్మ (60) సోమవారం విస్సన్నపేట వెళ్లేందుకు బయ్యవరం వద్ద రోడ్డును దాటుతుండగా ఎలమంచిలి వైపు వెళుతున్న వ్యాన్ ఢీకొట్టింది. దీంతో అచ్చియ్యమ్మకు తీవ్ర గాయాలు కావడంతో 108 వాహనంలో అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించగా, ఆమె పరిస్థితి విషమంగా ఉండడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని కశింకోట అడిషినల్ ఎస్ఐ నరసింగరావు తెలిపారు.

నేడు డివిజన్ స్థాయి యువజనోత్సవాలు

అనకాపల్లి రూరల్: స్థానిక వేల్పులవీధి సీతారామ కల్యాణ మండపంలో మంగళవారం డివిజన్ స్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్టు సెట్విస్ సీఈవో ఎ.సిరి తెలిపారు. వివిధ సాంస్కృతిక పోటీలకు సంబంధించి 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయస్సుగలవారు అర్హులన్నారు. ఈ పోటీల్లో జానపద నృత్యాలు, జానపద గీతాలు, వక్తృత్వ పోటీలు, సంప్రదాయ నృత్యం, సంప్రదాయ గాత్రం, సంప్రదాయ వాయిద్యాలు, మృదంగం, తబలా, హార్మోనియం, గిటారు తదితర వంటి వాటిపై పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. యువతీ, యువకులు ఉదయం 10 గంటలకు వేదిక వద్దకు హాజరుకావాలని ఆమె కోరారు.

భార్య వదిలి వెళ్లడంతో ఆత్మహత్య

విశాఖపట్నం: డాబా గార్డెన్స్‌లోని ఎస్‌బీఐ కాలనీకి చెందిన మైలపల్లి సోమశేఖర్ (29) వాణిజ్య పన్నుల శాఖ, అనకాపల్లికార్యాలయంలో పనిచేస్తున్నాడు. ఇతడికి గత ఏడాది వివాహ మైంది. అయితే, మరో మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉండడంతో సోమశేఖర్‌ను అతడి భార్య విడిచి పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో మానసికంగా కుంగిపోయిన సోమశేఖర్ ఈనెల 26న ఎలుకల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. అతడిని కుటుంబ సభ్యులు కేజీహెచ్‌లో చేర్పించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు.

510 కిలోల గంజాయి పట్టివేత

ఇద్దరి అరెస్టు.. ఒకరి పరారీ... రెండు సెల్‌ఫోన్లు, రూ.560 నగదు స్వాధీనం

కృష్ణాదేవిపేట: ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతానికి ట్రాక్టర్‌తో తరలిస్తున్న 510 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్టు కొయ్యూరు సీఐ పి.ఉదయ్ కుమార్ తెలిపారు. ఆదివారం సాయంత్రం చింతపల్లి మండలం మారుమూల గ్రామాల నుంచి మైదాన ప్రాంతానికి గంజాయి తరలిస్తున్నట్టు అందిన సమాచారం మేరకు కేడీపేట అల్లూరి సీతారామరాజు పార్కు వద్ద మంప ఎస్ఐ (ఇన్‌చార్జ్) డి.శ్రీనివాసరావుతో వాహనాల తనిఖీలు చేశామన్నారు. ఈ సందర్భంగా గెత్తంతో ట్రాక్టర్ రావడంతో అనుమానం వచ్చి తనిఖీ చేస్తుండగా గంజాయి ఉన్నట్టు గుర్తించామన్నారు. దీంతో ట్రాక్టరును స్వాధీనపర్చుకున్నారు. గంజాయి రవాణాకు పాల్పడిన నర్సీపట్నం మండలం పెద బొడ్డేపల్లికి చెందిన దమ్ము రాజగోపాల్(25), కోటవురట్ల మండలం పాములవాకకి చెందిన లావేటి రాజు (30)లను అదుపులో తీసుకున్నామన్నారు. అలాగే నాతవరం మండలం ములగపూడికి చెందిన లావేటి తల్లిబాబు పరారీలో ఉన్నారన్నారు. పట్టుబడిన ట్రాక్టరులో 17 ప్లాస్టిక్ బస్తాలలో 510 కిలోల గంజాయిని, నిందితుల వద్ద రెండు సెల్‌ఫోన్లను స్వాధీనపర్చుకున్నట్టు చెప్పారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.40 లక్షలు ఉంటున్నట్లు అంచనా వేశారు. కేసు నమోదుచేసి నిందితులను విశాఖ కోర్టుకు తరలించామని చెప్పారు. ఈ తనిఖీల్లో కృష్ణాదేవిపేట ఎస్ఐ డి.శ్రీనివాసరావు, మత్యరాజు, శంకర్, అక్కునాయుడు, రమణ, లక్ష్మణ్ పాల్గొన్నారు.



గంజాయి పట్టుబడిన నిందితులతో ఎస్ఐ శ్రీనివాసరావు



పట్టుబడిన గంజాయి నిందితులతో పోలీసులు

80 కిలోల గంజాయితో నలుగురి అరెస్టు

నాతవరం: గంజాయి తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి కోర్టు రిమాండ్‌కు త రలించామని ఎస్ఐ జి.అశోక్‌కుమార్ తెలిపారు. సోమవారం చింతపల్లి నుంచి నాతవరం మండలం డి.యర్రవరం మీదుగా తుని వైపు 80 కిలోల గంజాయిని తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.4లక్షలు ఉంటుందన్నారు. రోలుగుంట మండలం పెదపేటకు చెందిన బి.రమణ, కోటవురట్ల మండలం పాములవాకకి చెందిన ఎన్.గంగాధర్, తూ.గో.జిల్లా రౌతులపూడికి చెందిన భరత్‌కుమార్, ఎస్.పైడిపాలకి చెందిన ఎన్.అంజలిలను అదుపులోకి తీసుకుని అరెస్టుచేసి కోర్టు రిమాండ్‌కు పంపించామన్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారన్నారు.

ఆర్ఏఆర్ఎస్‌లో సంకల్పసిద్ధి రేపు

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో వ్యవసాయంలో రెండింతల వృద్ధిసాధనే సంకల్పం.. కొండెపూడి కేవీకే సమన్వయ అధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు

అనకాపల్లి అగ్రికల్చర్: దేశాన్ని పేదరిక రహితం చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నవ భారత సంకల్పం కార్యక్రమంలో భాగంగా ఈనెల 30న అనకాపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానంలో సంకల్ప సిద్ధి సమావేశాన్ని నిర్వహించనున్నారు. కొండెపూడి కృషి విజ్ఞాన కేంద్ర ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రులు, అనకాపల్లి ఎంపీ, అనకాపల్లి, చోడవరం ఎమ్మెల్యేలు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు హాజరు కానున్నారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నవ భారత సంకల్పానికి పిలుపునిచ్చింది. దేశ స్వాతంత్ర్యం కోసం 1942లో క్విట్ ఇండియా నినాదంతో దేశ ప్రజలు సంకల్పాన్ని తీసుకోగా అది 1947నాటికి సిద్ధించింది. అదే స్ఫూర్తితో నవభారత నిర్మాణం లక్ష్యంగా ఆగస్టు 30న నవభారత సంకల్పం తీసుకోవాలని కేంద్రం పిలుపునిచ్చింది. 2017-2022 సంవత్సరాల మధ్య ఈ సంకల్పాన్ని నెరవేర్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు.



30న సంకల్పసిద్ధి సమావేశాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ అధికారి డాక్టర్ డి.ఉమామహేశ్వరరావు తెలిపారు. 2022 నాటికి వ్యవసాయంలో రెండింతల ఆదాయం సాధించడం, సేంద్రియ వ్యవసాయం వంటి వాటిని సాధించేందుకు సంకల్పాలను తీసుకోవడంపై సమావేశంలో వివరిస్తామని చెప్పారు. నూతన మార్కెటింగ్ విధానం, వ్యవసాయ అనుబంధ రంగాలను బలోపేతం చేయడం, విలువ ఆధారిత వృద్ధి వంటి ఏడు ప్రాధాన్యత అంశాల ద్వారా అధికోత్పత్తి లక్ష్య సాధనపై వక్తలు ప్రసంగిస్తారని చెప్పారు. వ్యవసాయ యంత్రాలు, ఉత్పత్తుల ప్రదర్శన జరుగనుందని తెలిపారు. ఉదయం పది గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. దీనిని విజయవంతం చేయాలని ఉమామహేశ్వరరావు కోరారు.

వంగలి ఎంపీటీసీ సభ్యుడికి రెండేళ్ల జైలు

రూ.రెండు వేల జరిమానా సైతం..

బాకీ డబ్బు అడిగినందుకు మహిళపై దాడి

సబ్బవరంరూరల్: మహిళను మోసం చేసిన కేసులో మండలంలోని వంగలి ఎంపీటీసీ సభ్యుడు యర్రా శ్రీనివాసరావుకు రెండేళ్ల జైలుశిక్ష, రూ.రెండు వేల జరిమానా విధిస్తూ సోమవారం అనకాపల్లి పదో అదనపు సెషన్స్ కోర్టు సీనియర్ సివిల్ న్యాయమూర్తి నాగేశ్వరరావు తీర్పు చెప్పారు. పెందుర్తి మండలం సారథినగర్‌కు చెందిన ఉప్పలపాటి వెంకటసూర్యనారాయణ భార్య మహాలక్ష్మి కొన్నేళ్ల క్రితం యర్రా శ్రీనివాసరావుకు రూ.35 లక్షలు అప్పుగా ఇచ్చారు. బాకీ డబ్బులు తిరిగి ఇవ్వమని ఎంత అడిగినా శ్రీనివాసరావు ఇవ్వలేదు. దీంతో 2015, ఆగస్టు 11న మహాలక్ష్మి తన అక్కతో కలిసి వంగలి గ్రామానికి వెళ్లి శ్రీనివాసరావును అతడి ఇంటి వద్ద నిలదీసింది. దీంతో మహాలక్ష్మితోపాటు అక్కపై శ్రీనివాసరావు దాడి చేసి కొట్టాడు. దీనిపై బాధితురాలు సబ్బవరం పోలీసులపై ఫిర్యాదు చేశారు. ఈ కేసులో నేరం రుజువు కావడంతో పైవిధంగా తీర్పు వెలువరించారు.

కంపెనీ సెక్రటరీ కోర్సును విద్యార్థులు నేర్చుకోవాలి

వీఐటీపీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ సెక్రటరీ మురళి



కామర్స్ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మురళి

కొత్తూరు(అనకాపల్లి): కంపెనీ సెక్రటరీ కోర్సును కామర్స్ విద్యార్థులు తప్పనిసరిగా నేర్చుకోవాలని హైదరాబాద్ వీఐటీపీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ సెక్రటరీ వీఎస్ఎన్ఎస్ మురళి అన్నారు. మండలంలోని కొత్తూరు ఏఎంఏఎల్ కళాశాలలో డిగ్రీ, పీజీసీఎం కామర్స్ విద్యార్థులకు ఐసీఎస్ఐ(ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఇన్ ఇండియా) విశాఖ గ్రూప్ ఆధ్వర్యంలో ఈ కోర్సుపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మురళీ మాట్లాడుతూ ఇదే కళాశాలలో కామర్స్ చదువుకుని ఐసీఎస్ఐ కోర్సు పూర్తి చేయడం వలనే ఒక కంపెనీలో సెక్రటరీగా ఉద్యోగం చేస్తున్నానన్నారు. ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా సీఏ, సీఎస్, సీడబ్ల్యూ చదవడానికి కామర్స్ విద్యార్థులు అర్హులన్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కంపెనీ సెక్రటరీ కోర్సు చేరడానికి, కంపెనీ సెక్రటరీ పోస్టు వలన కలిగే ఉపయోగాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో ఐసీఎస్ఐ విశాఖ గ్రూపు సభ్యులు వి.భార్గవ్, శివరామ్, కళాశాల అధ్యక్ష, కార్యదర్శిలు శరగడం నాగబాబు, పూసర్ల సునీల్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు, ఆస్క్ ఇంజనీరింగ్ కళాశాల జనరల్ బాడీ మెంబర్ వాసిరెడ్డి బాలకృష్ణ, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

- తీయనైనది తెలుగు భాష
- అమ్మలా ఆదరిస్తుంది... ఆత్మీయతను పంచిపెడుతుంది
- ఇద్దరి మధ్య బంధాన్ని ముడివేసేది మన భాషే

అమృతవర్షిణి

అమ్మా... అన్న పిలుపు వింటే అమృతం కురిసినంత ఆనందం కనిపిస్తుంది... అదే మమ్మీ, మామ్ అని ఎవరి నోటి నుంచైనా వింటే అద్దెకు తెచ్చుకున్న పదాలులా ఎబ్బెట్టుగా అనిపిస్తుంది. తెలుగు భాషలోని తియ్యదనం ఇది. భాష నేర్చుకోవడం 'అమ్మ' పిలుపుతోనే ప్రారంభ మవుతుంది. తెలుగు భాష 'తల్లి'లాంటిదని అన్నది అందుకే. భాష భావవ్యక్తీకరణ సాధనం. మనం చెప్పాలనుకున్నా, ఎదుటి వారు చెప్పింది అర్థం చేసుకోవాలన్నా సొంత భాషతో ఉన్నంత సౌలభ్యం మారే మాధ్యమంతోనూ సాధ్యం కాదు. అవసరం, ఆకర్షణ, ఉపాధి మార్గం...ఇలా పలురకాల కారణాలు పరాయిభాష మోజును పెంచుతూ 'అమ్మ' భాషను దూరం చేస్తున్నాయి. మనుషులను, మనసులను దగ్గర చేసే అతికొద్ది సాధనాల్లో తెలుగు భాష ఒకటి. పరభాషా మోజులో మాతృభాష కొట్టుకు పోతుండడం భాషోద్యమకారులను ఆవేదనకు గురిచేస్తోంది. తెలుగు భాష గొప్పతనాన్ని, దాని వైభవాన్ని, ప్రాధాన్యతను చర్చించుకోవాలి. లేదంటే మాతృభాష మృత భాషగా మిగిలిపోతుంది.





- పరాయిభాష మోజులో తెలుగుకు దూరమవుతున్న ఈ తరం
- ఆంగ్లం మోజులో పడి 'తల్లి' ఒడికి దూరం
- ఉపాధి వరకు ఓకే అయినా నిర్లక్ష్యం కూడదు
- తెలుగు భాషాధ్యయనాన్ని తప్పనిసరి చేయాలి
- మాతృభాషలో రచనలు ప్రోత్సహించాలి
- ఒకటి నుంచి తెలుగు భాషపై పట్టు సాధించేలా చూడాలి

నేడు తెలుగు భాషా దినోత్సవం

ఆంధ్రజ్యోతి/ విశాఖపట్నం

'మా తెలుగు తల్లికి మల్లెపూదండ మా కన్నతల్లికి మంగళారతులు'...ఈ పాట వినగానే ఎవరికైనా 'తెలుగుభాష' గొప్పతనం గుర్తుకు వస్తుంది. పాఠశాలలో వల్లెవేసే పదాలు అలవోకగా పెదాలపై కదలాడుతాయి. తెలుగు భాషలోని గొప్పతనం అదే. అందుకే శ్రీకృష్ణదేవరాయలు 'దేశభాషలందు తెలుగులెస్స' అని కొనియాడారు. బంధాల్ని, బాంధవ్యాల్ని దగ్గర చేసేది మనం మాట్లాడుకునే భాషే. కానీ తల్లిలాంటి తెలుగు భాషతో మనకున్న బంధాన్ని దూరం చేసుకుంటు న్నాం. పరాయిభాష మోజులోపడి 'అమ్మ' భాషను వదిలేస్తున్నామని, భాషకు వారసులమైన మనమే దాని వ్యాప్తికి నడుం బిగించాల్సిన అవసరం ఉందని భాషోద్యమకారులు సూచిస్తున్నారు. తెలుగుభాషకు వచ్చిన ముప్పు ఏమీ లేదని భాషోద్యమకారులు, అభిమానులు తేల్చిచెబుతున్నా ఆంగ్లం వ్యామోహం చూస్తుంటే అప్రమత్తం కావాల్సిన సమయం వచ్చిందనిపిస్తోంది. నేడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

ఊహ తెలిసిన నాటి నుంచి...

ఊహ తెలిసినప్పటి నుంచి ప్రతి ఒక్కరూ మాతృ భాషలోనే మాట్లాడు తారు. ఇందుకు కుటుంబం, పరిస రాలు కారణం. 'అమ్మ' భాషలో మాట్లాడినప్పుడు ఆత్మానందాన్ని పొందుతాం. తెలుగు మాట్లాడే వ్యక్తులు కలిస్తే తెలుగు లోనే మాట్లాడుకునేందుకు కారణం అదే. పెరిగి పెద్దయ్యా క వృత్తి, ఉపాధి అవసరాల నిమిత్తం పరాయిభాషల అధ్య యనం తప్పనిసరి కావచ్చు. దీనికి అభ్యంతరం లేకున్నా తెలుగు భాషను మర్చిపోవడం మాత్రం క్షంతవ్యం కాదు. పరాయిభాషను అరువు తెచ్చుకుని అమ్మభాషను వదిలే స్తోంది నేటి తరం. తీయనైన తెలుగుభాషను ఎందుకు మాట్లాడడం లేదన్నది భాషోద్యమకారుల ప్రశ్న. పాఠశాలల పిల్లల నుంచి ఇళ్ల వరకు పరాయిభాష చొచ్చుకు వచ్చేసింది. తాతముత్తాల నుంచి వచ్చే వాడుకపదాలు తెలుగు నుంచి ఎప్పుడో మాయమాయ్యాయి. దర్పం, గొప్పల కోసం ముందుగా పెద్దలే ఆంగ్ల పదాలు వాడుతుండడంతో పిల్లలు కూడా వారి అడుగుజాడల్లోనే నడుస్తున్నారు. దీంతో మాతృభాష గొప్పతనం తెలుసుకునే అవకాశం వారికి చేజారుతోంది. 'చందమామ రావే...జాబిల్లి రావే'... అంటూ ఎంతో చక్కగా తెలుగులో పాడుతూ పిల్లలకు గోరుముద్దలు తినిపించే వాతావరణం దాదాపు కనుమరుగైంది. అన్నం తినిపించేటప్పుడు కూడా 'క్విక్...ఫాస్ట్' అన్న పదాలే పిల్లల చెవుల్లో మారుమోగుతుంటాయి. కాలంతోపాటు వచ్చిన మార్పుల నేపథ్యంలో ఆంగ్లమే తప్ప తెలుగు వద్దు అనే స్థాయికి ఈ తరం చేరుకుంది.

'అమ్మ' పీక నొక్కేస్తున్న ప్రభుత్వం

ప్రభుత్వ బడుల్లో తెలుగుకు ప్రత్యామ్నాయంగా ఆంగ్ల మాధ్యమం అమలు చేశారు. చివరికి మున్సిపల్ పాఠశాలల్లో కూడా పూర్తిగా ఆంగ్ల మాధ్యమం తప్పనిసరి చేసేశారు. దీనిపై భాషోద్యమకారులు అరచి గీపెట్టినా పట్టించుకునే నాథుడు లేడు. చివరికి వారిని పనికిరాని వారితో పోల్చుతున్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి తెలుగులో చదువుకుని తరువాత ఆంగ్లంపై పట్టు సాధించిన వారు ఎందరు లేరు. తెలుగు కవులంతా ఆంగ్లంలో ఎంతో పట్టున్న వారే అనే విషయం మర్చిపోతున్నాం. ఈ ఏడాది సివిల్స్‌లో జాతీయ స్థాయిలో మూడో ర్యాంకు సాధించిన రోణంకి గోపాలకృష్ణ తెలుగులోనే పరీక్షలు రాశారు. ఆంగ్లంపై మోజుతో దాని వెంట పడుతూ, అక్కరకు వచ్చే తెలుగును దూరం చేసుకుంటూ రెంటికి చెడ్డ రేవటిలా ఉభయ భ్రష్టత్వం పొందుతున్న వారు ఎందరో. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో ఆంగ్లం ఎటూ తప్పనిసరని అందరికి తెలుసు. కనీసం తెలుగు ప్రథమ భాషగా తీసుకోవాలనే నిబంధన ఎక్కడా కనపించదు. ఉత్తరాది నుంచి మన దగ్గర చదివే విద్యార్థులు ప్రథమ భాష హిందీ లేదా వారి మాతృభాషలోనే చదువుతారు. మన పిల్లలు మాత్రం సంస్కృతం తీసుకుంటారు. పోనీ సంస్కృతం వస్తుందా అంటే భాషపై పట్టు సాధించలేకపోయినా మార్కుల కోసం కుస్తీలో మాత్రం సఫలం అవుతారు. అభివృద్ధి చెందిన దేశం జపాన్‌లో ప్రతి ఒక్కరూ మాతృభాషలోనే మాట్లాడుతారు. చైనా, జర్మనీ, రష్యన్, ఫ్రెంచి దేశాల వారికి మాతృభాష అంటే వల్లమాలిన అభిమానం.

ఏయూలోతెలుగుశాఖలో 90 మంది పరిశోధకులు

తెలుగులో చదివితే భవిష్యత్తు ఉండదు, ఆంగ్లంలో చదివితే తిరుగుండదు అనే తప్పుడు ప్రచారానికి దీటైన సమాధానం ఇది. యూజీసీ నిర్వహించే నెట్ పరీక్షలలో ఏయూ తెలుగు విద్యార్థులు 90 జూనియర్ రీసెర్చి ఫెలోషిప్ (జేఆర్ఎఫ్) సాధించి పరిశోధనలు సాగిస్తున్నారు. ఈ ఏడాది మరో పది మంది జేఆర్ఎఫ్ ఉపకార వేతనానికి ఎంపికైనా ఖాళీలు లేక పరిశోధనలు చేయలేక పోయారు. జేఆర్ఎఫ్‌కు ఎంపికైన వారికి తొలి రెండేళ్లు జేఆర్ఎఫ్, మిగిలిన మూడేళ్లు ఎస్ఆర్ఎఫ్ ఉపకార వేతనం వస్తుంది. ఏయూలో మరే శాఖలో విద్యార్థులు ఇంతటి ఘనకార్యం సాధించలేకపోయారు. ఆంగ్ల మాధ్యమం మోజుగాళ్లకు ఏయూ తెలుగుశాఖ విద్యార్థులు జేఆర్ఎఫ్ ఎంపిక హెచ్చరికలాంటిది.

భాషాధ్యయనం తప్పనిసరి చేయాలి



తెలుగు భాషకు కొంత ఇబ్బంది ఏర్పడిన విషయం నిజమే తప్ప వచ్చిన ముప్పు అయితే లేదు. మరో విషయం ఏమిటంటే లిపిలేని భాషలు మాత్రం అంత రించిపోతాయి. లిఖిత భాషలకు ఆ సమస్య ఉండదు. తెలుగు రాష్ట్రాల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు ప్రథమ భాషగా, ఇంటర్ నుంచి డిగ్రీ వరకు ద్వితీయ భాషగా తెలుగు విధిగా ఉండేలా చట్టం తీసుకురా వాలి. ఆంగ్లంలో పిల్లలను చదివించినా, ఇంటా, బయట తెలుగులోనే మాట్లాడేలా అలవాటు చేసుకోవాలి. మన కంటే పొరుగున ఉన్న తమిళులు, కన్నడిగులు ఎంతో భాషాభిమానులు. వారి భాషలోనే చక్కగా మాట్లాడు కుని ఆంగ్లంపై పట్టు సాధిస్తున్నారు. ఇక ఇటీవల కాలం లో తెలుగులో మంచి రచనలు వస్తున్నాయి. వారిని ప్రోత్సహించేలా ఆయా పుస్తకాలు కొనుగోలుచేసి చద వాలి. తెలుగు భాషపై మరిన్ని పరిశోధనలు జరగాలి.

- జయదేవ్, ఏయూ తెలుగు శాఖ విభాగాధిపతి

మహా నిఘంటువుకు శ్రీకారం

ప్రతి భాషలో పదాల అర్థాల కోసం సాధారణ నిఘంటువులు ఉంటాయి. భాష కోసం అయితే ఒకింత విపులంగా నిఘంటువులు రూపొందించారు. తెలుగులో సూర్యారాయాంధ్ర నిఘంటువు వుంది. ప్రతి పదానికి అర్థంతోపాటు కవుల ప్రయోగాలు ఇస్తారు. ద్రావిడ భాషలకు సంబంధించి తమిళ, కన్నడ, మలయాళంలో మహా నిఘంటువులు ఉన్నాయి. తెలుగులో అటువంటి ప్రయత్నం గతంలో జరిగినా అది ఫలప్రదం కాలేదు. విశాఖకు చెందిన పర వస్తు పద్యపీఠం తెలుగులో మహా నిఘంటువుకు శ్రీకారం చుట్టింది. రెండు లక్షల పదాలతో మహా నిఘంటువు తీసుకు రావాలని తొలుత అనుకున్నారు. ప్రస్తుతం రెండు లక్షలకు మించి పదాలు సేకరించారు. ఈ నేపథ్యంలో మూడు లక్షలతో మహా నిఘంటువు 2019 కల్లా అందుబాటులోకి తీసుకురా వాలని ప్రతిపాదించారు. కవులు, రచయతలు, భాషాభిమానులు అనేక మంది ఈ కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. నగరానికి చెందిన సూరపనేని విజయ కుమార్ ఇందుకు అవసరమైన ఆర్థిక సాయం చేస్తున్నారు. అందుకు మహా విజయ నిఘంటువుగా పేరుతో అందుబాటులోకి తీసుకురానున్నారు.



తెలుగు భాష పరిరక్షణే ధ్యేయం



తెలుగుభాష పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి. మాతృభాషలోనే మాట్లాడడంలో వున్నంత ఆనందం మరోచోట దొరకదు. ఈ క్రమంలోనే పర వస్తు పద్యపీఠం ఏర్పాటుచేశాం. తెలుగు పద్య ఉచిత శిక్షణాలయం నిర్వహి స్తున్నాం. పద్యం చెబితే పది రూపాయులు ఇచ్చే కార్యక్రమానికి ఆదరణ వుంది. ఆరు నుంచి ఎనిమిది తరగతుల పిల్లలకు ఉచితంగా వ్యాకరణంపై బోధన చేస్తున్నాం. మునిసిపల్ పాఠశాలల్లో పూర్తిగా ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడా నికి వ్యతిరేకించి తెలుగుదండు పేరిట నగరంలో తెలుగు భాష పరిరక్షణకు ఉద్యమం చేస్తున్నాం. అనేక మంది భాషాభిమానులు ఇందులో భాగస్వాములుగా వున్నారు. తె లుగులో మహా నిఘంటువు తీసుకువచ్చే ప్రయత్నం ప్రారంభించాం. ఇప్పటికి రెండు లక్షల పదాలు సేకరించాం. గతంలో వున్న తెలుగు నిఘంటువులలో ప్రాచీన కవుల రచనలపై మాత్రమే ప్రస్తావన వుంది. మహా నిఘంటువులో ప్రాచీన కవుల నుంచి ఆధునిక కవుల వరకు ప్రతి ఒక్కరి రచనలల్లో వుండే పదాలు, ప్రయోగాలు, వ్యుత్పత్తులు, నారా అర్థాలు, వ్యాకరణం వుంటుంది. 2019 నాటికి అందుబాటులోకి తెలుగులో మహా నిఘంటువు తీసుకువస్తున్నాం.

- పరవస్తు ఫణిశయన సూరి, వ్యవస్థాపక అధ్యక్షుడు, పరవస్తు పద్యపీఠం

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Who is the winner of World Food Prize for 2017?
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. Find the correct statement?
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. Who is the author of the book "I am HIV positive, so what"?
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. At present the number of Regional Rural Banks (RRBs) in India?
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. The first regional office of New Development Bank (NDB) was opened in..
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. Who is the Pakistan's new High Commissioner to India?
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. The Government of India's Disin vestment Target for 2017-18?
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. Which of the following countries is NOT a member of G7 group?
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. Match the following?

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. Which city will host the Summer Olympics in 2028?
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. Who is Hun Sen?
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. The new Chairman of Railway Board?
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. World's largest Gold consuming country?
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. Who resigns as MD & CEO of Infosys?
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. Who is the President of Argentina?
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. Which of the following statements is correct about Vice-President of India?
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. As per Census 2011 Final data, India's Literacy Rate?
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. The day which is celebrated as the Good Governance Day in India is...
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. Who is the new non-executive Chairman of Infosys?
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. Which of the following novel won the 2017 Man Booker International Prize?
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. Who is the new Chairman and Managing Director of Air India?
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. The 8th World Renewable Energy Technology Congress summit was held in..
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
   ఎ) లోహాలు బి) ఘన
   సి) వాయు డి) మిశ్రమ లోహాలు
2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
   ఎ) ఏక మితీయం బి) త్రిమిలీయం
   సి) ద్విమిలీయం డి) పైవేవీకావు
3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
   ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
   సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$
4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
   ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
   సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్
5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
   ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M
6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
   ఎ) 100 బి) 200 సి) 300 డి) 400
7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
   ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
8. రెండు అయస్కాంత బలరేఖలు--------
   ఎ) ఒక చోట కలుసుకోవాలి
   బి) ఒకదానినొకటి ఖండించుకోవు
   సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
   డి) లంబంగా ఉండాలి
9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
   ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
   సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత
10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
    ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$
11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
    ఎ) వికర్షణ బి) ప్రేరణ
    సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ
12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
    ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
    బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
    సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
    డి) పైవేవీకావు
13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
    ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
    సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ
14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
    ఎ) $B = (\mu_0 /4\pi)(2M/ d^3)$
    బి) $B = (\mu_0 /2\pi)(M/ d^3)$
    సి) $B = (\mu_0 /2\pi)(2M/ d^3)$
    డి) $B = (\mu_0 /4\pi)(M/ d^3)$
15. లోడ్ స్టోన్స్ అంటే?
    ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
    సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు
16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
    ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
    సి) నికెల్ డి) పాస్ఫర్ బ్రాంజ్
17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
    ఎ) నికెల్ బి) కోబాల్ట్
    సి) క్రోమియం డి) ఉక్కు
18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
    ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
    సి) హెమటైట్ డి) డోలమైట్



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
    ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
    సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}
20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
    ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
    సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం
21. I, V, H ల మధ్య సంబంధం?
    ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

    సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$
22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
    ఎ) అయస్కాంత ప్రేరణ
    బి) అయస్కాంత అభివాహం
    సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
    డి) అయస్కాంత అభివాహ సాంద్రత
23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
    ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
    సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత
24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
    ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
    బి) 10^{7} ఆంపియర్ - మీటర్
    సి) 1 ఆంపియర్ - మీటర్
    డి) $1/10^4$ ఆంపియర్ - మీటర్
25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
    ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
    బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
    సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
    డి) $F = m_1 m_2/r^2$
26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
    ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
    బి) భూ అయస్కాంత మూల రాశులు
    సి) భూ అయస్కాంత దిశా రాశులు
    డి) భూ అయస్కాంత ఉప రాశులు
27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
    ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
    ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
    సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ
29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
    ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
    సి) ఆంపియర్ / మీటర్ ^{2}
    డి) ఆంపియర్ - మీటర్ ^{2}
30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
    ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
    సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా
31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
    ఎ) అయస్కాంత ప్రేరణ
    బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
    సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు
32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
    ఎ) m/2l బి) m x 2l
    సి) 2l/m డి) 2m/l
33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
    ఎ) 1 బి) 3 సి) 2 డి) 4
34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
    ఎ) $M = 390\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
    బి) $M = 250\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
    సి) $M = 210\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
    డి) $M = 195\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
    ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
    సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర
36. 1 టెస్లా = -------గాస్
    ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^{4} డి) 10^{-4}
37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
    ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి
38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
    ఎ) అసమానంగా
    బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
    సి) సమానంగా డి) ఏదీకాదు
39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
    ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
    సి) ఉండవు డి) ఏదీకాదు
40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
    ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
    సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు
41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
    ఎ) అవపాతం బి) దిక్పాతం
    సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత
42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
    ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
    సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.
43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
    ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
    సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్
44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
    ఎ) నియాన్ బి) పాదరసం
    సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్
45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
    ఎ) బెంగళూరు బి) ముంబై
    సి) ఢిల్లీ డి) చెన్నై
46. ఫెర్రైట్స్ అంటే?
    ఎ) పారా అయస్కాంత పదార్థాలు
    బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
    సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి
2) బి	10) డి	18) ఎ
3) సి	11) ఎ	19) ఎ
4) సి	12) బి	20) బి
5) ఎ	13) సి	21) సి
6) బి	14) డి	22) బి
7) ఎ	15) సి	23) ఎ
8) బి	16) ఎ	24) సి

25) బి	34) డి	43) బి
26) బి	35) బి	44) సి
27) బి	36) సి	45) బి
28) ఎ	37) డి	46) బి
29) సి	38) సి	
30) బి	39) ఎ	
31) బి	40) ఎ	
32) బి	41) బి	
33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

కదంతొక్కిన విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్

కళాభారతి ఆడిటోరియం నుంచి ఈపీడీసీఎల్ కార్యాలయానికి ర్యాలీ





సభకు హాజరైన కార్మికులు, (ఇన్‌సెట్లో) మాట్లాడుతున్న కమిటీ చైర్మన్ కాశీ మధుబాబు

విశాఖపట్నం, ఆగస్టు 28: ఏళ్లతరబడి వేధిస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు కదంతొక్కారు. రాష్ట్రవ్యాప్తంగా జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్‌లలో విద్యుత్ సంస్థలలో గత ఇరవై ఏళ్లుగా పాతిక వేల మంది విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరందరికీ తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా సంస్థలో విలీనం చేసి, మూడో పార్టీ కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేసి రెగ్యులరైజ్ చేయాలని విద్యుత్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఐక్య కార్యాచరణ కమిటీ) రాష్ట్ర చైర్మన్ పి.కాశీమధుబాబు డిమాండ్ చేశారు. ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలోని ఐదు జిల్లాల కాంట్రాక్టు ఉద్యోగులు సుమారు 1,200 మందితో విశాఖలోని కళాభారతి ఆడిటోరియంలో భారీ సభను నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాశీ మధుబాబు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగులు అతి తక్కువ వేతనాలతో, ఉద్యోగ భద్రత లేకుండా అత్యంత ప్రమాదరక ప్రదేశాలలో పని చేస్తున్నారని, విధి నిర్వహణలో విద్యుదాఘాతానికి గురై మరణిస్తే ఆ కార్మిక కుటుంబం జీవనాధారాన్ని కోల్పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి... అధికారంలోకి వచ్చాక దీని గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణలో కాంట్రాక్ట్ కార్మికులను ఆ రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేసిందని, తమకు మాత్రం ఇప్పటికీ న్యాయం జరగలేదని వాపోయారు.

విద్యుత్ శాఖ రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు పోలాకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యుత్‌రంగ సంస్థల ద్వారా ప్రజల ఇళ్లల్లో నిరంతరం విద్యుత్ వెలుగులు నింపుతున్నా... కాంట్రాక్టు కార్మికుల ఇళ్లు మాత్రం చీకటిలోనే మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలన్నారు.

అనంతరం కార్మికులంతా కళాభారతి ఆడిటోరియం నుంచి ర్యాలీగా బయలుదేరి సత్యం జంక్షన్, గురుద్వార కూడలి మీదుగా సీతమ్మధారలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. తమ గోడును సంస్థ సీఎండీ దృష్టికి నేరుగా తీసుకువెళతామంటూ నాయకులు, కార్యకర్తలు కార్యాలయం వద్ద రోడ్డుపైనే బైఠాయించారు. ఈలోగా ఈపీడీసీఎల్ డైరెక్టర్లు శేషుకుమార్, టీవీఎస్ చంద్రశేఖర్ కార్మికుల వద్దకు వచ్చి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. దీంతో విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమిటీ నాయకులు వారికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు రాజేశ్వరరావు, పడాల రమణ, జె.కృష్ణమూర్తి, వామనమూర్తి, కె.జగదీశ్‌కుమార్, ఎ.వాసు, ఎన్.చంద్రశేర్, జి.ప్రవీణ్, ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థలాన్వేషణ

జిల్లా అధికారులతో సమీక్ష

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): విశాఖకు కేటాయించిన ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి కావాల్సిన స్థల సేకరణలో జాప్యం జరుగుతున్నందున ప్రత్యామ్నాయ స్థలాల కోసం క్రీడలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, వుడా వీసీ బసంత్‌కుమార్, జేసీ సృజనతో కలెక్టర్ చాంబర్‌లో సోమవారం చర్చించారు. ఆయన మాట్లాడుతూ గండిగుండంలో స్థల సేకరణ జాప్యం కానున్నందున ప్రత్యామ్నాయ స్థలం కోసం సన్నాహాలు చేయాలని కోరారు. ఇంటిగ్రేషన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి కావాల్సిన స్థల లభ్యతపై ఆనందపురం తహసీల్దార్ ఈశ్వరరావు వివరించారు. నగరం వెలుపల ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను గ్రామీణ మండల తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి గూగుల్ మ్యాప్‌లతో వివరించారు. నగరం వెలుపల స్థలాభావం ఉన్నందున ఇతర ప్రాంతాల్లో స్థలం కోసం అన్వేషించాలని ప్రధాన కార్యదర్శి ఎల్‌వీ సుబ్రహ్మణ్యం అన్నారు. సమావేశంలో క్రీడల అభివృద్ధి శాఖాధికారిణి జాన్ గెలియట్, వుడా ఎస్టేట్ అధికారి వసంతరాయుడు, వుడా చీఫ్ పర్సన్ ప్లానర్ భవనీశంకర్, ట్రైనీ కలెక్టర్ మిషానింగ్ తదితరులు హాజరయ్యారు.

రోడ్డు ప్రమాదం: ఒకరికి గాయాలు



గాయపడిన లోవరాజు

అనకాపల్లి టౌన్: స్థానిక మెయిన్‌రోడ్డులోని బాలకృష్ణ బస్‌స్టాప్‌వద్ద సోమవారం ఉదయం తృటిలో ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఒక యువకుడు గాయపడ్డాడు. కొట్నివీధికి చెందిన నూకరాజు అనే యువకుడు పొలంలో దుక్కిదున్నే ట్రాక్టర్ నడుపుకుంటూ సుంకరమెట్ల జంక్షన్‌వైపు వెళుతున్నాడు. బాలకృష్ణ బస్‌స్టాప్ వద్దకు వచ్చేసరికి బస్సుకోసం వేచిఉన్న రింగురోడ్డుకు చెందిన వెదురవాడ లోవరాజును ఢీ కొట్టి డివైడర్‌పై నుంచి కుడివైపుగల రోడ్డుపైకి దూసుకుపోయాడు. అదే సమయంలో పట్టణంలోకి వస్తున్న కారును ఢీ కొట్టాడు. కారు కొంతభాగం దెబ్బతిన్నప్పటికీ లోపలున్నవారికి ఎటువంటి ప్రమాదం జరగపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. గాయపడిన లోవరాజును స్థానికులు చికిత్స నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. గాయపడిన లోవరాజును ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ పరామర్శించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిని గాయపర్చిన వ్యక్తిపై కేసు నమోదు

అనకాపల్లి టౌన్, ఆగస్టు 28: ఒక యువకుడిని కర్రతో తలపైకొట్టి గాయపరచిన వ్యక్తిపై సోమవారం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ ఎస్‌ఐ వి.శ్రీనివాసరావు తెలిపారు. నర్సింగరావుపేటకు చెందిన ఎ.గంగాధర్ అనే వ్యక్తి జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయం ఎదురుగాఉన్న బేకరీవద్ద మెట్లపై అడ్డంగా కూర్చున్నాడన్నారు. అదే సమయంలో బేకరీకి వెళుతున్న అంజయ్యకాలనీకి చెందిన కిల్లంపూడి నాగేశ్వరరావు మెట్లపై అడ్డుగా కూర్చున్నావెందకు పక్కకు జరుగుఅని గంగాధర్‌ను ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగిందని ఎస్‌ఐ తెలిపారు. ఈ గొడవలో గంగాధర్ తలపై నాగేశ్వరరావు కర్రతో కొట్టడంతో గాయమైందన్నారు. క్షతగాత్రుడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అనకాపల్లి మార్కెట్ ధరలు

కూరగాయలు (కిలో)



ఉల్లిపాయలు	రూ.30
బంగాళదుంపలు	రూ.15
టొమేటో	రూ.50
వంకాయలు(తెల్లవి)	రూ.30
వంకాయలు(నల్లవి)	రూ.30
బీరకాయలు	రూ.30
బెండకాయలు	రూ.30
దొండకాయలు	రూ.30
క్యారెట్	రూ.45
క్యాబేజీ	రూ.25
బీన్స్	రూ.70
కొబ్బరి కాయ(చిన్నది)	రూ.10
కొబ్బరికాయ(పెద్దది)	రూ.15
బీట్‌రూట్	రూ.40
మిర్చి	రూ.50
చిక్కుడు	రూ.--
గోరుచిక్కుడు	రూ.30
బరబాటీ	రూ.40
అల్లం	రూ.60
చేమదుంపలు	రూ.30
దోసకాయ	రూ.30
కాకరకాయలు	రూ.40
ఆనపకాయ(చిన్నది)	రూ.15
ఆనపకాయ(పెద్దది)	రూ.20
అరటికాయలు (మూడు)	రూ.20


పప్పు దినుసులు (కిలో)

కందిపప్పు	రూ.65
పెసరపప్పు	రూ.65
మినపపప్పు	రూ.80
శనగ పప్పు	రూ.80
పంచదార	రూ.44
ఇడ్లీనూక	రూ.30
గోధుమ రవ్వ	రూ.34
చింతపండు	రూ.100
మైదా	రూ.28

నూనె ధరలు (లీటర్)

పామోలిన్	రూ.62
సన్‌ఫ్లవర్	రూ.82
వేరుశనగ	రూ.120
కొబ్బరి	రూ.120
డాల్డా (కిలో)	రూ.70

కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో	
విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	95.00
విత్ స్కిన్	134.00	160.00
స్కిన్ లెస్	156.00	170.00

బెల్లం ధరలు(రూ.లలో)

	కనిష్ఠ	గరిష్ఠ
మొదటి రకం	3700	3970
రెండో రకం	3150	4165
మూడో రకం	3015	3680

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపొడి ▶ ....
4. చపందార ▶ ....

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎల్లిన్ ప్రాంకే.



ఆమె పేరు రూత్ ఎల్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:

1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:

1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



ఆంధ్రజ్యోతి

16



విశాఖపట్నం

మంగళవారం 29 ఆగస్టు 2017


తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500 : అక్టోబరు 23 నుంచి డిసెంబరు 27 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబరు 23 నుంచి డిసెంబరు 27 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబరు 23 నుంచి డిసెంబరు 27 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: సెప్టెంబరు 6 నుంచి నవంబరు 30 వరకు ఉన్నాయి (మధ్యలో సెప్టెంబరు 19,23,27,28, 29,30, అక్టోబరు1,7,14 తప్ప)
ఆర్జిత సేవలు : అక్టోబరు 29వ తేదీ ఉన్నాయి.

- విశాఖపట్నం

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు,
ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... 08924-226965

ఆర్టీసీ సమాచారం



APSRTC

అనకాపల్లి ఎంక్వైరీ 77300 37027
నర్సీపట్నం ఎంక్వైరీ 94932 11969
పాడేరు ఎంక్వైరీ (డీఎం) 73829 06333

11 నుంచి ఇంటింటికీ తెలుగు దేశం

- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం
- ఎన్నికల్లో హామీలన్నీ దశలవారీగా పూర్తి
- కార్యకర్తలకు మంత్రి అయ్యన్న దిశానిర్దేశం

నర్సీపట్నం : రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని ఆర్అండ్‌బీ శాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పార్టీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా పూర్తి చేస్తున్నామన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో లేని సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తున్నామని, వీటన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. చంద్రన్న బీమా, విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ, తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్ వంటి పథకాలను అందరికీ తెలియజేయాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం, చెరువుల అభివృద్ధి వంటి కార్యక్రమాల వల్ల గ్రామీణ ప్రాంతాల వారికి కలిగే లాభాలను వివరించాలని సూచించారు. వచ్చే నెల 11 నుంచి చేపట్టబోయే ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో ఈ విషయాలను చెప్పాలన్నారు. పార్టీతో సంబంధం లేకుండా అర్హులైన వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని మంత్రి అయ్యన్న సూచించారు. పార్టీ విధి విధానాలు, అమలు చేస్తున్న పథకాల గురించి క్షుణ్ణంగా తెలుసుకునేందుకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని, వాటిలో పాల్గొంటే ప్రజాసేవ ఏవిధంగా చేయాలో తెలుస్తుందన్నారు. ప్రచారానికి కొత్త ఆలోచనలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 45 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని, నర్సీపట్నం నియోజకవర్గంలో 90 చెరువుల అభివృద్ధికి రూ.14 కోట్లు ఖర్చు చేశామని, 20 కోట్లతో 32 కి.మీ.కాలువలు లైనింగ్ పనులు చేపట్టామని, చెక్‌డ్యాంల నిర్మాణానికి రూ.10కోట్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. ఈ ఏడాది మరో రూ.35 కోట్లు మంజూరు చేయనున్నామని తెలిపారు. నియోజకవర్గంలో లక్షా 50వేల మందితో చంద్రన్న బీమా కట్టించామన్నారు. పదివేల జనాభా ఉన్న గ్రామాలకు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థకు ప్రతిపాదనలు పంపినట్టు చెప్పారు. ఈ నెలాఖరు నాటికి జన్మభూమి కమిటీలను మార్పు చేస్తున్నామన్నారు. అనంతరం కార్యకర్తలందరికీ స్వీట్లు పంచిపెట్టారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, టీడీపీ మండల అధ్యక్షులు, వివిధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీ శ్రేణుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

బుల్లితెరే గుర్తింపు తెచ్చింది

- సినీ రంగంలో ప్రత్యేక గుర్తింపు కరువు
- ఇప్పటి వరకు 65 మెగా సీరియళ్లలో నటన
- 'నాగులు తిరిగే కోన'తో పేరు ప్రఖ్యాతులు
- ప్రముఖ సినీ నటుడు డాక్టర్ కోట శంకరరావు



ఎస్.రాయవరం (నక్కపల్లి) : నాలుగు దశాబ్దాలుగా సినీ రంగంలో ఉన్నప్పటికీ తనకు ప్రత్యేక గుర్తింపు రాలేదని ప్రముఖ సినీ నటుడు డాక్టర్ కోట శంకరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు గ్రామంలో ఆదివారం రాత్రి 'మినిస్టర్' నాటక ప్రదర్శనకు విచ్చేసిన ఆయన సోమవారం విలేకరులతో తన మనసులోని భావాలను వ్యక్తీకరించారు. సినీ పరిశ్రమ వల్ల ఏరకమైన అభివృద్ధి తన విషయంలో జరగలేదని, రావాల్సిన గుర్తింపు కూడా లభించలేదని వాపోయారు. రంగస్థల నటుడిగా, బుల్లితెర కళాకారుడిగా ఆశించినదాని కంటే ఎక్కువ సంతృప్తి, గుర్తింపు వచ్చిందన్నారు. ఇప్పటి వరకు తాను 65 మెగా సీరియళ్లలో నటించానని చెప్పారు. సినీ పరిశ్రమలో మహానటులు ఎన్టీఆర్, ఏఎన్ఆర్‌లతో నటించడం మరువలేనిదన్నారు. ప్రధానంగా నాటక రంగంలో 'నాగులు తిరిగే కోన' నాటక ప్రదర్శన తనకు ఎనలేని పేరు ప్రఖ్యాతులను తీసుకొచ్చిందన్నారు. అత్యధిక ప్రదర్శనలు ఇచ్చిన నాటకాల్లో ఇదొకటిగా పేర్కొన్నారు. 40 ప్రదర్శనల్లో ఉత్తమ నటుడిగా అవార్డులు లభించాయన్నారు. రసరాజ్యం, హరహర మహాదేవ, మరో మొహంజదారో, మినిస్టర్ నాటకాలను దేశ, విదేశాల్లో ప్రదర్శించే భాగ్యం దక్కిందన్నారు.

నేటి చలన చిత్ర రంగంలో విపరీత ధోరణులు

నేటి కాలం చలన చిత్ర రంగంలో విపరీత ధోరణులు నెలకొన్నాయని పేర్కొన్నారు. ఒకప్పుడు కథకు ప్రాధాన్యత ఇస్తే, ఇప్పుడు కథానాయకుడ్ని బట్టి సినిమాలు నిర్మితమవుతున్నాయని చెప్పారు. ప్రేక్షకులు మెచ్చే సినిమాలు చాలా తక్కువగా వస్తున్నాయన్నారు.

'మీ కోసం'లో 208 అర్జీలు

- జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో రాక
- కలెక్టర్, జేసీలకు సమస్యలపై వినతి

విశాఖపట్నం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి వివిధ మండలాల నుంచి వచ్చిన 208 మంది తమ సమస్యలపై అర్జీలు సమర్పించారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జేసీ జి.సృజన, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గోవిందరాజులు, సత్తిబాబు మీకోసం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గృహాలు, రేషన్ కార్డులు, భూ వివాదాలు, పింఛన్లు మంజూరు కోరుతూ పలువురు దరఖాస్తులు అందజేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.

'డయల్ యువర్ కలెక్టర్'కు 13 కాల్స్

కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 13 మంది కాల్ చేసి సమస్యలు వివరించారు. నగరం నుంచి 13 ఫోన్ కాల్స్ రాగా, అందులో రెవెన్యూ శాఖకు సంబంధించిన 5, నగరపాలక సంస్థకు సంబంధించి 3, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు సంబంధించి 2, ఇతర శాఖలకు 3 ఫోన్ కాల్స్ వచ్చాయి. జేసీ సృజన, ప్రత్యేక ఉప కలెక్టర్ గోవిందరాజులు ఫోన్‌లో సమాధానాలు చెప్పారు. వి.మాడుగుల మండలం కృష్ణాపురం గ్రామం నుంచి అప్రోచ్‌రోడ్డు నిర్మించాలని కోరగా, పంచాయతీరాజ్ ఇంజినీర్లతో జేసీ మాట్లాడారు. రావికమతం మండలం పెద్దగట్టు పాలెం గ్రామ రహదారి మధ్యలో కల్వర్టు నిర్మించాలని కోరారు.



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్, జేసీ

జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక వాయిదా

మునగపాక : జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 బాలికల కబడ్డీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక ప్రక్రియ వాయిదా పడినట్టు నాగులాపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దొడ్డి కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఆవరణలో మంగళవారం ఈ ఎంపిక పోటీలు నిర్వహించాల్సి ఉండగా, వర్షం కారణంగా వాయిదా వేశారని పేర్కొన్నారు. మళ్లీ ఎప్పుడు నిర్వహించేంది తెలియజేస్తామని వివరించారు. క్రీడాకారులు ఈ విషయాన్ని గుర్తించాల్సిందిగా కోరారు.

డీసీసీబీకి రూ.1.4 కోట్ల లాభం

- ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు రెండేళ్ల పొడిగింపునకు సభ ఆమోదం
- పీఏసీఎస్‌ల ఆర్థిక బలోపేతానికి చర్యలు
- 47వ మహాజన సభలో బ్యాంకు చైర్మన్ సుకుమార్‌వర్మ

విశాఖపట్నం, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.4 కోట్ల లాభాలతో ఉందని చైర్మన్ సుకుమార్‌వర్మ వెల్లడించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 47వ మహాజన సభలో మాట్లాడారు. పాలక వర్గం బాధ్యతలు చేపట్టిన నాటినుంచి నేటి వరకు లాభాలతో బ్యాంకు నడవడం అనందంగా ఉందన్నారు. డీసీసీబీ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును మరో రెండు సంవత్సరాలు పొడిగించేందుకు సభ ఆమోదం పొందిందన్నారు. పీఏసీఎస్‌లు రుణ మంజూరుకే పరిమితం కాకుండా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మీ-సేవ కేంద్రాల ఏర్పాటు చేశామన్నారు. మరికొన్ని కేంద్రాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. సొంత భవనాలు లేని సహకార సంఘాలకు ఐసీడీపీ ద్వారా భవనాలు నిర్మించేందుకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. జిల్లాలో బ్యాంకు బ్రాంచిలలో ఆరు ఏటీఎం మిషన్లు ఏర్పాటు చేశామని, బ్రాంచిలలో ఏటీఎంల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు.



మహాజన సభలో మాట్లాడుతున్న చైర్మన్ సుకుమార్‌వర్మ

జిల్లాలో నూతన బ్రాంచిల ఏర్పాటుకు సన్నాహాలు

జిల్లాలో ఐదు నుంచి పది నూతన బ్రాంచిల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని చైర్మన్ సుకుమార్‌వర్మ వివరించారు. బ్యాంకు ద్వారా వర్తించే మెడిక్లెయిమ్ పాలసీల ద్వారా సహకార సంఘాల ఉద్యోగులకు, అధ్యక్షులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. అంతకుముందు సభలో ప్రవేశపెట్టిన జమాఖర్చులు, ఆడిట్ నివేదికకు సభ్యులంతా ఆమోదం తెలిపారు. ఈ మహాజన సభలో రాష్ట్ర సహకార యూనియన్ అధ్యక్షుడు డీవీ సూర్యనారాయణ, సీఈవో డీవీఎస్ వర్మ, డీసీఎంఎస్ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, బ్యాంకు డైరెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జియోట్యాగింగ్ సర్వే వేగవంతం చేయండి

కొయ్యూరు: పన్ను నిర్ధారణ కోసం ఇంటి కొలతలతో చేపడుతున్న జియోట్యాగింగ్ సర్వేను పూర్తిచేయాలని ఎంపీడీవో ఇమ్మానుయేలు సూచించారు. పంచాయతీ కార్యదర్శులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వే కోసం ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న యువతీ, యువకులను వినియోగించుకోవాలని, ఇందుకోసం ప్రతి ఇంటికి రూ.8 వంతున ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. అలాగే వ్యక్తిగత మరుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్‌డీ వరలక్ష్మి పాల్గొన్నారు.


చెరువును తలపిస్తున్న పాడేరు-జి.మాడుగుల రహదారి


చింతపల్లిలో హోరున పడుతున్న వాన


జి.మాడుగుల: కొత్తూరులో నీట మునిగిన పంట పొలాలు


సీలేరు: కొంగపాకల వద్ద తూరపై కొట్టుకుపోయిన గ్రావెల్

మన్యంలో కుంభవృష్టి

రెండు రోజులు ఎడతెరిపి లేని వర్షం
పొంగుతున్న గెడ్డలు... ప్రజల అగచాట్లు
వంతెనలు, రహదారులపై వరద ఉధృతి
వాహన రాకపోకలకు అంతరాయం

పాడేరు రూరల్: తుఫాన్ ప్రభావంతో మన్యంలో కుంభవృష్టిగా వాన కురిసింది. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు ఏకధాటిగా పడిన వర్షానికి జన జీవనం స్తంభించిపోయింది. వాగులు, గెడ్డలు పొంగి ప్రవహించాయి. వంతెనలు, రహదారులపై నీరు ఏరులై పారింది. పాడేరులోని రాయిగెడ్డ వద్ద మత్స్యగెడ్డ, పాల్‌మాన్‌సంక, వాకపల్లి, కోడిగుడ్డు, లింగాపుట్టు గ్రామాల వద్ద గెడ్డలు పొంగి ప్రవహించడంతో సుమారు 30 గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలిగింది. డి.గొందూరు గ్రామ సమీపంలో ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో ప్రైవేటు వాహనం బురదలో చిక్కుకుపోయింది. దీంతో రెండు గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. పట్టణంలోని పీఎంఆర్సీ రహదారిలో కాలువలు లేకపోవడంతో రోడ్డుపైనే నీరు పారింది. అలాగే ఆ రోడ్డులో నీరు నిల్వ ఉండిపోవడంతో చెరువును తలపిస్తున్నది. పాడేరు రహదారిలోని కలెక్టర్ బంగ్లా ఘాట్‌లో కొండ చరియలు విరిగి బండరాళ్లు రోడ్డుపైకి దొర్లాయి. లింగాపుట్టు గ్రామ సమీపంలో వంతెన కొట్టుకుపోవడంతో సుమారు ఎనిమిది గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పాడేరు-నక్కలపుట్టు గ్రామాల మధ్య ఉన్న గెంజిగెడ్డ, కందమామిడి సమీపంలోని రాళ్ల గెడ్డ, మినుములూరు, కోడిగుడ్డు గ్రామాల మధ్య ఉన్న చిలకగెడ్డ ఉధృతంగా పొంగి ప్రవహిస్తున్నాయి.

చింతపల్లిలో...

చింతపల్లి: మండలంలో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ కుండపోత వర్షం కురిసింది. ఎడతెరిపివ్వకుండగా వర్షం కురియడంతో ప్రధాన రహదారులన్నీ చెరువులు, వాగులను తలపించాయి. రహదారులపై వర్షపు నీరు వాహనాలను సైతం పక్కకునెట్టేస్తూ ఉధృతంగా ప్రవహించింది. అలాగే లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరువులు వర్షపు నీటితో నిండుకున్నాయి.

గూడెంకొత్తవీధిలో...

గూడెంకొత్తవీధి: మండలంలో పలు చోట్ల భారీ వాన పడింది. దీంతో మారుమూల ప్రాంతాల్లో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఆర్వీ నగర్ వారపు సంతకు అంతరాయం ఏర్పడింది. మారుమూల ప్రాంతాల గిరిజనులు సంతకు సరుకులను తీసుకు వచ్చినా, గెడ్డలు ఉధృతంగా ప్రవహించడంతో కొనుగోలు చేయడానికి జనాలు కనిపించలేదు. అలాగే రోజువారీ కూలీలకు ఉపాధి లేక ఇళ్లకే పరిమితమయ్యారు.

జి.మాడుగులలో...

జి.మాడుగుల: మండలంలో రెండు రోజులుగా భారీ వర్షం కురుస్తున్నది. దీంతో సుమారు ఏడు పంచాయతీల్లోని 130 గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే పంట పొలాలన్నీ వర్షపు నీటితో నిండిపోయాయి. పల్లపు ప్రాంతాల్లో పంట నీట మునిగింది. అలాగే జి.మాడుగుల ప్రధాన రహదారి కోతకు గురైంది. కల్వర్టులు కొట్టుకుపోయాయి. దీంతో వాహన రాకపోకలతో పాటు కాలినడక ప్రయాణం సైతం కష్టమైంది. గెడ్డలు ఉధృతంగా ప్రవహించడంతో ఎగువ పచ్చపల్లి గ్రామానికి చెందిన ఓ గిరిజనుడు నీట మునిగి మృతి చెందాడు.


కొయ్యూరు కురుస్తున్న వర్షం

కొయ్యూరులో...

కొయ్యూరు: మండలంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు భారీ వర్షం కురిసింది. దీంతో కొండ వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. చెరువులు, రిజర్వాయర్లలో పుష్కలంగా వరద నీరు చేరింది. నీటి ప్రవాహానికి పంట పొలాలు నిండిపోయాయి. వంతెనలు, రహదారులపై నీరు ఏరులై ప్రవహించింది. దీంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. అలాగే పలు గ్రామాల్లో జన జీవనం స్తంభించిపోయింది. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులను తహసీల్దార్, ఎంపీడీవో అప్రమత్తం చేశారు.

సీలేరులో...

సీలేరు: ధారకొండలో ఆదివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడింది. దీంతో అగ్రహారం, కొంగపాకల వద్ద వంతెనలపై నుంచి నీరు ఉధృతంగా ప్రవహించింది. అగ్రహారం, పెద్ద అగ్రహారం, రాంపూర్, హరిపురం, జీనేరుడుపల్లి, కుమ్మరాపల్లి గ్రామాలతో పాటు పలు గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే కొంగపాకల వద్ద కూడా వంతెనపై నుంచి నీరు ప్రవహించడంతో తూరలపై ఉన్న గ్రావెల్ కొట్టుకుపోయింది. ఫలితంగా ఈ మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఈ మార్గంలో సుమారు 50కి పైగా గిరిజన గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. అలాగే సీలేరులో ఆదివారం రాత్రి నుంచి ఏకధాటిగా వర్షం కురవడంతో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. రోజువారీ కూలీలకు పనులకు వర్షం అడ్డంకిగా మారింది. సోమవారం భారీ వర్షంతో పిడుగు పడడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

జి.మాడుగుల: మండలంలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్రీను సూచించారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ, ఈ వర్షాల వల్ల గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయన్నారు. గిరిజనులు అత్యవసర పరిస్థితుల్లో తప్ప గెడ్డలు దాటే ప్రయత్నం చేయకూడదని ఆయన స్పష్టం చేశారు. మారుమూల ప్రాంతాల్లో కొండల నుంచి నీటి ప్రమాదం అధికంగా ఉందని, వరద ఉధృతి తగ్గేవరకూ రాకపోకలు సాగించవద్దని ఆయన సూచించారు.

ఘనంగా వినాయక విగ్రహాల నిమజ్జనం

చింతపల్లి/సీలేరు: వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు సోమవారం ఘనంగా జరిగాయి. చింతపల్లి సబ్ జైలు వద్ద వర్తక సంఘం ఏర్పాటు చేసిన విగ్రహాన్ని భారీ ఊరేగింపు నడుమ చౌడుపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. అలాగే సీలేరు పోలీసు స్టేషన్ ఆవరణలో సీఆర్‌పీఎఫ్ పోలీసులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని పుర వీధుల్లో ఊరేగించి గుంటవాడ రిజర్వాయర్‌లో నిమజ్జనం చేశారు.

ఏజెన్సీలో అరుదైన ఉద్యాన పంటల సాగు

ఐటీడీఏ ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకరరావు

చింతపల్లి: ఏజెన్సీలో అరుదైన విదేశీ ఉద్యాన పంటల సాగుకు ప్రణాళిక సిద్ధం చేశామని ఐటీడీఏ ఉద్యానవన శాఖ అధికారి ప్రభాకరరావు తెలిపారు. యువజన శిక్షణ కేంద్రంలో సోమవారం నూతన ఉద్యాన పంటల సాగుకు ఎంపిక చేసిన వంద మంది రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రాకార్ పథకం ద్వారా గిరిజన రైతులకు వాణిజ్యపరమైన ఉద్యాన పంటలను ఈ ఏడాది పరిచయం చేస్తామన్నారు. ఒక్కో రైతుకు వంద డ్రాగన్‌ఫ్రూట్, 25 లిచి, 25 అవకాడో, 25 ఆల్‌మండ, 25 పీయర్, రెండు వేల పైనాపిల్, స్ట్రాబెర్రీలు మొక్కలకు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ శతశాతం రాయితీపై అందిస్తున్నామన్నారు. ఎకర విస్తీర్ణంలో అన్ని రకాల ఉద్యాన పంటలను సాగు చేసుకుంటూ రైతులు ఏడాది పొడవునా ఆదాయం సాధించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. నూతన ఉద్యాన పంటల సాగు చేసేందుకు ఎంపికైన రైతులు భూమి సిద్ధం చేసుకునే పద్ధతులను వివరిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ ప్రసాదరావు, ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ శివకుమార్, డాక్టర్ ప్రదీప్, పాడేరు హెచ్‌వో క్రాంతి, ఎంపీహెచ్‌ఈవోలు పాల్గొన్నారు.


రైతులకు పంటల సాగు విధానం వివరిస్తున్న శాస్త్రవేత్త

5లోగా డిగ్రీ ప్రవేశాలు పొందాలి

పాడేరు రూరల్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ అధ్యయన కేంద్రం(128)లో ప్రథమ సంవత్సర డిగ్రీ (బీఏ, బీకామ్, బీఎస్సీ) కోర్సులలో వచ్చే నెల 5వ తేదీలోగా ప్రవేశాలు పొందాలని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.అప్పారావు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందేందుకు ఇంటర్, ఓపెన్ ఇంటర్, ఐటీఐ, డిప్లొమా ఉత్తీర్ణులైన విద్యార్థులు మాత్రమే ఇందుకు అర్హులుగా పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో ప్రవేశాలు కల్పిస్తున్నట్టు అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ ఎ.మురళీధరరావు తెలిపారు. అలాగే ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థులు అపరాధ రుసుం లేకుండా వచ్చే నెల 5వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ట్యూషన్ ఫీజులు చెల్లించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9490458695, 7382929728, 9494372020 నంబర్లను సంప్రదించాలని కోరారు.

సీలేరులో నిలిచిన బీఎస్ఎన్ఎల్ సేవలు

సీలేరు: సీలేరులో ఆదివారం మధ్యాహ్నం నుంచి బీఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోయాయి. సెల్‌ఫోన్లు, ల్యాండ్‌లైన్, ఇంటర్నెట్ పని చేయడం లేదు. దీంతో సీలేరు నుంచి ఇతర ప్రాంతాల ప్రజలకు మధ్య సమాచారం స్తంభించిపోయింది. ఇంటర్నెట్ నిలిచిపోవడంతో మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు తమ పిల్లలకు ఆన్‌లైన్‌లో కుల, ఆదాయ ధ్రువపత్రాలు నమోదు కాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆదివారం మధ్యాహ్నం మూగబోయిన బీఎస్ఎన్ఎల్ సేవలు సోమవారం ఉదయం వరకు అందుబాటులోకి రాకపోవడంతో ఈ ప్రాంత వినియోగదార్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

స్తంభించిన యూబీఐ నెట్‌వర్క్

సీలేరులో సోమవారం ఉదయం పడిన పిడుగుపాటుకు యూనియన్ బ్యాంకు నెట్‌వర్క్ స్తంభించింది. దీంతో బ్యాంకులో లావాదేవీలు నిలిచిపోయాయి. మూడు రోజుల వరుస సెలవులు రావడంతో ఖాతాదారులు సోమవారం బ్యాంకుకు అధికంగా వచ్చారు. నెట్‌వర్క్ పని చేయకపోవడంతో వారంతా నిరాశతో వెనుదిరిగారు.

మాడుగుల ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-224233
ఎంపీడీఓ	9000 01928
తహసీల్దార్	88977 01286

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	అర్జున్ రెడ్డి
శ్రీసాయిలక్ష్మి	నేనే రాజు.. నేనే మంత్రి
సాయిలక్ష్మి(ఏసీ)	లై
పూర్ణ	వివేకం

కుండపోత

- చెరువులను తలపిస్తున్న నారుమడులు..నీట మునిగిన పొలాలు
- పంట పొలాల్లోంచి రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపునీరు
- ఉధృతంగా ప్రవహిస్తున్న పెద్దేరు, తాచేరు ఏటి, గెడ్డ ప్రవాహాలు


మాడుగుల: వరదనీటితో తాచేరు గెడ్డ

మాడుగుల రూరల్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో మండలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షపునీటితో వరి నారుమడులు, పంటపొలాలు ముంపునకు గురవుతున్నాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ జూలై నెలలో పూర్తి స్థాయిలో వర్షాలు కురవలేదు. దీంతో కొంతమేర మాత్రమే దమ్ములు చేసి వరినాట్లు వేశారు. ఆ తరువాత అడపాదడపా కురిసిన వర్షాలతో పాటు వారం రోజులుగా మోస్తరు వర్షాలు కురవడంతో వరినాట్లు రైతులు వేశారు. రెండు రోజులుగా మండలంలో భారీ వర్షం కురిసింది. దీంతో పంటకాలువలు, ఏటిగెడ్డ ప్రవాహాలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పంటకాలువలకు,ఏటిప్రవాహాలకు సమీపంలో దిగువ ఉన్న పంటపొలాల్లోకి వర్షపునీరు చేరి ముంపునకు గురయ్యాయి. కింతలి, జేడీపేట, వమ్మలి గ్రామాల్లో పంట కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. వర్షపునీరు కూడా తోడవ్వడంతో ప్రవాహం మరింత జోరందుకుని వరినారుమడులు, పంటపొలాల్లో నీటితో నిండిపోతున్నాయి. దీంతో నారుమడులు సైతం చెరువులను తలపిస్తున్నాయి.

కొత్తగా వచ్చి చేరిన వరదనీటితో పెద్దేరు, తాచేరు ఏటిగెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఇటీవల వరకు స్వల్ప నీటి నిల్వలతో ఉసూరుమంటూ కనిపించిన ఏటిగెడ్డలకు వరదనీరు పోటెత్తడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాలు కురవడంతో పెద్దేరు జలాశయంలో నీటినిల్వలు పెరిగి గరిష్ట మట్టానికి చేరుకున్నాయి. దీంతో శనివారం రాత్రి 500 క్యూసెక్కుల నీటిని జలాశయం అధికారులు విడిచిపెట్టారు. దీంతో పెద్దేరు జలాశయం నుంచి విడిచిపెట్టిన నీటితో పాటు వర్షపునీటితో పెద్దేరు ఏటిప్రవాహం వేగం పుంజుకుంది. దీంతో జమ్మాదేవిపేటగెడ్డ ఆవలి గ్రామాలైన ఎల్. గవరవరం, ఓంద్రువీధి, పలు గిరిజన గ్రామాల వారికి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గెడ్డ ఉధృతి తగ్గితే ఈత వచ్చిన వారు మాత్రమే సాహసించి రాకపోకలు చేస్తున్నారు. ఇదిలావుండగా కొత్త నీరు లేక ఎండిపోయినట్టుగా కనిపించే తాచేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. మాడుగుల నుంచి సాగరం వెళ్లే మార్గంలో ఏటిప్రవాహంపై వంతెన లేకపోవడంతో గెడ్డలి ఆవలి ఉన్న మాడుగుల రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నీరు తగ్గితేనే తప్ప నీటిలో దిగి వెళ్లే పరిస్థితులు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


మాడుగుల: పొలాల్లోంచి రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు


మాడుగుల: వర్షపు నీటితో నిండిన వరినారుమడులు


చీడికాడ మండలం
రామ్మూర్తిపేటలో ముంపునకు గురైన వరిపొలాలు

చీడికాడలో భారీ వర్షం

చీడికాడ:మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో వరి పొలాలు నీటి ముంపునకు గురికాగా, నాట్లు పడని మెట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం ఎనిమిది గంటలకు 40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని తహసీల్దార్ భాగ్యవతి తెలిపారు.

పొంగి ప్రవహిస్తున్న గెడ్డలు

కె.కోటపాడు: అల్పపీడనం ప్రభావంతో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గెడ్డలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. భారీ వర్షాలకు చెరువుల్లోకి, వరి పొలాల్లో భారీగా వరద నీరు చేరింది. వర్షానికి మండలంలోని గొండుపాలెం పెద్దగెడ్డ, చౌడువాడ చిట్టిగెడ్డ, కొరువాడలో కందిగెడ్డ, సింగందొరపాలెంలో గెడ్డ, కింతాడ శివారు గంగాభవాణీపాలెంలో ఎర్రిగెడ్డ, గొల్లలపాలెం, వారాడ, పొడుగుపాలెంలో ఎర్రిగెడ్డ, వి.సంతపాలెం గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కె.కోటపాడు, గుల్లేపల్లి, పొడుగుపాలెం, ఎ.కోడూరు, మేడిచర్ల, తదితర గ్రామాల్లో చెరువుల్లో భారీగా వరద నీరు చేరింది. వర్షం వరి పంటకు మేలు చేస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు రైతులు వ్యవసాయ పనులను ముమ్మరం చేశారు. మెట్ట ప్రాంతాల్లో వరి ఉభాలు చేస్తున్నారు.


కోటపాడు పెద్ద చెరువులో చేరిన వర్షపు నీరు

చీడికాడ మండలానికి 16 రైతు రథాలు

ఓసీ, బీసీలకు 12, ఎస్సీ రైతులకు నాలుగు కేటాయింపు

వ్యవసాయ అధికారి శ్యాంప్రసాద్



చీడికాడ: మండలానికి 16 రైతు రథాలు మంజూరు అయ్యాయని వ్యవసాయ అధికారి శ్యాంప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వీటిలో 12 ఓసీ, బీసీలకు కేటాయించగా, నాలుగు ఎస్సీ రైతులకు కేటాయించారన్నారు.ఫోర్‌వీల్ డ్రైసెట్‌లకు రూ.2లక్షలు, టూవీల్ డ్రైసెట్‌లకు రూ.1.50లక్షల సబ్సిడీ ఉంటుందన్నారు. ప్రధానంగా ప్రతీ రైతుకు రెండు ఎకరాలు పైబడి పొలాలు ఉండాలన్నారు. గతంలో ఏవిధమైన ట్రాక్టర్‌పై సబ్సిడీ పొంది వుండరాదన్నారు. లబ్ధిదారుడు పేరున ట్రాక్టర్ పొంది వుండరాదన్నారు. ఇలా అర్హులైన రైతులు రైతుపట్టాదార్ పాసుపుస్తకం జెరాక్స్, ఆధార్, బ్యాంకు జెరాక్స్‌లతో పాటు మూడు పాస్‌ఫొటోలతో దరఖాస్తుతో వ్యవసాయ అధికారిని సంప్రదించాలన్నారు. వాటిని పరిశీలించి మీసేవా కేంద్రంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలన్నారు. దీనికిగాను వెయ్యి రూపాయలు ఫీజు చెల్లించాలన్నారు. ఎస్సీ కులానికి చెందిన రైతులపై అర్హతలతో పాటు తహసీల్దార్‌తో ధ్రువపర్చిన కులం సర్టిఫికెట్ సమర్పించాలన్నారు. ఇతర వివరాల కోసం 8886614065 నంబర్‌కు సంప్రదించాలని ఏవో కోరారు.



ర్యాలీ చేస్తున్న సీపీఎం నాయకులు

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డి.వెంకన్న

మాడుగుల: ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డి.వెంకన్న పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో హామీలు గుప్పించి వాటిపై దృష్టిసారించకపోవడం దారుణమని అన్నారు. ప్రజల మన్ననలు పొందే విధంగా అధికారపార్టీ ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేర్చాలని కోరారు. ఆగస్టు 15నుంచి 30వ తేదీ వరకూ చేపట్టే ఆందోళనలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భవానీ, కేవీపీఎస్ జిల్లా నాయకులు కె.అప్పారావు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు దక్కడం కష్టం

కె.కోటపాడు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు దక్కడం కష్టమని టీడీపీ మండల అధ్యక్షుడు కొరుపోలు జయరామ్, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు జూరెడ్డి రాము జోస్యం పలికారు. నంద్యాలలో తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కోటపాడులో కార్యకర్తలు మిఠాయిలను పంచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో వైసీపీ కనుమరుగైపోతుందన్నారు. వైసీపీ అధినేత జగన్ 15రోజులు నంద్యాలలో ప్రచారం చేపట్టినప్పటికీ ప్రజలు విశ్వసించలేదన్నారు. జగన్ చెప్పే మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. జగన్, వైసీపీ ఎమ్మెల్యే రోజా చేసిన వ్యాఖ్యలకు ప్రజలు ఓటు ద్వారా సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. భవిష్యత్తు ఎన్నికల్లో కూడా వైసీపీకి డిపాజిట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని జోస్యం పలికారు. సినీ నటుడు చిరంజీవి మాదిరిగా జగన్ పార్టీని ఎత్తేయడం మంచిదన్నారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా తెలుగుదేశంపార్టీ భారీ విజయం సాధిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు వైస్ ఎంపీపీ బండారు మంగపతి, చీపురుపల్లి రామారావు, బోళెం అక్కన్నపాత్రుడు (బుల్లిదొర), బండారు నర్సింహనాయుడు, బొడ్డు అక్కునాయుడు, బొడ్డు తాతయ్యబాబు, రొంగలి అప్పలనాయుడు, శ్రీను, తదితరులు, పాల్గొన్నారు.


కోటపాడులో మిఠాయిలను పంచుతున్న నాయకులు

టీడీపీ మండల నాయకులు

నంద్యాల ఉప ఎన్నిక విజయంపై హర్షం

నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడం పట్ల కోటపాడు సర్పంచ్ దోకల లక్ష్మినర్సింహమూర్తి, వార్డు సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు యింజరపు బ్రహ్మాజీ ఆధ్వర్యంలో మూడు రోడ్ల జంక్షన్‌లో బాణసంచా కాల్చి, మిఠాయిలను పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో టీడీపీ గ్రామ నాయకులు గాలి కోటేశ్వరరావు, పైల గోపీ, గండిబోయిన అప్పారావు, సమ్మింగ సహదేవుడు, నంబారు అప్పారావు,పాల్గొన్నారు.

వడ్డాదిలో ఘనంగా అన్న సమారాధన

బుచ్చెయ్యపేట : వడ్డాది జంక్షన్‌లో వర్తక సంఘం ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో భాగంగా సోమవారం అన్న సమారాధన గావించారు. ఎస్‌ఐ కృష్ణారావు ప్రారంభించారు. అన్ని దానాల్లో కంటే అన్నదానం గొప్పదని అన్నారు. వడ్డాది, బంగారుమెట్ట, వీరవల్లి అగ్రహారం, పోతనపూడి అగ్రహారం, ముకుందపురం గ్రామాలకు చెందిన 3వేల మంది భోజనాలు చేశారు.

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	అర్జున్ రెడ్డి
శ్రీసాయిలక్ష్మి	నేనే రాజు.. నేనే మంత్రి
సాయిలక్ష్మి(ఏసీ)	లై
పూర్ణ	వివేకం



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మేడివాడ రైతులు

పందుల బారినుంచి పంటలను రక్షించాలి

తహసీల్దార్‌కు మేడివాడ రైతుల వినతి

రావికమతం: పందుల బారినుంచి పంట పొలాలను కాపాడాలని కోరుతూ మండలంలోని మేడివాడ గ్రామానికి చెందిన రైతులు తహసీల్దార్ సిద్ధయ్యకు, పంచాయతీ సర్పంచ్ అరిశంకల రామారావుకు సోమవారం విడివిడిగా వినతిపత్రాలు అందజేశారు. ఈ గ్రామంలో పెంపుడుపందులు వందల సంఖ్యలో ఉండటంతో గ్రామానికి ఆనుకుని ఉన్న చెరకు, వరి పొలాలను నాశనం చేస్తున్నాయని గొర్లె శ్రీహరి, అప్పలనాయుడు, వెంకటరమణ తదితరులు తహసీల్దార్‌కు తెలిపారు. పశువుల పాకలను ధ్వంసం చేస్తున్నాయన్నారు. పెంపకందారులకు ఎన్ని దఫాలు చెప్పినా స్పందించలేదు సరికదా దురుసుగా మాట్లాడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

దీనిపై స్పందించిన తహసీల్దార్ వీఆర్వో, పంచాయతీ కార్యదర్శులకు పందుల పెంపకందారులతో సమావేశం నిర్వహించి పందులను అదుపులో ఉంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పందులను విచ్చలవిడిగా విడిచిపెట్టరాదని దండోరా వేయించాల్సిందిగా ఆదేశించారు.

నేడు కంటి ఆరోగ్యం, నేత్రదానంపై అవగాహన సదస్సు

చోడవరం టౌన్: నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం కంటి ఆరోగ్యం, నేత్రదానంపై స్థానిక బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు నేత్ర వైద్య సహాయకుడు సీహెచ్.ఈశ్వరరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో నేత్రదానం కంటి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సెల్‌ఫోన్‌లు, టీవీలు తదితర ఎలక్ట్రానిక్ పరికరాల వాడకం వల్ల కంటికి జరిగే నష్టాలు తదితర అంశాలపై విద్యార్థినులకు వివరిస్తామని పేర్కొన్నారు.

చిత్రలేఖన పోటీలో విశ్రాంత ఉపాధ్యాయుని ప్రతిభ



విశ్రాంత ఉపాధ్యాయుడు సత్యనారాయణను సత్కరిస్తున్న భగీరథ ఫౌండేషన్ ప్రతినిధులు

చోడవరం టౌన్: తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి త్యాగరాజు నారాయణదాస్ సేవా సమితిలో ఈ నెల 26, 27 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో చోడవరం చిత్రకళానిలయం వ్యవస్థాపక కార్యదర్శి, విశ్రాంత ఉపాధ్యాయుడు బి.సూర్యనారాయణ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. దీనికిగాను భగీరథ ఆర్ట్స్ ఫౌండేషన్ వారు రూ.వెయ్యి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను ప్రేమసమాజం రాజు, ఆర్క్ ప్రసాద్, దేముడు అల్లు తాతంనాయుడు, సత్యనారాయణ తదితరులు అభినందించారు.

కాపు కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు

చోడవరం: కాపు కార్పొరేషన్ చైర్మన్ చెలమశెట్టి రామానుజయ్య సోమవారం విశాఖపట్నం వచ్చిన సందర్భంగా ఆయనను చోడవరం కాపు సంఘం అధ్యక్షుడు సాలాపు నరసింహమూర్తి కలిసి అభినందించారు. రామానుజయ్యను కలిసిన వారిలో రూరల్ అధ్యక్షుడు సీతా వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి సాలాపు మోహన్‌రావు, నగర ఉపాధ్యక్షుడు గల్ల రాజు, బుచ్చెయ్యపేట కార్యదర్శి ఊట శ్రీనివాసరావు, రోలుగుంట అధ్యక్షుడు బంటు రమణ, ప్రధాన కార్యదర్శి సుంకర కృష్ణారావు తదితరులున్నారు.

నంద్యాలలో టీడీపీ విజయంపై హర్షం

రావికమతం: ముఖ్యమంత్రి చంద్రబాబు గడచిన మూడేళ్లుగా రేయింబవళ్లు పడుతున్న కష్టాన్ని, అభివృద్ధిని నంద్యాల ప్రజలు గుర్తించారని ఎంపీపీ దంగేటి రామకృష్ణ వ్యాఖ్యానించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని పురస్కరించుకుని విజయోత్సవం నిర్వహించారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామకృష్ణ మాట్లాడుతూ ఈ గెలుపు 2019లో జరిగే ఎన్నికల్లో టీడీపీ విజయానికి మలుపని వ్యాఖ్యానించారు. అంతకు ముందు మండలంలోని కొత్తకోటలో కూడా ఎంపీపీ ఆధ్వర్యంలో స్వీట్లు పంచి బాణసంచా కాల్చారు. కొత్తకోట సర్పంచ్ కోట నీలవేణి ఆధ్వర్యంలో కూడా స్వీట్లు పంపిణీ చేశారు. టి.అర్జాపురంలో ఎంపీటీసీ సభ్యురాలు రాజాన శ్రీవాణి, టీడీపీ మండల అధ్యక్షుడు రాజాన కొండనాయుడు ఆధ్వర్యంలో విజయోత్సవాలు జరిగాయి. చినపాచిలలో ఉపసర్పంచ్ కోమటి శంకరరావు ఆధ్వర్యంలో నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ గెంజి సూర్యనారాయణ, నాయకులు గెంజి వెంకటరమణ, గెంజి మోదినాయుడు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉగ్గిన నర్సయ్యనాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

రోలుగుంటలో....

రోలుగుంట : నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి ఘన విజయంపై టీడీపీ మండల నాయకులు గండి సింహాద్రి, గుములూరు చంద్రమౌళి, మడ్డు రమణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. 2019 ఎన్నికలకు ఈ విజయం రిఫరెండం అన్నారు.



రావికమతం : కార్యకర్తలకు మిఠాయిలు తినిపిస్తున్న ఎంపీపీ రామకృష్ణ

చోడవరంలో....

చోడవరం టౌన్: నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయంపై చోడవరంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం స్థానిక నాయకులు సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు బొడ్డేడ నాగగంగాధర్, వైస్ ఎంపీపీ భూతనాథు నానికుమార్, దొమ్మేసి గిరి తదితరులు ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం మిఠాయిలు పంచారు. గాంధ్రీగామ పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకుడు డీకే.శ్రీను, దామునాపల్లి, మైచర్లపాలెం సర్పంచ్‌లు పాతాళం శ్రీను, బూరె కనకనరసింహం, ముడుసు గోవింద, మాదిరెడ్డి జోగినాయుడు, సకలా సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో....

బుచ్చెయ్యపేట : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుపై మండలానికి చెందిన టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. బుచ్చెయ్యపేట, బంగారుమెట్ట, కోమళ్లపూడి, పెదపూడి, రాజాం, తురకలపూడి గ్రామాల్లో బాణసంచా కాల్చి అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు. దొంకిన అప్పలనాయుడు, గేదెల సత్యనారాయణ, దాడి సూర్యనాగేశ్వరరావు, ఎంవీవీ సత్యనారాయణ, గోకివాడ కోటేశ్వరరావు, గొలగాని రాజారావు, సాయం శేషు, దొండా శ్రీను, అదత్రావు వరహాలుబాబు, సాయిం సత్యనారాయణ, వజ్రపు శ్రీను, నాగులాపల్లి సత్యనారాయణ, మరిసా సతీష్, తదితరులు పాల్గొన్నారు.



చోడవరం టీడీపీ కార్యాలయంలో....



బుచ్చెయ్యపేట మండలం బంగారుమెట్టలో...

శరవేగంగా ఇళ్లకు జియో ట్యాగింగ్ : ఎంపీడీవో

రోలుగుంట : మండలంలో ఇళ్లకు శరవేగంగా జియో ట్యాగింగ్ జరుగుతోందని ఎంపీడీవో కె.శచీదేవి తెలిపారు. ఇప్పటి వరకు జేపీ అగ్రహారం, కొంతలం, జానకిరాంపురం గ్రామాల్లో ఇళ్లకు జియో ట్యాగింగ్ పూర్తయిందన్నారు మిగిలిన గ్రామాల్లో కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. ఈ విధానం పూర్తయిన తర్వాత ఆన్‌లైన్ ద్వారానే ఇంటి పన్నుల వసూలు జరుగుతుందన్నారు.

రైతురథం పథకానికి 33 దరఖాస్తులు : ఏవో

రోలుగుంట : రైతురథం పథకానికి ఇప్పటి వరకూ 33 దరఖాస్తులందాయని మండల వ్యవసాయాధికారి పి.విజేత తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. గడువు పూర్తయిన తర్వాత వచ్చిన దరఖాస్తులను జిల్లా కార్యాలయానికి పంపిస్తామని, అక్కడ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో అర్హులను ఎంపిక చేస్తామన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలోనే ప్రజాసాధికారిత సర్వే

రావికమతం: ప్రజాసాధికారిత సర్వేలో నమోదు కానివారి కోసం తహసీల్దార్ కార్యాలయంలోనే నమోదు కేంద్రం ఏర్పాటు చేశామని తహసీల్దార్ ఎస్.సిద్ధయ్య తెలిపారు. మండలంలో ఇంటింటి సర్వే ద్వారా సర్వే నిర్వహించిన సమయంలో ఇళ్లవద్ద లేనివారు, వలసలు వెళ్లినవారి నమోదు కోసం తమ కార్యాలయంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 30 వరకూ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఇంతకు ముందు నమోదు కాని వారు ఆధార్‌కార్డు తీసుకుని వచ్చి నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

గుడ్డిపలో ఆక్రమణలను తొలగించిన యువకులు

రావికమతం: మండలంలో గుడ్డిప గ్రామ యువకులు ఆ గ్రామ అభివృద్ధి కోసం నడుంబిగించారు. ఈ మేరకు గ్రామానికి వీధిపేర్లును మార్పుచేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గ్రామంలో సమస్యలను పరిష్కారంపై సోమవారం నుంచి దృష్టి సారించారు. ఈ మేరకు గ్రామం మధ్యలో ఉన్న ఆర్ఈసీ ప్రధాన రోడ్డు మరమ్మతులు, గోతులు పూడ్చడంతోపాటు, రోడ్డుపై ఏర్పడిన బురదను తొలగించడం, రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. గ్రామంలోని సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని యువకులు తెలిపారు.



ఆక్రమణలను తొలగిస్తున్న యువకులు

ఎంపీడీవోల ఫోన్ నంబర్లు

నర్సీపట్నం	9849900151
గొలుగొండ	9000013921
నాతవరం	9000013925
మాకవరపాలెం	9000013920

శ్రీకన్య - ఫిదా
కన్య - దర్శకుడు
కన్యమినీ - వశం
సాయిశ్రీకన్య - ఇదేమి! దెయ్యం
రాజుమూవీమ్యాక్స్ - నక్షత్రం
బంగార్రాజు - గౌతమ్‌నందా

ఘనంగా వినాయక నిమజ్జన, అన్నసంతర్పణ

కృష్ణాదేవిపేట: ఏఎల్‌పురం మేజర్ పంచాయతీ, బీసీ కాలనీలో, గొల్లపేట, కమ్మరిపేట, లింగంపేట, చోద్యం, పల్లావూరు, నాగాపురం తదితర గ్రామాల్లో సోమవారం ఘనంగా వినాయక నిమజ్జనం, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వినాయకుడి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి ఎస్‌ఐ డి.శ్రీనివాసరావు, సిబ్బందితో భారీ భద్రత చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

కోళ్లఫారాన్ని తొలగించండి

మాకవరపాలెం: రాచపల్లి గ్రామం మధ్యలో ఉన్న కోళ్లఫారాన్ని తొలగించాలని గ్రామానికి చెందిన రొంగల వెంకటరమణతో 27 మంది సోమవారం తహసీల్దార్ కె.రమామణికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాచపల్లిలో పంచాయతీ అనుమతులు లేకుండా నివాసాల మధ్య మూడేళ్లుగా కోళ్లఫారం నిర్వహిస్తున్నారు. ఇళ్ల మధ్య కోళ్లఫారం ఉండడంతో తీవ్ర దుర్వాసన రావడంతో ఇంటిల్లో ఉండలేకపోతున్నామని తెలిపారు. రాత్రి సమయాల్లో కోళ్ల దాణా దుర్వాసనతోపాటు దోమలు, ఈగలు ఎక్కువగా పెరిగాయన్నారు. అధికారులు స్పందించి ఇళ్ల మధ్య ఉన్న కోళ్ల ఫారాలను తొలగించాలని వారు డిమాండ్ చేశారు.

అట్రాసిటీ చట్టంపై ప్రచారం

పీవోఏ కమిటీ తీర్మానం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సూర్యారావు

నర్సీపట్నం రూరల్: మన గ్రామం-మన విశాఖలో ఎస్సీ, ఎస్టీలపై దురాగతాల నిరోధక చట్టంపై వివరించాలని పీవోఏ విజిలెన్స్, మోనటరింగ్ కమిటీ నిర్ణయించింది. సోమవారం ఆర్డీవో కె.సూర్యారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈమేరకు తీర్మానించారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ ఏఎస్‌డబ్ల్యూవో టి.సత్యనారాయణ, ఎస్‌ఐ జీఎన్.అప్పన్న, ఎంపీడీవో బీహెచ్‌వీ రమణబాబు మాకవరపాలెం జడ్పీటీసీ సభ్యుడు కే. కుమారి, జె. ప్రసాదరావు, ఎం.అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

గిడుగును స్ఫూర్తిగా తీసుకోవాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పి.వెంకటరావు

నర్సీపట్నం: గిడుగు రామ్మూర్తిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.పి.వెంకటరావు అన్నారు. తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా కళాశాలలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలుగుభాషలో సాధించే ప్రావీణ్యం పరభాషలను తేలికగా ఆకలించుకోవటానికి ఉపయోగపడుతుందన్నారు. గిడుగు రామ్మూర్తి స్వరభాషకు ఎంతో సేవచేశారని, పుస్తకాలు, నిఘంటువులు రచించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.శంకరరావు, అధ్యాపకుడు పార్వతీశం పాల్గొన్నారు.

నిధులు ఉన్నా చేపట్టని పనులు

- బయ్యవరం కాలువకు రూ.30లక్షలు మంజూరు
- నేటికీ పనులు చేపట్టని సాగునీటి సంఘం అధ్యక్షుడు
- వర్షాలు పడుతున్నా పారని కాలువ
- 200 ఎకరాల్లో పడని నాట్లు
- నీటి కోసం రైతుల ఎదురుచూపులు



మదుము నిర్మించవలసిన ప్రదేశం ఇదే



తుప్పలతో కూడిన బయ్యవరం సాగునీటి కాలువ

మాకవరపాలెం:

ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా బయ్యవరం సాగునీటి కాలువ పనులు ప్రారంభం కాలేదని రైతులు విమర్శిస్తున్నారు. ఉన్న మదుమును తొలగించి, దాని స్థానంలో కొత్త మదుమును నిర్మించలేదని లబోదిబోమంటున్నారు. ఫలితంగా ఖరీఫ్‌లో వరి సాగును చేపట్టలేకపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మండలంలో బయ్యవరం సాగునీటి కాలువ ద్వారా లచ్చన్నపాలెం, కొండలఅగ్రహారం, బయ్యవరం, నారాయణరాజుపేట గ్రామాల్లో 250 ఎకరాలకు సాగునీరు అందుతున్నది. ఈ కాలువ అభివృద్ధి కోసం గత ఏడాది రూ.9 లక్షలు, ఈ ఏడాది రూ.20 లక్షలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులతో కాలువలో రెండు మదుములు నిర్మించి, పూర్తిస్థాయిలో తుప్పలను తొలగించాల్సి ఉంది. గత ఏడాదే పనులు చేపట్టవలసి ఉండగా నేటివరకు పనులు ప్రారంభించలేదని నీటిపారుదల అధికారులు అంటున్నారు. మూడు నెలల క్రితం మదుం వద్ద ఇసుక, పిక్క వేసి వదిలివేశారని రైతులు మండిపడుతున్నారు. పాత మదుమును తొలగించడంతో సాగునీటిని పొలాలకు మళ్లించేందుకు రైతులు తంటాలు పడుతున్నారు. కొద్దిపాటి వర్షం పడినా సర్పానది గుండా బయ్యవరం సాగునీటి కాలువకు నీరు వస్తుందని, దీంతో వరినాట్లు వేసేవారు. పాత మదుము ఉంటే దాని ద్వారా సాగునీరు అందేదని, అలాంటి మదుమును పూర్తిగా తొలగించారన్నారు. మంత్రి అయ్యన్నపాత్రుడు కాలువ అభివృద్ధి కోసం రూ.30 లక్షలు మంజూరు చేస్తే నేటికీ పనులు చేయకపోవడంతో ఈ ఏడాది వరినాట్లు సకాలంలో వేయలేకపోయామని రైతులు వాపోతున్నారు. మదుము పనులు చేపట్టకపోవడంతో లచ్చన్నపాలెం, కె.అగ్రహారం, బయ్యవరం గ్రామాల్లో ఉన్న 200 ఎకరాల్లో వరినాట్లు పడలేదు. ప్రతి ఏటా ముందుగానే అందరి కన్నా ముందుగా ఈ గ్రామాల్లో వరినాట్లు వేసేవారు. ఈ ఏడాది అభివృద్ధి పేరుతో కాలువను పూర్తిగా నాశనం చేయడం వల్ల వరినాట్లు వేయలేని పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇరిగేషన్ ఏఈ రవికుమార్‌ను వివరణ కోరగా, బయ్యవరం కాలువ అభివృద్ధికి గత ఏడాది రూ.9 లక్షలు, ఈ ఏడాది రూ.20లక్షలు మంజూరయ్యాయి. మదుము పనులు గత ఏడాది చేయవలసి ఉంది. నేటికీ చేయలేదు. ఇప్పుడు పనులు చేయలేని పరిస్థితి. రైతులకు సాగునీరు అందేలా చర్యలు చేపడతాం. ఇప్పటివరకు పనులు చేయలేని వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాను.

ఉన్న మదుమును పాడుచేశారు

నిద్ర సాంబమూర్తి, లచ్చన్నపాలెం



పాత మదుమును పూర్తిగా తొలగించడంతో పొలాల్లోకి నీరు రాకుండా పోయింది. ఈ సమయానికి దర్జాగా వరినాట్లు పూర్తి చేసి కలుపుతీత తీసేవాళ్లం. వర్షాలతో పని లేకుండా సర్పానదిలో నీరు ఉంటే వరినాట్లుకు సరిపోయేది. ఈ ఏడాది ఆ పరిస్థితి లేదు.

మదుము పనులు చేపట్టలేదు

కె.అప్పలనాయుడు, లచ్చన్నపాలెం



ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు చేపట్టలేదు. ఉన్న పాత మదుమును తొలగించారు. దీంతో పొలాల్లోకి నీరు రావడం లేదు. ప్రస్తుతం వరినాట్లు వేయలేకపోతున్నాం. ఉన్న మూడు ఎకరాల్లోని ప్రతి ఏటా వరినాట్లు వేస్తాం. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

తాండవ నీటిని పొదుపుగా వాడాలి

తాండవ చైర్మన్ పి.కొండబాబు



తాండవలో పెరుగుతున్న నీటి నిల్వలను పరిశీలిస్తున్న చైర్మన్ కొండబాబు

నాతవరం: తాండవ నీటిని ఆయకట్టు రైతులు పొదుపుగా వాడుకోవాలని తాండవ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పారుపల్లి కొండబాబు కోరారు. సోమవారం సాయంత్రం ఆయన డీఈఈ రాజేంద్రకుమార్‌తో కలసి తాండవ రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా నీటి నిల్వలను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఎగువ ప్రాంతాల నుంచి వర్షాలకు రెండు రోజుల నుంచి తాండవకు వెయ్యి క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో ద్వారా వస్తుందన్నారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకుని ఈ ఖరీఫ్‌కు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. తాండవ డీఈఈ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ ఆగస్టు 16న తాండవ నీరు విడుదల చేసేటపుడు తాండవలో 364 అడుగుల నీరు ఉండగా ప్రస్తుతం 363 అడుగులు నీటి నిల్వలు ఉన్నాయన్నానన్నారు. అనంతరం తాండవ రోడ్డులో నిర్మిస్తున్న కల్వర్టును పరిశీలించి బస్సు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లుచేశారు.

నంద్యాల గెలుపుపై టీడీపీ సంబరాలు



మంత్రి అయ్యన్న నివాసం వద్ద బాణసంచా కాల్చిన టీడీపీ నాయకులు



మాకవరపాలెం ఎంపీపీకి స్వీట్లు తినిపిస్తున్న నేతలు

నర్సీపట్నం టౌన్:

నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార టీడీపీ విజయం సాధించడంతో టీడీపీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,466 ఓట్ల మెజార్టీతో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై విజయం సాధించడం పట్ల నర్సీపట్నంలోని మున్సిపల్ కౌన్సిలర్‌లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం మంత్రి అయ్యన్న నివాసం వద్ద మందుగుండు సామగ్రి కాల్చారు. ఈసందర్భంగా మంత్రి అయ్యన్న తనయుడు రాజేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి సత్యనారాయణ, కౌన్సిలర్‌లు రుత్తల కృష్ణ, రావాడ నాయుడు, పైల గోవిందరావు, కోఆప్షన్ సభ్యుడు దాడి సత్యరామకృష్ణ, మామిడి శ్రీను, మళ్ల గణేష్, జె.రాజ్‌కుమార్ తదితరులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అలాగే శారదానగర్‌లో తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (బుజ్జి), నాతవరం ఎంపీపీ సింగంపల్లి సన్యాసిదేముడు, జన్మభూమి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బాణసంచా కాల్చారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

మాకవరపాలెంలో...

నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపుపై మండలంలో ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద మందుగుండు సామగ్రి కాల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా మారిన నంద్యాల ఉప ఎన్నికలో అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో తామరం పీఏసీఎస్ అధ్యక్షుడు అల్లు రామునాయుడు, వైస్ ఎంపీపీ గోవింద్ పాల్గొన్నారు.

పాయకరావుపేట మండలం ఫోన్ నెంబర్లు

పాయకరావుపేట పోలీస్ స్టేషన్	:	08854 254044
ఎంపీడీవో కార్యాలయం	:	9441953611
తహసీల్దార్ కార్యాలయం	:	9441836336
వెలుగు ఏపీఎం	:	9866074067

సినిమా గైడ్

గౌతమ్ : వివేకం
సూర్యమహల్ : జయ జానకి నాయక
సాయిమహల్ : నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీ (ఏసీ) : ఫిదా

టీడీపీ శ్రేణుల సంబరాలు

- నంద్యాలలో విజయంపై హర్షం
- స్వీట్లు పంచిన నేతలు

నక్కపల్లి/ఎస్.రాయవరం : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపాన ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద ఆ పార్టీ నాయకులు విజయోత్సవం నిర్వహించారు. పాయకరావుపేట ఎమ్మెల్యే అనిత అక్కడికి ప్రచారం నిర్వహించారన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కురందాసు నూకరాజు, మండల పరిషత్ చీఫ్ అడ్వయిజర్ కళ్లేపల్లి బాబ్జీరాజు, మండల పార్టీ కార్యదర్శి వెలగా శ్రీనివాసరావు, పార్టీ నాయకులు దేవవరపు కొండలరావు, అల్లాడ రాము, మీగడ సత్తిబాబు, దేవవరపు శివ, గొనగాల చిన్న, దేవవరపు వెంకట సత్తియ్య, పెదకాపు, పుణ్యమంతుల రమణ తదితరులు పాల్గొన్నారు. నంద్యాలలో టీడీపీ విజయం సాధించడంతో ఎస్.రాయవరం మండలం అడ్డురోడ్డులో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. అడ్డురోడ్డు హైవే జంక్షన్ వద్ద టీడీపీ కార్యకర్తలు బాణసంచా కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.రాయవరం ఎంపీపీ ఏజర్ల వినోద్‌రాజు, టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు నల్లపురాజు వెంకట్రాజు మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో భవిష్యత్ కూడా టీడీపీదే అనే సంకేతం ప్రజల్లోకి వెళ్లిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతున్నారని ఈ ఎన్నిక మరోసారి నిరూపించిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తన్నీరు ఎరకయ్య, బొట్టావరహాలు, కోన అప్పలరాజు, మామిడి నాగరాజు, కందుల వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.


పాయకరావుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పాయకరావుపేటలో ర్యాలీ

పాయకరావుపేట : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంతోపాటు రూరల్ గ్రామాల నుంచి తరలి వచ్చిన పార్టీ శ్రేణులు స్థానిక టీడీపీ కార్యాలయం నుంచి సూర్యమహల్ సెంటర్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మంగవరం జంక్షన్‌లో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకుని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాండురంగస్వామి దేవస్థానం చైర్మన్ యాళ్ల వరహాలబాబు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలే నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాయన్నారు. రానున్న అన్ని ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోయిడి శ్రీను, బొంది కాశీవిశ్వనాథం, వంకా సత్యనారాయణ, కంకిపాటి వెంకటేశ్వరరావు, పల్లా విలియంకేరి, కట్టా శ్రీను, మేములపూడి అప్పారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జల్లూరులో...

కోటవురట్ల: నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ విజయ సాధించడంతో జల్లూరులో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండల తెలుగు యువత అధ్యక్షుడు సుంకర్ బాబ్జి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకే ప్రజలు పట్టం కడతారన్నారు.


ఎస్.రాయవరంలో స్వీట్లు తినిపించుకుంటున్న నేతలు


కోటవురట్లలో మిఠాయి పంచుతున్న పార్టీ శ్రేణులు


నక్కపల్లిలో పార్టీ శ్రేణుల ఉత్సాహం

నగదు రహిత సేవలతో ప్రగతిపథంలో కనకమహాలక్ష్మి సహకార బ్యాంకు

- సీఈవో శ్యామ్‌కిశోర్
- పాయకరావుపేట శాఖ ప్రథమ వార్షికోత్సవం


సమావేశంలో మాట్లాడుత్ను శ్యామ్‌కిశోర్

విశాఖపట్నం : నగదు రహిత లావాదేవీలతో సాంకేతికపరంగా తమ బ్యాంకు అభివృద్ధి చెందుతున్నదని కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి కె.శ్యామ్‌కిషోర్ అన్నారు. పాయకరావుపేటలోని శాఖ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక శాఖా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు శాఖ తొలి సంవత్సరంలోనే అన్ని వర్గాల ఆదరణ పొందడం ఆనందంగా ఉందన్నారు. ఖాతాదారులకు మరిన్ని సౌకర్యాలు సమకూర్చేందుకు బ్యాంక్ సిద్ధంగా ఉందన్నారు. ఏటీఎం, క్రెడిట్ కార్డు, డెబిట్‌కార్డు, నెఫ్ట్‌ల ద్వారా నగదు బదిలీ, మొబైల్ బ్యాంకింగ్ అవకాశం కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఖాతాదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చీఫ్ మేనేజర్ పి.వీరభద్రరావు, బ్రాంచి మేనేజర్ మళ్ల గణేష్, నర్సీపట్నం బ్రాంచి మేనేజర్ పి.రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.100 కోట్లతో సాగునీటి వనరుల అభివృద్ధి

జలవనరుల శాఖ డీఈ ప్రసాదరావు

పాయకరావుపేట : ఎలమంచిలి డివిజన్ పరిధిలో నీరు-ప్రగతి కార్యక్రమం ద్వారా రూ.100 కోట్లతో కాలువలు, చెరువుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని జలవనరుల శాఖ డీఈ బీవీవీఎస్‌ఎస్ ప్రసాదరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎలమంచిలి డివిజన్‌లో సాగునీటి వనరుల అభివృద్ధికి అధికారులు రూపొందించిన ప్రతిపాదనలకు అనుగుణంగా నీరు-ప్రగతి కార్యక్రమంలో నాలుగు వందల పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ ఏడాది మార్చి వరకు జరిగిన పనులకు సంబంధించి ఇంకా రూ.10 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ నిధులు ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. డివిజన్ పరిధిలో ఈ ఏడాది ఖరీఫ్‌లో పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. తన పరిధిలోని సాగునీటి వనరుల నిర్వహణకు కింది స్థాయి సిబ్బంది కొరత పెద్ద సమస్యగా ఉందని తెలిపారు. ఆయన వెంట ఏఈ సత్యనారాయణ దొర ఉన్నారు.

నేడు రుణాల కోసం ఇంటర్వ్యూలు

ఎంపీడీఓ సాంబశివరావు

పాయకరావుపేట : పాయకరావుపేటలోని ఆంధ్రా బ్యాంకు, ఎస్‌బీఐ-2(ఎస్‌బీహెచ్) బ్యాంకు పరిధిలోని ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో కంటోన్మెంట్ ఏరియాలో ఉన్న ఎస్‌బీఐ-2(ఎస్‌బీహెచ్) బ్రాంచి పరిధిలోని అభ్యర్థులకు ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

అలాగే చిత్రమందిర్ థియేటర్ ఎదురుగా ఉన్న ఆంధ్రా బ్యాంకు పరిధిలోని ఎస్సీ, బీసీ, కాపు సబ్సిడీ రుణాల మంజూరుకు మధ్యాహ్నం 12 గంటలకు బ్యాంకులోనే ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇంటర్వ్యూలకు ఆయా బ్యాంకు పరిధిల్లో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరు కావాలని ఆయన కోరారు.

తాండవ నీటిని పొదుపుగా వాడుకోవాలి

తాండవ చైర్మన్ కొండబాబు


తాండవలో నీటి నిల్వలను పరిశీలిస్తున్న చైర్మన్ కొండబాబు

నాతవరం: తాండవ నీటిని ఆయకట్టు రైతులు పొదుపుగా వాడుకోవాలని తాండవ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పారుపల్లి కొండబాబు కోరారు. సోమవారం సాయంత్రం ఆయన డీఈఈ రాజేంద్రకుమార్‌తో కలసి తాండవ రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా నీటి నిల్వలను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఎగువ ప్రాంతాల నుంచి వర్షాలకు రెండు రోజుల నుంచి తాండవకు వెయ్యి క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో ద్వారా వస్తుందన్నారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకుని ఈ ఖరీఫ్‌కు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. తాండవ డీఈఈ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ ఆగస్ట్ 16న తాండవ నీరు విడుదల చేసేటపుడు తాండవలో 364 అడుగుల నీరు ఉండగా ప్రస్తుతం 363 అడుగులు నీటి నిల్వాలు ఉన్నాయన్నానన్నారు. అనంతరం తాండవ రోడ్డులో నిర్మిస్తున్న కల్వర్టును పరిశీలించి బస్సు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లుచేశారు.

చంద్రన్న బీమా రూ.5 లక్షల పంపిణీ


మంజూరు పత్రం, బ్యాంక్ పుస్తకం అందజేస్తున్న సర్పంచ్

పాయకరావుపేట : మండలంలోని అరట్లకోట గ్రామంలో గత ఏడాది పాము కాటుతో మృతిచెందిన పబ్బు రాజావెంకటరాము కుటుంబానికి చంద్రన్న బీమా కింద మంజూరైన రూ.5 లక్షలను బ్యాంకు డిపాజిట్ చేసి పత్రాలను సోమవారం అందజేశారు. మృతుడు తల్లి సత్యవతికి మంజూరు పత్రంతోపాటు బ్యాంకు పుస్తకాన్ని సర్పంచ్ నాళం భీమరాజు, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు కట్టా శ్రీను అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు తుమ్మల బాబ్జి, దొడ్డిపట్ల రాము, దొమ్మేటి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ తరగతులపై అవగాహన


ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ

నక్కపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ బోధన చేయడంపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలని ఎంఈవో డీవీడీ ప్రసాద్ చెప్పారు. సోమవారం స్థానిక ఎంఆర్‌సీ భవనంలో డిజిటల్ తరగతుల బోధన, ఇతర అంశాలపై సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం డిజిటల్ క్లాస్‌రూములున్న చోట ఈ తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా ? లేదా ? అక్కడేమైన సమస్యలున్నాయా అనేదానిపై ఎంఈవో డీవీడీ ప్రసాద్ పాఠశాలల వారీగా ఉపాధ్యాయులను సమీక్షించారు.

సినిమా గైడ్

సీతాచిత్రమందిర్ - లై
తులసీ చిత్రమందిర్ - నేనే రాజు నేనే మంత్రి
పరమేశ్వరి - జయ జానకి నాయక

మీ సేవా కేంద్రాలతో ప్రయోజనం

మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ

ఎలమంచిలి : మున్సిపాలిటీలోని ప్రజలకు మీ సేవ కేంద్రాల ద్వారా మున్సిపల్ సేవలను త్వరితగతిన అందించాలని కమిషనర్ వేగి సత్యనారాయణ అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు మున్సిపల్ సేవలన్నీ మీసేవా కేంద్రాల ద్వారా అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పించిందన్నారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తగా ఇంటి పన్ను విధించాలన్నా, ఉన్న ఇంటి పన్ను సవరించాలన్నా, పూర్తిస్థాయిలో ఆస్తి కొనుగోలు చేస్తే పేరుమార్పు దరఖాస్తు చేసుకోవచ్చునని లేదా సగ భాగం ఆస్తి కొనుగోలు చేస్తే సబ్ డివిజన్ దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.ఈ సేవలన్నీ మీ సేవా కేంద్రాలు ద్వారా పొందవచ్చునని తెలిపారు. ఇందుకు సంబంధించిన నమూనా దరఖాస్తులన్నింటినీ మీ సేవా కేంద్రాలకు అందచేస్తున్నామని చెప్పారు.



సర్వే నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన కమిషనర్

ప్రజలు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రజలకు సత్వరమే సేవలందించేలా మీ సేవ కేంద్రాల నిర్వాహకులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు నిర్వాహకులకు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మీ సేవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సాధికారిక సర్వే నమోదు కేంద్రం ఏర్పాటు

మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో ప్రజల సౌకర్యార్థం పురపాలిక కార్యాలయంలో ప్రజా సాధికారిక సర్వే(2 వవిడత) నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ తెలిపారు. ఈ నమోదు కేంద్రంలో ఈ నెల 28 నుంచి సెప్టెంబరు 30 వరకూ నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రజా సాధికారిక సర్వేలో గతంలో నమోదు చేయించుకోని వారి కోసం ప్రభుత్వం మరో అవకాశాన్ని కల్పించిందన్నారు.ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. నమోదు కేంద్రంలో నమోదు చేయించుకునేందుకు ఆధార్,రేషన్ కార్డు, ఫోన్ నెంబరు, చిరునామా తదితర వివరాలతో వచ్చి తమ పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు.


చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్

ఎలమంచిలి : తల్లిదండ్రులు చిన్నారులకు తప్పనిసరిగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని టీడీపీ నేత సియ్యాద్రి శ్రీను సూచించారు. సోమవారం యర్రవరం వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో వైద్య సిబ్బంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

నవోదయకు విద్యార్థి ఎంపిక



ఎలమంచిలి రూరల్ : మండలంలోని ఏటికొప్పాక సాధన ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుంచి మరో విద్యార్థి నవోదయకు ఎంపికయ్యాడు. పాఠశాలకు చెందిన బంగారి అభిషేక్ ఈ ఘనత సాధించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ అన్నం గోవిందరావు, హెచ్ఎం అవ్వారి తాతారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. గత నెల ఇదే పాఠశాల నుంచి రాయి కుమార్ నవోదయకు ఎంపికయ్యారు. పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు నవోదయకు ఎంపిక కావడంతో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కాండ్రకోట చిరంజీవి, శ్రీశైలపు చిన్నయ్యవారి, తదితరులు అభినందనలు తెలిపారు.

రూ.100 కోట్లతో సాగునీటి వనరుల అభివృద్ధి

జలవనరుల శాఖ డీఈ ప్రసాదరావు

పాయకరావుపేట : ఎలమంచిలి డివిజన్ పరిధిలో నీరు-ప్రగతి కార్యక్రమం ద్వారా రూ.100 కోట్లతో కాలువలు, చెరువుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని జలవనరుల శాఖ డీఈ బీవీఎస్ఎస్ ప్రసాదరావు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎలమంచిలి డివిజన్‌లో సాగునీటి వనరుల అభివృద్ధికి అధికారులు రూపొందించిన ప్రతిపాదనలకు అనుగుణంగా నీరు-ప్రగతి కార్యక్రమంలో నాలుగు వందల పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ.100 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈ ఏడాది మార్చి వరకు జరిగిన పనులకు సంబంధించి ఇంకా రూ.10 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ నిధులు ప్రభుత్వం విడుదల చేయాలన్నారు. డివిజన్ పరిధిలో ఈ ఏడాది ఖరీఫ్‌లో పూర్తి స్థాయిలో సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. తన పరిధిలోని సాగునీటి వనరుల నిర్వహణకు కింది స్థాయి సిబ్బంది కొరత పెద్ద సమస్యగా ఉందని తెలిపారు. ఆయన వెంట ఏఈ సత్యనారాయణ దొర ఉన్నారు.


దిమిలిలో చెరువును తలపిస్తున్న పంటపొలం


నారాయణపురం వంతెన వద్ద శారదా నది ఉధృతి

రాంబిల్లిలో భారీ వర్షం

ఉధృతంగా శారదా నదులు పొలాల్లో చేరిన నీరు

రాంబిల్లి : మండలంలోని పలుగ్రామాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లు జలమయమైనాయి. రహదారులపై వర్షపునీరు నిలిచిపోయింది.రాంబిల్లి,పరిసర గ్రామాల్లోని రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోయి బురదమయంగా మారడంతోతే రోడ్లపై ప్రయాణాలు సాగించే వాహనదారులు, పాదాచారులు నానా అవస్థలు పడుతున్నారు. వర్షాలు కారణంగా పంటపొలాల్లో కూడా వర్షపు నీరు సరిపడా చేరింది.రాజుకోడూరు, పంచదార్ల, కొత్తూరు, నారాయణపురం, దిమిలి, కట్టుబోలు మర్రిపాలెం తదితర గ్రామాల్లోని పంటపొలాల్లో వర్షపు నీరు చేరి చెరువులను తలపిస్తున్నాయి. పంటకాలువలు కూడా జలకళతో నిండియున్నాయి. కాగా ఎగువ ప్రాంతాల్లో భారీగా వర్షాలు పడటంతో మండలంలోని ప్రధాన నదులైన మేజర్,మైనర్ శారదా నదులు ఉరకలేస్తూ ప్రవహిస్తున్నాయి. కొత్తూరు వద్ద మైనర్ శారదానది రోడ్డుపై వంతెనను ఆనుకొని ప్రవహిస్తుంది.నారాయణపురంవద్ద మేజరశారదా నది పాత వంతెనను ఆనుకొని ప్రవహిస్తుంది. నదుల్లో నీటి ప్రవాహం జోరుగా ఉండటంతో పంటకాలువలు జలకళతో నిండి జోరుగా ప్రవహిస్తున్నాయి.

కార్మికులకు పౌష్టికాహారం

అచ్యుతాపురం : బ్రాండిక్స్ కర్మాగారంలో పని చేస్తున్న కార్మికులకు అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా భోజనాలు పెట్టనున్నారు.ఈ మేరకు సోమవారం బ్రాండిక్స్ కర్మాగారంలో బ్రాండిక్స్ ప్రతినిధులు, అక్షయపాత్ర ఫౌండేషన్ మధ్య ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ భారత భాగస్వామి దొరస్వామి మాట్లాడుతూ ఇంతవరకు స్థానికుల ద్వారా కార్మికులకు భోజనాలు కల్పిస్తున్నామన్నారు. అయితే తమ కార్మికులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని అందించాలన్న ఉద్దేశంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ఇది వచ్చే నెల 16వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అక్షయపాత్ర ఫౌండేషన్ విశాఖ సిటీ అధ్యక్షుడు భక్తదాస, బ్రాండిక్స్ సీఓఓ రఘుపతి వీరాస్వామి, జీఎం-హెచ్ఆర్ ఉదిత వీరబాహు, తదితరులు పాల్గొన్నారు.

సారా తయారు చేస్తున్న ఇద్దరిపై బైండవర్

ఎలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని పెదపల్లిలో సారాతయారు చేస్తున్నబొద్దపు అప్పలరాజు, బొద్దపు శ్రీనుపై బైండవర్ కేసులు నమోదు చేసినట్టు రూరల్ ఎస్ఐ చక్రధర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడారు.వారు మళ్లీ సారా తయారు చేస్తే కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

నేటి నుంచి ఆర్టీసీలో కార్గో సేవలు

ఎలమంచిలి : నేటి నుంచి ఆర్టీసీ ద్వారా కార్గో సేవలు అందించనున్నట్టు అనకాపల్లి డిపో మేనేజరు ప్రవీణ తెలిపారు. సోమవారం ఆమె ఎలమంచిలి బస్టాండ్‌ను సందర్శించారు. బస్టాండ్‌లో లాజిస్టిక్ పాయింట్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ గతంలో కాకుండా కొరియర్, పార్శిల్స్ బుక్ చేసిన వెంటనే ట్రాన్స్‌పోర్టు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వినియోగదారులకు తక్కువ ఖర్చుతో ఈ సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఆమెతో పాటు ఎలమంచిలి పాయింట్ ప్రతినిధి కెకెరావు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా చెక్కు అందజేత




ఎలమంచిలి రూరల్ : మండలంలోని పులపర్తి గ్రామంలో మృతి చెందిన బలిజి వెంకటరమణ కుటుంబానికి చంద్రన్న బీమా చెక్కును టీడీపీ నేత ఈటి మోహన్‌రావు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




ఎలమంచిలిలోని పెదరామకోవెల వీధిలో మూషిక వాహనంపై వినాయకుడు, తులసీనగర్‌లో ఏర్పాటు చేసిన ప్రతిమ

ఆకట్టుకుంటున్న వినాయక ప్రతిమలు






నారాయణపురం, రాంబిల్లి, కొండవరపాలెం గ్రామాల్లో వివిధ రూపాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు


కొండపాలెంలో ఏర్పాటుచేసిన అశ్వగణపతి

సింధూ, సైనాలకు అభినందనలు

అనకాపల్లి టౌన్ : ప్రపంచ బ్యాడ్మింటన్ పోటీల్లో విజయ పతాకం ఎగురవేసిన పీవీ సింధూ, సైనా నెహ్వాల్‌లకు వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్లు విష్ణుమూర్తి, కేవీ సత్యవతిలు సోమవారం ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. యువత వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర- అర్జున్‌రెడ్డి
శ్రీసత్య - లై
రాజా - జయ జానకి నాయక
షిర్డీసాయి - ఆనందో బ్రహ్మో
పర్తిసాయి- ఫిదా
రామచంద్ర : నేనే రాజు నేనే మంత్రి
శ్రీసత్యనారాయణ : వివేకం

జలమయం

- అనకాపల్లి, కశింకోట మండలాల్లో ఎడతెరపి లేని వాన
- లోతట్టు ప్రాంతాల్లో ఎటు చూసినా నీరే
- రహదారులు బురదమయం • ఊపందుకోనున్న వరినాట్లు


రైల్వే అండర్‌బ్రిడ్జికింద నిలిచిన వర్షపునీరు

అనకాపల్లి రూరల్/కొత్తూరు/ కశింకోట : అనకాపల్లి, కశింకోట మండలాల్లో సోమవారం భారీ వర్షం కురిసింది. ఉదయం పది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎడతెరిపి లేకుండా పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణంలోని గవరపాలెం పార్కు సెంటర్ వద్ద నీరు భారీగా నిలిచిపోయి చెరువును తలపించింది. వాహనదారులు, పాదచారులు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూరగాయల మార్కెట్ వద్ద పరిస్థితి దారుణంగా తయారైంది. మార్కెట్ ప్రాంతమంతా చిత్తడిగా మారింది. లక్ష్మీదేవిపేట రహదారి అధ్వానమైంది. గుండాల జంక్షన్ నుంచి తుమ్మపాల వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోవడంతో వాహనదారుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. అనకాపల్లి గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. భారీ వర్షానికి తుమ్మపాల మేజర్ పంచాయతీలోని ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయింది. లారీలు, ఆటోలు ఈ గోతుల్లో పడి నిలిచిపోయాయి. ద్విచక్ర వాహనచోదకుల అవస్థలు దారుణంగా ఉన్నాయి.


ఎన్టీఆర్ స్టేడియం రోడ్డులో ..


అధ్వానంగా ఉన్న లక్ష్మీదేవిపేట రహదారి


గవరపాలెం రైతుసంఘం వీధిలో నిలిచిన వర్షపు నీరు


కూరగాయల మార్కెట్ వద్ద..


తుమ్మపాల వద్ద గోతులో దిగిన క్వారీ లారీ

బైపాస్ జంక్షన్‌వద్ద వర్షం కురుస్తున్న దృశ్యం



కశింకోట జంక్షన్‌లో వర్షం

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దండి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సత్యనారాయణ

కశింకోట రూరల్ : మండలంలోని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంపీడీవో బీవీ సత్యనారాయణ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన సాక్షర భారత్ కో-ఆర్డినేటర్లు, పంచాయతీ కార్యదర్శుల సమీక్ష సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో బహిరంగ మల, మూత్ర విసర్జన లేకుండా చూడాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకునేలా చైతన్య పర్చాలని సూచించారు. ఇప్పటి వరకు ఆయా గ్రామాల్లో ఎన్ని మరుగుదొడ్లు నిర్మించారు, ఇంకా నిర్మించాల్సిన వాటిపై సర్వే చేయాలన్నారు. ఈవోఆర్‌డీ ధర్మారావు, మండల సాక్షర భారత్ కో-ఆర్డినేటర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

సందీప్ సేవలు చిరస్మరణీయం



అనకాపల్లి : సమైక్యాంధ్ర ఉద్యమంలో అసువులు బాసిన తుమ్మి సందీప్ సేవలు చిరస్మరణీయమని వివేకానంద చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ కె.విష్ణుమూర్తి అన్నారు. సందీప్ నాల్గో వర్ధంతి సందర్భంగా మెయిన్‌రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్రం సమైక్యంగా ఉండాలని చిన్న వయస్సులోనే సందీప్ పడిన తపన మరువరానిదన్నారు. మంలో వై.జనార్ధన్, గుడాల సత్యనారాయణ, రఘురామయ్య, టి.ఎస్.అప్పారావు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యాలయంలో ఏఆర్‌టీ సెంటర్‌ను విస్తరించండి

అనకాపల్లి టౌన్ : ఎన్టీఆర్ వైద్యాలయంలోని ఏఆర్‌టీ సెంటర్‌ను విస్తరించాలని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ వైద్యులకు సూచించారు. హెచ్‌ఐవీ రోగుల సంఖ్య పెరుగుతున్నందున అందుకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న కేంద్రాన్ని విస్తరించాలని సూచించారు. సోమవారం ఆయన వైద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆయన వెంట వైద్యాలయం సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.జగన్మోహనరావు, ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ శ్రీకాంత్ తదితరులున్నారు.

మారేడుపూడిలో ఎల్‌ఈడీ బల్బుల పంపిణీ

అనకాపల్లి రూరల్ : మారేడుపూడిలో ఆర్‌ఈసీఎస్ ఆధ్వర్యంలో ఎల్‌ఈడీ బల్బులను సోమవారం పంపిణీ చేశారు. సర్పంచ్ ఈగల నూకరత్నం వినియోగదారులకు అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు రేబాక ప్రసాద్, ఏఈ సాయి, ఈగల కృష్ణమూర్తి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఆయా వర్గాలకు ఖర్చు చేయాలి

అనకాపల్లి టౌన్ : ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఆయా వర్గాల ఉన్నతికి ఖర్చు చేయాలని సీపీఎం డివిజన్ కన్వీనర్ ఎ.బాలకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఇక్కడ జరిగిన పారిశుధ్య కార్మికుల సమావేశంలో మాట్లాడారు. దళితులు ఎక్కువ మంది నివాసం ఉంటున్న శ్రీరాంనగర్ కాలనీ, ఏఎంసీ కాలనీ, పెదరెల్లి వీధి, దాసరిగెడ్డ రోడ్డులోని అంబేడ్కర్‌నగర్, అరుంధతినగర్‌లలో ప్రజలకు ఆవసరమైన తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు మెరుగుపరిచేందుకు నిధులు ఖర్చు చేయాలన్నారు. పారిశుధ్య కార్మికుల సంఘ ప్రతినిధులు మళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఖర్చులో ప్రభుత్వం వివక్షత చూపుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 70 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యర్రంశెట్టి శివప్రసాద్, పోలారావు, బొమ్మల రాము తదితరులు పాల్గొన్నారు.

నిన్న పినపాడు.. నేడు తాజంగి



వ్యాధులతో వణుకుతున్న తాజంగి గ్రామం ఇదే..



జ్వరాలు తగ్గాలని పూజలు చేస్తున్న గిరిజనులు

రోజుకొకరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. మూడు రోజుల వ్యవధిలో ముగ్గురు మరణించారు. వీరిలో ఒక ఆశ కార్యకర్త కూడా ఉన్నారు. ఇవీ పినపాడు గ్రామంలో పదిహేను రోజుల క్రితం జరిగిన దుర్ఘటనలు.

ప్రస్తుతం తాజంగి గ్రామ పంచాయతీలో పక్షం రోజుల వ్యవధిలో ఆరుగురు ఆదివాసీలు మృత్యువాత పడ్డారు. పదుల సంఖ్యలో జ్వరాలతో బాధ పడుతున్నారు. వైద్యం అందక వారంతా మంచం పట్టారు.

- వరుస మరణాలతో వణుకుతున్న ఆదివాసీ గ్రామాలు
- సీరియస్‌గా తీసుకోని వైద్యారోగ్య శాఖ
- పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడే స్పందిస్తున్న వైనం
- మరణాలకు కారణాలపై అధ్యయనం శూన్యం

చింతపల్లి:

గిరిజన గ్రామాల్లో సంభవిస్తున్న మరణాలపై పత్రికల్లో కథనాలు వచ్చినప్పుడే వైద్యాధికారులు స్పందిస్తున్నారు. ఇలా పేపర్‌లో వార్త ప్రచురితమైన మరుసటి రోజు సిబ్బందిని పంపించి రోగులకు సేవలు అందించడం షరామామూలైపోయింది.

మరణాల కారణాలపై అధ్యయనం శూన్యం

అసలు ఆదివాసీ గ్రామాల్లో వరుస మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయి..? ఇందుకు గల కారణాలు ఏమిటి..? అని అధ్యయనం చేసే నాథులే లేకపోవడం విచారకరం. సరికదా! గ్రామాల్లో జరుగుతున్న మరణాలపై వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామానికి వెళ్లి మరణించిన వారిలో... ఒకరు క్షయ, మరొకరు దీర్ఘకాల రోగం, ఇంకొకరు వయస్సు పైబడిన వారని నివేదికలు తయారు చేసి ఉన్నతాధికారులు సమర్పించేస్తున్నారు. అక్కడితో తమ పనైపోయిందని చేతులు దులిపేసుకుంటున్నారు.

విచారణ జోలికెళ్లని అధికారులు

ఆదివాసీలు ఒకే గ్రామంలో ముగ్గురు, నలుగురు మరణిస్తే నాన్ డిపార్టుమెంట్ అధికారులు (పంచాయతీరాజ్, ఐసీడీఎస్, రెవెన్యూ, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఇతర ప్రజాసంబంధశాఖలు), వైద్యులు కలిసి కమిటీగా ఏర్పాటు చేసి విచారణ చేయించి మరణాలకు గల కారణాలు ప్రభుత్వానికి సమర్పించాల్సి వుంది. అయితే ఏజెన్సీ వ్యాప్తంగా ఒకే గ్రామంలో రోజుల వ్యవధిలో ముగ్గురుకి పైగా మరణించినప్పటికీ ఇటువంటి విచారణ జరిపిన దాఖలాలు లేవు.



తాజంగిలో జ్వరంతో బాధ పడుతున్న గిరి మహిళ

వ్యాధుల నివారణకు గ్రామ దేవతలకు పూజలు

గ్రామాల్లో మరణాలు ఎక్కువగా సంభవిస్తే గ్రామానికి ఏదో కీడు జరిగిందని ఆదివాసీలు ఆందోళన చెందుతారు. గ్రామానికి దోషం తగిలిందని, లేక దేవతలు ఆగ్రహించారని అపోహ పడతారు. దీంతో వ్యాధులు తగ్గాలని గ్రామ శివారుల్లో పూజలు చేస్తుంటారు. ఈ విధానాల నుంచి ఆదివాసీలను చైతన్యవంతులను చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదు. గ్రామాల్లో వరుస మరణాలకు గల కారణాలను అధికారులు తెలియజేయకపోవడంతో మూఢనమ్మకాలను గిరిజనులు వీడడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గిరిజన గ్రామాల్లో సంభవిస్తున్న వరుస మరణాలకు గల కారణాలపై అధ్యయనం చేసి ప్రజలకు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే ఆదివాసీల్లో మరణ భయాన్ని తొలగించాలని, వెంటనే వైద్య సేవలు అందించాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంవీవీ.ప్రసాద్

ధారాలమ్మ వసతి భవనం ప్రారంభం

సీలేరు: ధారాలమ్మ ఆలయం వద్ద రూ.10 లక్షలతో నిర్మించిన వసతి భవనాన్ని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంవీవీ.ప్రసాద్ సోమవారం ప్రారంభించారు. అనంతపురం జిల్లాకు చెందిన రాయల్ సి.రామోహన్(బుజ్జి), రాయల్ జి.తిరుపాల్, మరికొంత మంది భక్తులు రూ.10 లక్షలతో రెండు గదుల రాయల్స్ గెస్ట్ హౌస్ పేరిట వసతి భనవాన్ని నిర్మించారు. ఆభవనాన్ని ధారాలమ్మ ఆలయకమిటీకి అప్పగించారు. ఈ మేరకు ఆదివారం అనంతపురం జిల్లా నుంచి వచ్చిన భక్తుల సమక్షంలోనే ఎంవీవీ.ప్రసాద్ భనవం ప్రారంభించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి 37 వాటర్ ట్యాంక్‌లు: ఎంవీవీ ప్రసాద్

మారుమూల గిరిజన గ్రామాలకు మంచినీటి సమస్య పరిష్కరించేందుకు 37 వాటర్ ట్యాంక్‌లు మంజూరయ్యాయని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంవీవీ.ప్రసాద్ తెలిపారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ చొరవతో మారుమూల గిరిజన గ్రామాలకు ఎన్నడూ లేనివిధంగా మంచినీటి సమస్యను ధారకొండ పంచాయతీలోనే రూ.కోటి యాభై లక్షలతో ఎనిమిది వాటర్ ట్యాంక్‌లు మంజూరయ్యాయని చెప్పారు. అలాగే మారుమూల పంచాయతీల్లో సీసీ రోడ్లు వేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో ధారాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఎం.పాపారావు, టీడీపీ నాయకులు నక్కా తిరుములరావు, ముక్కలి మహేష్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించం

ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

పాడేరు రూరల్: గిరిజన విద్యా సంస్థల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు, వైద్యాధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు చేపడతామని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి ఆదేశించారు. ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల్లో ఆదివారం రాత్రి ఆయన పర్యటించి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రులను సందర్శించారు. పెదబయలు పీహెచ్‌సీలో సిబ్బంది పనితీరును పరిశీలించారు. రాత్రి సమయంలో వైద్యుడితో పాటు సిబ్బంది, అటెండర్, అంబులెన్స్ డ్రైవర్ అందుబాటులో ఉండాలన్నారు. అలాగే ముంచంగిపుట్టు బాలికల ఆశ్రమ పాఠశాల, బాలురు-2 పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటంపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వినాయక చవితికి స్వగ్రామాలకు వెళ్లిన విద్యార్థులు పాఠశాలలు ప్రారంభం నాటికి తిరిగి వచ్చేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలన్నారు. ముంచంగిపుట్టు బాలికల వసతి గృహంలో 249 మంది విద్యార్థినులకు 66 మంది, బాలుర ఆశ్రమ పాఠశాల్లో 202 మందికి 50 మంది, కందమామిడి బాలికల పాఠశాల్లో 640 మందికి 165 మంది విద్యార్థినులు ఉండటంపై హెచ్‌ఎంలతో సమీక్షించారు. ప్రభుత్వ సెలవు దినాల్లో సైతం ప్రభుత్వ ఉద్యోగులు టర్న్‌డ్యూటీకి విధిగా హాజరుకావాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయ్‌కుమార్, ఏడీఎంహెచ్‌వో గురునాథరావు దృష్టిసారించాలని ఆదేశించారు.



పెదబయలు పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న పీవో

నంద్యాల గెలుపుతో టీడీపీ విజయోత్సవాలు

పాడేరు రూరల్/చింతపల్లి/జి.మాడుగుల: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందడంతో మన్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. పాడేరులో టీడీపీ జిల్లా ఎసీ సెల్ అధ్యక్షుడు బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొర్రా నాగరాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన రాష్ట్రాభివృద్ధి ఉప ఎన్నిక విజయ రహస్యమన్నారు. ప్రతి పక్షనేత జగన్‌కు నంద్యాల ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. అలాగే చింతపల్లి ఎంపీపీ కవడం మచ్చమ్మ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఎంపీపీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. నాయకులు ఒకరికొకరు మిఠాయిలు తిపించుకున్నారు. జి.మాడుగులో విజయోత్సవాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో ఈ కార్యక్రమంలో మూడు మండలాల టీడీపీ నాయకులు వంజంగి కాంతమ్మ, బొర్రా విజయరాణి, రొబ్బి రాము, బొడ్డేటి వరలక్ష్మి, సీదరి రాంబాబు, నాయకులు డుంబేరి రమణబాబు, సిద్ధేశ్వరరావు, బిసోయి నాగరాజు, నాగేశ్వరరావు, మహేష్, సల్లంగి జ్ఞానేశ్వరి, బేరా సత్యనారాయణ, లక్ష్మణరావు, బేతాళుడు, జి.సత్యనారాయణ, కిముడు కళ్యాణం, సోమెలి చిట్టిబాబు, పాటి భీంబాబు, మత్స్యారాస మత్స్యరాజు, నాగబ్బాయి, కొండబాబు, తదితరులు ఉన్నారు.





పాడేరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు... చింతపల్లిలో మిఠాయిలు తినిపించుకుంటున్న దృశ్యం


శిథిలావస్థలో దాలివలస ఆరోగ్య ఉపకేంద్రం


శిథిలావస్థలో కె.సంతపాలెం ఉపకేంద్రం


శిథిలావస్థలో ఎ.కోడూరు సబ్‌సెంటర్

శిథిలావస్థలో ఆరోగ్య ఉప కేంద్రాలు

- ఇబ్బందుల్లో వైద్య సిబ్బంది
- అద్దె భవనాల్లో వసతుల లేమితో పూర్తి స్థాయిలో అందని వైద్యసేవలు
- నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్
- అత్యవసర సమయాల్లో మండల కేంద్రానికి వెళుతున్న రోగులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు

కె.కోటపాడు: మండలంలోని పలు గ్రామాల్లో ఆరోగ్య ఉపకేంద్రాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. అధికారులు పట్టించుకోని కారణంగా కూలేందుకు అవి సిద్ధంగా వున్నాయి. దీంతో గ్రామాల్లో సబ్‌సెంటర్లకు ప్రభుత్వ భవనాలు లేక వైద్య సిబ్బంది, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భవనాలు శిథిలావస్థకు చేరుకోవడంతో ఏఎన్‌ఎంలు అందుబాటులో వుండక ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యసేవలందడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

దీంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ప్రతి గ్రామానికి అత్యవసర వేళల్లో వైద్య సేవలందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెండు, మూడు గ్రామాలకు ఒక ఆరోగ్య ఉపకేంద్రాన్ని నిర్మించింది. ఆరోగ్య ఉపకేంద్రంలో ఏఎన్‌ఎంలు అందుబాటులో ఉండి అత్యవసరమైన పరిస్థితుల్లో రోగులకు ప్రథమ చికిత్సలు నిర్వహించాలి. ప్రభుత్వం నిర్మించిన సబ్‌సెంటర్లకు కాలం చెల్లడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. దీంతో ప్రజలకు అరకొర వైద్యసేవలందుతున్నాయి. చౌడువాడ, లంకవాని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో దాలివలస, కె.సంతపాలెం, ఎ.కోడూరు, ఆనందపురం, ఆర్.వై.అగ్రహారం, పింద్రంగిలతో పాటు మిగిలిన గ్రామాల్లో కూడా ఆరోగ్య ఉపకేంద్రాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.

భవనాలు శిథిలమై ఏళ్లు గడుస్తున్నా వైద్యాధికారులు కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో వైద్యసిబ్బంది ఆయా గ్రామాల్లో అద్దె ఇళ్లల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను నిర్వహిస్తున్నారు. అద్దె భవనాల్లో వసతి సౌకర్యాలు పూర్తి స్థాయిలో లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అద్దె ఆరోగ్య ఉపకేంద్రాల్లో వసతుల లేమి కారణంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు కోటపాడు, ఇతర ప్రాంతాలకు వైద్యం కోసం వెళుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆరోగ్య ఉపకేంద్రాలను మెరుగుపరిచి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

గంజాయి, బెల్ట్‌షాపులపై ప్రత్యేక దృష్టి

అనకాపల్లి డీఎస్పీ కెవి.రమణ


సిబ్బందికి సూచనలు ఇస్తున్న అనకాపల్లి డీఎస్పీ కెవి.రమణ

మాడుగుల: గంజాయి రవాణాతో పాటు మద్యం బెల్ట్‌షాపులపై ప్రత్యేక దృష్టిసారించాలని, వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా మందుగుండు సామగ్రి పేలుళ్లు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అనకాపల్లి డీఎస్పీ కెవి.రమణ పోలీసులను ఆదేశించారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకూ పట్టుకున్న గంజాయి మూటలను పరిశీలించారు. స్టేషన్‌లో ఉన్న పరిసరాలను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే గంజాయి రవాణాపై కూడా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించినట్టు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ ఉమామహేశ్వరరావు, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

స్టార్‌బాయ్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

దేవరాపల్లి: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో స్టార్ బాయ్స్ చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు. కాంప్లెక్స్ ఆవరణలో గోతులుగా ఉన్న వాటిని బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో చదును చేశారు. కాంప్లెక్స్ ఆవరణలో పెరిగిన తుప్పలను తొలగించారు. భవనానికి రంగులు వేశారు. గత ఏడాది ఇదే కాంప్లెక్స్‌ను సుమారు లక్ష రూపాయలు వ్యయం చేసి తీర్చిదిద్దారు. అప్పటి నుంచి కాంప్లెక్స్‌ని తీర్చిద్దేవారు లేక కాంప్లెక్స్ చిందరవందరగా ఉండి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని చూసి స్టార్ బాయ్స్ నడుంబిగించి కాంప్లెక్స్‌ను అద్దంలా తయారుచేశారు. గ్రామ పెద్దలు, వాలేటి నాగరాజు, భవానీ, షూమార్ట్ యజమాని బాలు, స్టార్‌బాయ్స్ పాల్గొన్నారు.


కాంప్లెక్స్‌లో గోతులు కప్పుతున్న స్టార్‌బాయ్స్


కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు


ఎం.కోడూరులో ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద వేడుకలు

నంద్యాలలో టీడీపీ గెలుపుపై నేతల హర్షం

మాడుగుల: నంద్యాలలో జరిగిన శాసనసభ ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీతో గెలుపొందడంపై టీడీపీ మాడుగుల మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాడుగుల బస్టాండ్‌లో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఎం.కోడూరులో టీడీపీ విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. పుప్పాల అప్పలరాజు, దేముడు, ఓంద్రు కృష్ణ, సూర్యనారాయణరాజు, మరువాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

రహదారి వెడల్పునకు నిధులు మంజూరు

చీడికాడ: వరహాపురం నుంచి చీడికాడ వరకూ రోడ్డు వెడల్పునకు నిధులు మంజూరు చేశానని మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. సోమవారం ఆయన చీడికాడ రాగా స్థానిక నాయకులు ఈ విషయమై మంత్రి అయ్యన్నపాత్రుడి దృష్టికి తీసుకువచ్చారు. దీనికి రూ.8 కోట్లు అవసరం కాగా, రూ.3.55కోట్లు తన శాఖ నుంచి మంజూరు చేశానన్నారు. మిగిలిన నిధులు నాబార్డు నుంచి మంజూరు చేస్తానని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు,రెడ్డి సన్యాసినాయుడు, ఎంపీపీ కుచ్చు కళావతి,గండి ముసలినాయుడు, కొల్లి సూరినాయుడు, గండిలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజావాణికి ఆరు దరఖాస్తులు


ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీవో

దేవరాపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ఆరు దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో డి.చంద్రశేఖర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సీహెచ్.రవీంద్రబాబు, వ్యవసాయ అధికారి డి.అప్పారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎన్.నీరజ పాల్గొన్నారు.

కె.కోటపాడులో 13 అర్జీలు

కె.కోటపాడు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 13 అర్జీలందాయని ఎంపీడీవో ఆర్.పూర్ణిమాదేవి తెలిపారు. హౌసింగ్‌కు మూడు, రేషన్‌కార్డుల కోసం మూడు, పింఛన్ల కోసం నాలుగు, ఇతర సమస్యలపై మూడు అర్జీలందాయన్నారు. ఈవోపీఆర్‌డీ ఎస్.అప్పారావు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

దేవరాపల్లి: ఆర్టీసీ సంస్థ అందిస్తున్న సేవలను ప్రయాణికులు వినియోగించుకోవాలని మద్దిలపాలెం డిపో అసిస్టెంట్ మేనేజర్ శిరికి సత్యనారాయణ కోరారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సోమవారం వనితకార్డులు, వికలాంగుల బస్‌పాస్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఆర్టీసీ వనిత కార్డులను తీసుకోవాలన్నారు. ఈ కార్డు ద్వారా 10 శాతం రాయితీపై ప్రయాణం చేయవచ్చునన్నారు. లక్ష రూపాయలు ప్రమాదబీమా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. కార్డు తీసుకున్నవారు 100 రూపాయలు ఆర్టీసీకి చెల్లించాలని, ఈ కార్డు కాలపరిమితి రెండు సంవత్సరాలన్నారు. దేవరాపల్లిలో ఇప్పటివరకూ 70మందికి వనిత కార్డులు మంజూరు చేశారన్నారు. ఏడీసీ సరోజని, ఆర్టీసీ సిబ్బంది వాలేటి నాగరాజు, ఆదిరెడ్డి ఈశ్వరరావు పాల్గొన్నారు.

రెవెన్యూ సహాయకుల వేతనాలు పెంచాలి

దేవరాపల్లి: రెవెన్యూ సహాయకుల వేతనాలు పెంచాలని గ్రామ రెవెన్యూ సహాయకుల మండల అధ్యక్షుడు ఎం.డేవిడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వీఆర్‌ఏలకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న వేతనాల మాదిరిగా మన రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. రిక్రూట్‌మెంట్, వీఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్‌ఏలుగా నియమించాలని, అర్హులందరికీ వీఆర్‌ఏలుగా, నైట్‌వాచ్‌మెన్‌లుగా, అటెండర్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. 10వ పీఆర్‌సీని అమలు చేయాలని, డీఏ రూ.500 ఇవ్వాలని, వేతనాలు 0.10పద్దుపై చెల్లించాలని అన్నారు. ఈ సమావేశంలో వీఆర్‌ఏలు అప్పారావు, వి.దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎడతెరిపి లేని వర్షాలు

- కరకానగెడ్డ, నల్లచెరువు, పెద్ద చెరువులకు గండి
- కొట్టుకుపోయిన పెద్ద చెరువు గట్టు
- పొంగి పొర్లుతున్న గెడ్డలు, వాగులు
- నీట మునిగిన పొలాలు
- రావికమతం, కొత్తకోటల్లో నేలకూలిన రెండిళ్లు

రావికమతం: భారీ వర్షాలకు మండలంలో రెండు ఇళ్లు కూలిపోయాయి. వందలాది ఎకరాల్లో వరిపంట ముంపునకు గురైంది. కొమిరలోని కరకానగెడ్డ, గదబపాలెంలోని పెద్ద చెరువులకు గండి పడింది. చెరువు గట్టు కొట్టుకుపోయింది. నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రావికమతానికి చెందిన రొట్ట నూకాలమ్మ, కొత్తకోట గ్రామానికి చెందిన అడ్డూరి అమ్మన్న అబ్బాయికి చెందిన ఇళ్లు సోమవారం కూలిపోయాయి. ఆ సమయంలో ఆ ఇళ్లల్లో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రమాదమూ జరగలేదు. ఆర్ఐ నూకరత్నం ప్రమాద నష్టాన్ని అంచనా వేశారు. మండలంలోని కొమిర కరగానగెడ్డ కోతకు గురై పంటపొలాల్లో ఇసుక మేటలు వేసింది. జి.చీడిపల్లి నల్లచెరువు ఉప్పొంగడంతో దిగువనున్న జి.చీడిపల్లి, పొన్నవోలులోని వరిపొలాలు నీట మునిగాయి. అద్దెపల్లిగెడ్డ కూడా ఉప్పొంగడంతో పొలాల్లో నీరు చేరింది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి వేసిన పంట చేతకందుతుందో లేదోనన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది.


కరకాన గెడ్డ కోతకు గురవడంతో పొలాల్లో చేరిన నీరు


కొత్తకోటలో కూలిన రేకుల ఇల్లు

విభూది అలంకరణలో స్వయంభూ విఘ్ననాథుడు



చోడవరం టౌన్: గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరుడు సోమవారం విభూది అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ చేకూరి వెంకట శ్రీరామ్మూర్తిరాజు, దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి ఎస్వీ సత్యనారాయణమూర్తి, ఆలయ ప్రధాన అర్చకుడు కొడమంచిలి గణేష్, సకలా సూరిబాబు, బాలగణపతి సేవాసంఘం సభ్యులు పాల్గొన్నారు.

పీఎస్ పేటలో...

మండలంలోని పీఎస్ పేట లక్ష్మీగణపతి ఆలయంలో విఘ్నేశ్వరస్వామికి సోమవారం విశేష పూజలు నిర్వహించారు. రాత్రి 7 గంటలకు శివభక్తబృందంచే శివారాధన నామసంకీర్తన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఆకట్టుకుంటున్న భళ్లాలదేవ విఘ్నేశ్వరుడు



చోడవరం టౌన్: పట్టణంలోని రామ్మోహన్‌రావుపేటలో జయ్‌భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భళ్లాళదేవ (బాహుబలి-1) విఘ్నేశ్వర విగ్రహం పట్టణవాసులను ఆకటుకుంటోంది. విఘ్నేశ్వరుని చూసేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారు. ఇక్కడికి సమీపంలోనే బాహుబలి-2 విఘ్నేశ్వరుని ఏర్పాటు చేయడంతో బల్లాలదేవ విఘ్నేశ్వరునితోపాటు ఆ విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటున్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



చోడవరం రూరల్: మండలంలోని లక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 150 మంది 6వ తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ వి.జగది వీటిని సమకూరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీజే సుందర్‌సింగ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన గదబపాలెం పెద్దచెరువు గట్టు


కోతకు గురైన పెద్దచెరువు గట్టు

వర్షాలకు మండలంలోని గదబ పాలెంలోని పెద్దచెరువు గట్టు కొట్టుకుపోయింది. దీంతో ఈ చెరువు కింద ఉన్న పంట పొలాలు జలమయమయ్యాయి. మండలంలో టి.అర్జాపురం పంచాయతీ శివారు గదబపాలెం మోదమ్మ గుడి వద్ద గల ఈ చెరువుకు పెద్దకొండ, సీతమ్మవాక గెడ్డల నీరు వచ్చి చేరుతుంది ఏమాత్రం వర్షం పడిన ఈ గెడ్డల ద్వారా వర్షపునీరు చాలా ఉధృతంగా చెరువులోకి వచ్చి పడుతుంది. దీంతో నాలుగేళ్లుగా ఏటా ఈ చెరువుగట్టు గండి పడి గట్టు కొట్టుకుపోతుంది. గత ఏడాది సుమారు రూ.18లక్షలతో ఈ చెరువు గట్టును పటిష్ఠపర్చడంతోపాటు సిమెంట్ కాంక్రీట్‌తో రక్షణగోడ నిర్మించారు. నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఈ చెరువులో నీటి ఉధృతి పెరిగి రక్షణగోడపై నీరు పొంగిపొర్లి గట్టు కొట్టుకుపోయింది. దీంతో ఈ చెరువుకు భారీ గండి పడింది. ఈ చెరువుకింద ఉన్న పంటపొలాలు జలమయమయ్యాయి. గదబపాలెం, కొత్తకొట్నాబిల్లి గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

బుచ్చెయ్యపేట, వడ్డాదిల్లో భారీ వర్షం


వడ్డాదిలో వర్షం కురుస్తున్న దృశ్యం

బుచ్చెయ్యపేట : నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చాలా గ్రామాల్లో పంట పొలాలు నీట మునిగాయి. ఆగస్టు నెలలో మొత్తం కురవాల్సిన సాధారణ వర్షపాతం 172 మీమీ కేవలం నాలుగు రోజుల్లో కురిసింది. ఈ వర్షాలకు మండలంలో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి.

156 చెరువులు నీటితో నిండాయి. పల్లపు ప్రాంతాల్లో వరినాట్లు నిలిచిపోయాయి. వరినాట్లు పడిన వడ్డాది, చినప్పన్నపాలెం, మంగళాపురం, గంటికొర్లాం, భట్లోవ, లోపూడి, నిమ్మలోవ, విజయరామరాజుపేట గ్రామాల్లో వంద ఎకరాల్లో వరినాట్లు ముంపునకు గురయ్యాయి. ఈసారి పంట చేతికందుతుందో లేదోనన్న ఆందోళన ఆయా గ్రామాల రైతుల్లో కనిపిస్తోంది. కాగా, బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా సోమవారం బుచ్చెయ్యపేట, వడ్డాదిల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి.

విద్యార్థినులను ఎన్‌ఏఎస్ పోటీ పరీక్షలకు సిద్ధం చేయాలి

- కేజీబీవీ ప్రత్యేకాధికారికి ఎంఈవో సూచన
- సెప్టెంబర్ చివరి వారం, అక్టోబర్ మొదటి వారంలో పరీక్షలు
- విద్యాలయాన్ని తనిఖీ చేసిన అప్పారావు


సరుకుల నిల్వలను పరిశీలిస్తున్న ఎంఈవో అప్పారావు

రావికమతం: నేషనల్ ఎట్యూమెంట్ సర్వే పోటీ పరీక్షలకు విద్యార్థినులను సంసిద్ధులను చేయాలని ఎంఈవో కె.అప్పారావు ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని గర్నికం కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబరు చివరివారం, అక్టోబర్ మొదటి వారంలో నిర్వహించబోయే ఎన్‌ఏఎస్ పోటీ పరీక్షలకు 3, 5, 8 తరగతుల విద్యార్థులు హాజరవుతారన్నారు. తెలుగు, గణితం, సాంఘిక, సామాన్య శాస్త్రాలపై పరీక్షలు రాయాల్సి ఉందన్నారు. ఈ దృష్ట్యా విద్యార్థినులను ఇప్పటి నుంచేఆయా పాఠ్యాంశాల్లో ప్రావీణ్యం పొందేలా తీర్చిదిద్దాలన్నారు. అంతకుముందు విద్యాలయంలోని సరుకుల నిల్వలను, భోజన నిర్వహణ, వంటశాల, మరుగుదొడ్ల నిర్వహణ, తరగతిగదులు, రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాలలో వాడుకనీరు బయటకు పోవడానికి కాలువలు లేవని, ఈ దృష్ట్యా వెంటనే కాలువ, ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ప్రత్యేకాధికారి రాణి ఎంఈవోను కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృసి చేస్తానని ఎంఈవో అప్పారావు హామీ ఇచ్చారు. ఆయన వెంట సీఆర్పీలు రామారావు, శ్యామ్, శ్రీను తదితరులున్నారు.

కాపు సమాఖ్య మండల అధ్యక్షుడిగా వెంకటరమణ


వెంకటరమణకు నియామక పత్రం అందజేస్తున్న కార్పొరేషన్ చైర్మన్ రామానుజయ్య

రోలుగుంట : కాపు సమాఖ్య మండల అధ్యక్షుడిగా బంటు వెంకట రమణ నియమితలయ్యారు. ఈ మేరకు సోమవారం విశాఖలో కాపు కార్పొరేషన్ చైర్మన్ చలమలశెట్టి రామానుజయ్య నియామక పత్రం అందజేశారు. కార్యదర్శిగా సుంకర కృష్ణారావును నియమించారు. కాగా రావికమతం, బుచ్చెయ్యపేట, చోడవరం మండలాల కాపు సమాఖ్య అధ్యక్షులుగా గంటా ఈశ్వరరావు, సుంకర బాబ్జీ, చాలాపు నర్సింగరావులను నియమించారు. రోలుగుంట మండల అధ్యక్షుడు వెంకట రమణ మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ ద్వారా ఈ ఏడాది మండలానికి 160 యూనిట్లు మంజూరయ్యాయన్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నాగాపురం రోడ్డుకు మరమ్మతులు



నాగాపురం రహదారిపై రాతి బూడిద వేయించి, సర్దుతున్న సర్పంచ్ రామారావు

కృష్ణాదేవిపేట: సీహెచ్ నాగాపురం రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో 'నాగాపురం రోడ్డు బురదమయం' అంటూ ప్రచురితమైన కథనానికి సర్పంచ్ కొలగాని రామారావు స్పందించారు. సోమవారమే బురదగా ఉన్న రహదారిపై గ్రావెల్, రాతి బూడిదను వేయించారు. ఈ రోడ్డును తారురోడ్డుగా మార్చేందుకు రూ.1.3కోట్లు మంజూరు చేసి సంగతి తెలిసిందే. ఆ పనులు ప్రారంభంలో రోడ్డుకు ఇరువైపులా చేపట్టిన మట్టి పనులు ప్రస్తుతం సాగడం లేదు. దీంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తాగునీటి సమస్యా తీరింది..

నాగాపురంలో మరమ్మతులకు గురైన తాగునీటి పైపులైన్ల పనులు ప్రారంభమయ్యాయి. సోమవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి సర్పంచ్ రామారావు స్పందించారు. పాత పైపులను తొలగించి కొత్తవాటిని ఏర్పాటు చేయించారు. దీంతో తాగునీటి సమస్య తీరింది. దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

భూ సర్వే రిపోర్టుల పంపిణీ పూర్తి

మాకవరపాలెం:మండలంలో మూడు గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక భూసర్వే రిపోర్టుల పంపిణీ పూర్తయిందని మండల సర్వేయర్ గోవిందరావు తెలిపారు. భూముల రికార్డులు సక్రమంగా లేకపోవడంతో లచ్చన్నపాలెం, తూటిపాల, బూరుగుపాలెం గ్రామాల్లో ఏడాది క్రితం భూసర్వే నిర్వహించినట్టు చెప్పారు. ఈ సర్వేకి 2,300ల మంది రైతులు దరఖాస్తు చేశారన్నారు. ఆయా గ్రామాల్లో 30 మంది సర్వేయర్లతో ఐదు నెలలు పాటు సర్వే చేశామన్నారు. వారం రోజులుగా రైతులకు సర్వే రిపోర్టులు పంపిణీ చేశామన్నారు. వాటి ఆధారంగా భూములను ఆన్‌లైన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన చెప్పారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

మాకవరపాలెం: మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో జ్వరాలు ప్రబలకుండా సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి శ్రావణిలక్ష్మి తెలిపారు. వర్షాలు కురుస్తుండడంతో గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మురుగు కాలువలు శుభ్రం చేయాలని, తాగునీటి పథకాల్లో క్లోరినేషన్ చేయించాలన్నారు. దగ్గు, జ్వరం, జలుబు వంటి సూచనలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ప్రతిఒక్కరూ గోరు వెచ్చని నీటిని తీసుకోవాలన్నారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నర్సీపట్నం టౌన్: స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం ఈనెల 30న మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామని కమిషనర్ జె.సురేంద్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. 27వార్డుల కౌన్సిలర్లు హాజరుకావాలన్నారు.

నేడు ఉపాధిహామీపై ప్రజావేదిక

గొలుగొండ: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి 2016-17లో నిర్వహించిన పనులకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక నిర్వహించనున్నామని ఎంపీడీవో సువర్ణరాజు తెలిపారు. 2016-17లో రూ.11 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. దీనిపై కార్యాలయ ఆవరణలో ఉదయం పది గంటలకు ప్రజావేదిక జరుగుతుందన్నారు.

పట్టణంలో పడకేసిన పారిశుధ్యం

పొంచి ఉన్న సీజనల్ వ్యాధుల ముప్పు

వరుస వర్షాలతో అధ్వానం

మురుగుకాలువల్లో చెత్తాచెదారం

పారిశుధ్య పనులకు చాలని కార్మికులు

నర్సీపట్నం టౌన్:

మురుగు సమస్య పురప్రజల పాలిట శాపంగా మారుతోంది. రూ.కోట్లు వెచ్చించి పాలకులు పట్టణంలో సిమెంట్ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు జరిగేలా చర్యలు చేపట్టినా ఫలితం కానరావడం లేదు. పురపాలక సంఘంలోని 27వ వార్డులోని సుమారు 65 వేలకు పైగా జనాభా ఉన్నారు. మురుగు కాలువల నిర్మాణాలు కొంతవరకు జరిగినా వాటిలో చెత్తాచెదారం పేరుకుని మురుగు ముందుకు కదలడం లేదు. ఎక్కడ పడితే అక్కడే తిష్ఠ వేయడంతో పరిసరాలు దుర్వాసనతో వెదజల్లుతున్నాయి. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన మురుగు కాల్వలు దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. నిధులు వినియోగించాలనే ధ్యేయంతో అధికారులు, పాలకులు నిర్మాణాలు చేస్తున్నారే తప్ప ప్రణాళిక ప్రకారం చేయించడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పారుదలకు అడ్డంకిగా చెత్త...చెదారం...

జూలై నుంచి సెప్టెంబర్ వరకు తరచూ వర్షాలు కురుస్తుంటాయి. మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారంతో మురుగు నీరు నిల్వ ఉంటున్నాయి. దీంతో అక్కడ దోమలు వృద్ధి చెందుతున్నాయి. ఫలితంగా పట్టణవాసులు వ్యాధుల బారిన పడుతున్నారు. గతంలో పట్టణంలో పారిశుధ్య సమస్యతో డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు విజృంభించాయి. అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు పాలకులు, అధికారులు పారిశుధ్యంపై దృష్టిసారించాల్సి ఉంది. లేకుంటే దోమకాటుకు గురైన పట్టణ వాసులు వ్యాధుల బారిన పడక తప్పదు.



రెల్లివీధి కాలనీలోని కాలువలో నిండిపోయిన మురుగునీరు

నిధులు నిరుపయోగం

మున్సిపల్ అధికారులు పారిశుధ్యం మెరుగుకు ఏటా రూ.లక్షలు ఖర్చు చేసినా ఫలితం ఉండడం లేదు. మురుగు కాలువల్లో పూడిక తీసేందుకు సరిపడా కార్మికులు లేకపోవడంతో పారిశుధ్యం అధ్వానం అవుతున్నది. పూడిక తీసిన తర్వాత కాలువల్లో పేరుకున్న వ్యర్థాలు తొలగించేలా చర్యలు చేపట్టడంలోనూ విఫలమవుతున్నారు. ప్రజాప్రతినిధులు వార్డులలో పర్యటించేటపుడు హడావిడిగా సున్నం చల్లిస్తున్నారు. అలాగే వార్డులలో శుభకార్యాలు చేసుకునే వారు అధికారులకు సమాచారం అందిస్తే పరిసరాలు శుభ్రం చేయించి రోడ్డుకు రెండువైపులా సున్నం చల్లించి చేతులు దులుపుకుంటున్నారు. పట్టణంలోని మురుగుకాలువల్లో దోమల నివారణ మందు పిచికారీ, ఫాగింగ్ చేయించడం వంటివి లేనేలేవంటూ ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి.



పాత సంతబయలులో ఇంటి మధ్య నిల్వ ఉన్న మురుగు నీరు

ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం

జె.సురేంద్ర, మున్సిపల్ కమిషనర్, నర్సీపట్నం



పట్టణాన్ని పట్టిపీడిస్తున్న మురుగు కాలువల సమస్య పరిష్కరించేందుకు వేసవిలో పూడిక పనులు చేయించాం. అయినప్పటికీ పలుచోట్ల చెత్తాచెదారం పేరుకుపోయి పారుదలకు అడ్డంకిగా మారుతున్నట్టు గుర్తించాం. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. 27వార్డులలో ఫాగింగ్ చేసేలా సన్నాహాలు చేస్తున్నాం. పారిశుధ్య కార్యక్రమాలు పూర్తిస్థాయిలో చేయించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. అలాగే మురుగు కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా ప్రజలు అధికారులకు సహకరించాలి.

వరి పొలాలు జలమయం

మాకవరపాలెం: రెండు రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు పల్లపు ప్రాంతాల్లో వరినాట్లు మునిగిపోతున్నాయి. సోమవారం ఉదయం నుంచి రెండు గంటలపాటు భారీ వర్షం కురవడంతో మాకవరపాలెం, తామరం, గిడుతూరు, మల్లవరం, నారాయణరాజుపేట, పీపీఅగ్రహారంల్లోని పల్లపు ప్రాంతాల్లో వరినాట్లు పూర్తిగా నీటితో నిండిపోయాయి. ఎడతెలిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో పొలం పనులకు అవరోధం ఏర్పడింది. ఇటీవల కురిసిన వర్షాలకే కొండగెడ్డలు, సాగునీటి కాలువలతోపాటు చెరువులు, రిజర్వాయర్లు పూర్తిగా నిండాయి. సోమవారం కురిసిన వర్షానికి పొలాల్లో నీరు భారీగా చేరడంతో పల్లపు ప్రాంతాల్లో వరినాట్లు వేయలేదు. భారీ వర్షాలతో మెట్ట ప్రాంతాల్లో దమ్ములు 70 శాతం పూర్తయినట్టు వ్యవసాయాధికారి హేమ తెలిపారు.



మాకవరపాలెంలో కురుస్తున్న వర్షం

పలు గ్రామాల్లో వర్షం

నర్సీపట్నం రూరల్: మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆగుతూ.. పడుతూ వర్షం కురుస్తూనే ఉంది. నర్సీపట్నంతోపాటు చెట్టుపల్లి, పెదబొడ్డేపల్లి, గబ్బాడ, తదితర గ్రామాల్లో పడిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. రోడ్డుపై నీరు ఎక్కువగా చేరడంతో చిత్తడి చిత్తడిగా మారి పాదచారులు నడవడానికి తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. సరుగుడు, చెరకు, అరటి రైతులకు మేలు చేకూరనుంది.



పెదబొడ్డేపల్లి రహదారిపై చేరిన వర్షపు నీరు

మీకోసం దరఖాస్తులపై తక్షణ చర్యలు

ఆర్డీవో కె.సూర్యారావు

నర్సీపట్నం రూరల్: మీకోసం కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలలని డివిజన్‌లోని అన్నిశాఖల అధికారులకు ఆదేశాలు జారీచేశామని ఆర్డీవో కె.సూర్యారావు అన్నారు. సోమవారం జరిగిన మీకోసంలో పలు సమస్యలపై ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. ఎస్.రాయవరం మండలం దేవళ్లపాలెంకు చెందిన వాడ్ర సింహాచలం వాకపాడు రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 311లో 2.71 సెంట్లు ప్రభుత్వ భూమిని తన తల్లికి ఇచ్చారని, ఆ భూమి నేవీ భూసేకరణలో పోయిందని, ప్రభుత్వం మాత్రం నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. డి-ఫారమ్ పట్టా భూమికి నష్టపరిహారం ఇప్పించాలని బాధితులు కోరారు. అలాగే పలువురు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పింఛన్లు మంజూరు చేయాలని వినతిపత్రాలు అందజేశారు.

సామాజిక తనిఖీలో వీఆర్‌పీ అవినీతిపై వాగ్వాదం

కృష్ణాదేవిపేట: గొలుగొండ మండలం చోద్యంలో సోమవారం నిర్వహించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభలో వాగ్వాదం చోటుచేసుకుంది. స్థానిక వీఆర్‌పీ రూ.15 లక్షల వరకు అవినీతికి పాల్పడ్డారని ఎంపీటీసీ నాతిరెడ్డి అప్పలనాయుడు తగిన ఆధారాలతో ప్రస్తావించారు. దీంతో గ్రామంలో వీఆర్‌పీకి మద్దతుగా గ్రామపెద్దలు నిలవడంతో ఎంపీటీసీ సభ్యుడికి, గ్రామపెద్దలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. గ్రామసభలో కూడా వీఆర్‌పీ అవినీతికి సంబంధించిన ఆధారాలను అధికారులకు ఎంపీటీసీ సభ్యుడు అందజేశారు. వీఆర్‌పీపై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ గ్రామసభలో సర్పంచ్ కె.లక్ష్మి, ఏపీఎం సుప్రియ, ఉప సర్పంచ్ ప్రభాకర్, ఎంపీడీవో సువర్ణరాజు, డీఆర్‌పీ సూర్యనారాయణ, పెద్దల శేషు, బాబ్జి, ధర్మరాజు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముమ్మరంగా వరినాట్లు

- మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు
- పొలాల్లోకి చేరిన నీరు


సుంకపూర్‌లో నారు కట్టలు కడుతున్న మహిళలు

కోటవురట్ల: మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వరినాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పొలాల్లోకి నీరు చేరింది. అలాగే వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. సోమవారం కూడా రోజంతా చిరుజల్లులు పడ్డాయి. ప్రస్తుతం ఉభాలు ప్రారంభించారు. ఒకేసారి ఉడుపులు ప్రారంభం కావడంతో కూలి రేటు పెరిగిందని పలువురు రైతులు తెలిపారు. ఉడుపులకు వచ్చే మహిళకు గత ఏడాది రోజూకు వంద నుంచి 125 రూపాయలు చెల్లించేవారు. ఈ ఏడాది మహిళకు రోజూవారి కూలి 175 నుంచి 200 రూపాయలు చెల్లిస్తున్నారు. మండలంలో గత ఏడాది 1300 హెక్టార్లలో వరిసాగు చేయగా, ప్రస్తుతం ఈ ఏడాది వరి సాగు పెంచేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు ఈ ఏడాది 1400 హెక్టార్లులోను పైగా సాగుచేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారు.

అధ్వానంగా రహదారి

- ఉపమాక-మనబాలవానిపాలెం రోడ్డు గోతులమయం
- చెరువును తలపిస్తున్న వైనం
- రాకపోకలకు పాదచోదకుల అవస్థలు


చెరువును తలపిస్తున్న రహదారి

నక్కపల్లి : మండలంలోని ఉపమాక గ్రామం నుంచి మనబాలవానిపాలెం మట్టి రహదారి దయనీయంగా మారింది. చినుకుపడితే ఈ మట్టిరోడ్డు చెరువును తలపిస్తుంది. అడుగడుగునా గోతులమయం కావడం వల్ల ఏ మాత్రం వర్షం పడినా రోజుల తరబడి నీరు ఈ గోతుల్లో నిలిచిపోతోంది. ఉపమాక దేవస్థానం స్వామివారి పుష్ప తోటకు ఆనుకుని మనబాలవానిపాలెం రోడ్డు ఉంది. సుమారు కిలోమీటరుకు పైగా దూరం ఉన్న ఈ రహదారి మరమ్మతులు చేపట్టకపోవడం, గోతులు పూడ్చకపోవడంతో దయనీయంగా మారింది. జాతీయ రహదారి నుంచి ఉపమాక మీదుగా మనబాలవానిపాలెంతోపాటు పలు గ్రామాలకు వెళ్లడానికి ఇదే ప్రధాన రహదారి. అలాగే నక్కపల్లి హైస్కూల్‌లో చదివే విద్యార్థులు కూడా ఇదే రహదారిపై రాకపోకలు చేస్తున్నారు. రోడ్డంతా బురదమయం కావడంతో రాకపోకలకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే అనేక సార్లు ద్విచక్ర వాహనదారులు చిన్నచిన్న ప్రమాదాలకు గురయ్యారు. రాత్రి వేళ రోడ్డుపై రాకపోకలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నారు.

ఇప్పటికైనా ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఈ రహదారి గోతులను పూడ్చాలని పలువురు కోరుతున్నారు. మట్టి రోడ్డుకు బదులు బీటీ రోడ్డు నిర్మించాలని ఈ రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఉపమాక ఎంపీటీసీ మాజీ సభ్యుడు మనబాల తాతారావు మాట్లాడుతూ ఆలయ అధికారులు రోడ్డు నిర్మిస్తారన్న ప్రతిపాదన ఉన్నందున ఎటువంటి మరమ్మతులు చేపట్టలేదన్నారు. లేకుంటే తాము పంచాయతీ నిధులతో మరమ్మతు పనులు చేపట్టేవాళ్లమని చెప్పారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంగబాబు


మాట్లాడుతున్న గంగబాబు

కోటవురట్ల: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు నగిశెట్టి గంగబాబు అన్నారు. సోమవారం ఆయన కోటవురట్లలో విలేకరులతో మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బీజేపీని గెలిపిస్తారన్నారు. ప్రధాన మోదీ ప్రవేశపెట్టిన పథకం జనధన్ యోజన పథకం ప్రారంభమై నేటికి మూడు సంవత్సరాలు పూర్తయిందన్నారు. సమావేశంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు నక్కా సత్యనారాయణ, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు లోకవరపు బెన్నయ్య నాయుడు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీకాలు


టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

నక్కపల్లి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. మీజిల్స్-రూబెల్లా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రభుత్వం 9 నెలల నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సున్న పిల్లలందరికీ వ్యాక్సిన్ వేస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎం.పద్మావతి మాట్లాడారు. ఈ టీకాల వల్ల విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని, అనేక రుగ్మతలు దరి చేరకుండా కాపాడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగు పండిట్ ఎన్‌వీఎస్ ఆచార్యులు, ఏఎన్‌ఎం బాల తదితరులు పాల్గొన్నారు.

మంగవరం కాలువ గట్టు మరింత పటిష్టం


కాలువ గట్టును పరిశీలిస్తున్న డీఈ

పాయకరావుపేట : పాయకరావుపేట వద్ద తాండవ నదిపై ఉన్న ముఠా ఆనకట్ట నుంచి ఉన్న మంగవరం కాలువ గట్టు మరింత పటిష్టతకు చర్యలు తీసుకుంటామని ఎలమంచిలి జలవనరుల శాఖ డివిజన్ డీఈ బీవీవీఎస్‌ఎస్ ప్రసాదరావు అన్నారు. సోమవారం మంగవరం కాలువకు గండిపడిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2012లో సంభవించిన నీలం తుపానుతోపాటు ఆ తరువాత పడిన భారీ వర్షాలకు ముఠా ఆనకట్టతోపాటు మంగవరం కాలువల గట్టు కొట్టుకుపోగా, నది వైపు సీసీ గోడ నిర్మించి ఏటా ఖరీఫ్‌లో నీరు సరఫరా చేస్తున్నామన్నారు. కాలువ గట్టు బలహీన పడి ఇటీవల నీటి ఉధృతికి గండిపడిందన్నారు. మరోమారు గండి పడకుండా కాలువ గట్టు ఇరువైపులా బ్యాంకింగ్‌తో పటిష్టపరుస్తామని తెలిపారు. ఆయనతోపాటు ఏఈ సత్యనారాయణదొర భూమి కాలువ నీటి సంఘం అధ్యక్షుడు గెడ్డం రమేష్, వెలుగుల నూకరాజు, సుంకర అప్పారావు తదితరులున్నారు.

గ్యాస్ పైపులైన్ ఏర్పాటుపై రైతుల ఆందోళన

తహసీల్దార్‌కు ఫిర్యాదు


తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న రైతులు

నక్కపల్లి : మండలంలోని గొడిచెర్ల గ్రామ పొలాల్లో ఒక గ్యాస్ కంపెనీ పైపులైన్లు ఏర్పాటు చేస్తుందని నోటీసులు జారీ చేయడంతో రైతులు ఆందోళన చెందారు. ఇందుకు సంబంధించి కాకినాడ వచ్చి తమ అభిప్రాయాలను తెలియజేయాలని ఆ కంపెనీ వీఆర్‌ఓ ద్వారా నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు సోమవారం నక్కపల్లి మాజీ ఉప సర్పంచ్ వీసం నానాజీ ఆధ్వర్యంలో గొడిచెర్లకు చెందిన రైతులు చంద్రయ్య, మోటమర్రి భద్రయ్య, పి.శ్రీను, కేశనగుర్తి శాంతకుమారి, పిల్లి గోవింద్, పొన్నాడ బాబూరావు, నాగేశ్వరరావు తదితరులు తహసీల్దార్‌ను కలిసి నోటీసులు గురించి ఫిర్యాదు చేశారు. తమకు తెలియకుండా తమ పొలాల్లోనూ గ్యాస్ పైపులైన్లు ఏర్పాటు చేయడమేమిటి? దానికి తమ అభిప్రాయాలను తెలియజేయడానికి కాకినాడ రమ్మని నోటీసులివ్వడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాలేదని వాపోయారు. వీఆర్వో తమకు నోటీసులు ఇచ్చారన్నారు. ఈ విషయాన్ని తాను పరిశీలించి సంబంధించి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడుతానని తహసీల్దార్ అమ్మాజీ అన్నారు.

ఒకటో తేదీన సీపీఎస్ మిలీనియం మార్చ్


వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

కోటవురట్ల: అమరావతిలో ఈ నెల ఒకటో తేదీన సీపీఎస్ మిలీనియం మార్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీన్ని విజయవంతం చేయాలని మండల ఉపాధ్యాయులు సంఘాల ప్రతినిధులు హరికృష్ణ, లచ్చబాబు, ఆర్.ప్రతాప్‌కుమార్ కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పోస్టర్‌ను పీఆర్‌టీయూ నాయకులు డి.సీతారామరాజు, శిరీషా, ఎంఈవో ఎల్.జె.వై.దాసు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్లా, మండల ప్రధాన కార్యదర్శి ఎల్ వెంట్రారావు, మండల గౌరవ అధ్యక్షులు వి.ఎన్. హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు మార్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

నక్కపల్లి : మండలంలోని రాజయ్యపేట గ్రామంలోని సర్వే నెంబరు 289/2లో ఏడు ఎకరాల జిరాయితీ భూమిని ఆన్‌లైన్ చేయకుండా, రికార్డులు మార్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామానికి చెందని రజక కుటుంబీకులు కోరారు. సోమవారం తహసీల్దార్ రాణీ అమ్మాజీని కలిసి వారు తమ గోడు వెలిబుచ్చారు. రాజయ్యపేట గ్రామానికి చెందిన 30 రజక కుటుంబాలకు పూర్వం సర్వే సెటిల్‌మెంట్ ద్వారా ఏడు ఎకరాల జిరాయితీ భూమి వుందన్నారు. 2015 సెప్టెంబర్‌లో అప్పటి కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోగా అధికారుల ఆదేశాల మేరకు చలానాకట్టామన్నారు. తమ భూములను ఆన్‌లైన్ చేయమని అధికారులు ఆదేశించినా ఇప్పటి వరకూ ఆన్‌లైన్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వున్న ఆధారాలను పరిశీలించి భూములను తమ పేర ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వారు కోరారు. ఈ విషయం పరిశీలించిచర్యలు తీసుకుంటానని తహసీల్దార్ రాణీ అమ్మాజీ హామీ ఇచ్చారు.



తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్యకర్తలు

ప్రజా సమస్యలపై సీపీఎం ధర్నా

అచ్యుతాపురం : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకుడు కర్రి అప్పారావు డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఆ పార్టీ నాయకులు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, మహిళా రిజర్వేషన్ చట్టాన్ని చట్ట సభల్లో అమలు చేయాలని, నిరద్యోగులకు భృతి ఇవ్వాలని, ఉపాధి పనుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే సెజ్ నిర్వాసితులకు పరిశ్రమల్లో ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలని చెప్పారు. అనంతరం తహసీల్దార్ రవికుమార్‌కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రొంగలి రాము, కొవిరి అప్పలరాజు, కె. సోమునాయడు, చోడిపల్లి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

వుడా స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

మునగపాక : మునగపాకలో వుడాకు కేటాయించిన స్థలాన్ని సర్పంచ్ అండతో కొందరు ఆక్రమించుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీడీవో శాంతలక్ష్మికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు పెంటకోట సోంబాబు మాట్లాడుతూ 2003లో మునగపాక పంచాయతీలోని 49.67 సెంట్ల స్థలాన్ని వుడాకి అప్పగించగా, వుడా అధికారులు రాహుల్ కళ్యాణ మండపాన్ని నిర్మించారని చెప్పారు. ప్రస్తుతం అక్కడ ఖాళీగా ఉన్న స్థలాన్ని సర్పంచ్ నిబంధనలకు విరుద్ధంగా వేరొకరికి ఇచ్చారని ఆరోపించారు. ఈ మేరకు సర్పంచ్‌పైన, ఆక్రమణ దారుడిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేశ్వరరావు, నారాయణ, వేగి వీరునాయుడు, భవానీ, తదితరులు ఉన్నారు.

- అచ్యుతాపురం జంక్షన్‌లో అస్తవ్యస్తంగా ట్రాఫిక్
- నిత్యం స్తంభించిపోతున్న వాహనాలు
- ఇబ్బందుల్లో వాహనచోదులు
- నియంత్రణలో పోలీసులు విఫలం



ఎవరి 'దారి' వారిదే..!

అచ్యుతాపురం రూరల్ : అచ్యుతాపురం జంక్షన్‌లో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా తయారైంది. సెజ్‌లోని వివిధ కంపెనీలకు వెళ్లే వాహనాల రాకపోకల వల్ల ఇక్కడ నిత్యం రద్దీ నెలకొంది. ఈ సమయంలో ఎవరి దారి వారిదే. ఎవరు ఎటువైపు నుంచి వెళ్తున్నారో తెలియదు. ప్రత్యామ్నాయ మార్గాలు లేక మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు, అలాగే రాత్రి 10.30 నుంచి 11 గంటల వరకు ట్రాఫిక్ ఇబ్బందికరంగా ఉంటోంది. ఇది అటు పోలీసులకు, ఇటు వాహనచోదకులకు సవాలుగా మారుతోంది. ఒకేసారి వందల వాహనాలు చేరడంతో జంక్షన్ గజిబిజీగా మారిపోతోంది. పోలీసులు ట్రాఫిక్ నియంత్రిస్తున్నప్పటికీ జంక్షన్ చిన్నది కావడంతో ఇబ్బందులు తప్పడం లేదు. దీనికితోడు డ్రైవర్లు వేగం నియంత్రించే పరిస్థితి లేదు. పలుమార్లు పోలీసులు వారికి సమావేశాలు ఏర్పాటు చేసి, అవగాహన కల్పిస్తున్నా..ట్రాఫిక్ కష్టాలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. ఉద్యోగులను సమయానికి విధులకు తీసుకువెళ్లే క్రమంలో పలుమార్లు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అయినా ఎవరిలోనూ మార్పు రావడం లేదు.

బస్సులు తిరగడం కష్టం

అచ్యుతాపురం జంక్షన్‌లో అనకాపల్లి నుంచి వచ్చే బస్సులకు పెద్దగా ఇబ్బంది లేదు. కేవలం విశాఖ వైపు నుంచి ఎలమంచిలి వైపు నుంచి వచ్చే బస్సులు తిరగడానికి ఇక్కడ రోడ్డు సరిపోవడం లేదు. ప్రత్యామ్నాయ రహదారులు కూడా లేకపోవడంతో జంక్షన్ మీదుగా వాహనాలు వెళ్లడం తప్పనిసరి అయ్యింది. దీనికి తోడు అప్పుడప్పుడు కంపెనీలకు వెళ్లే భారీ వాహనాలు కూడా ఇటు వెళ్లడంతో ట్రాఫిక్ ఇబ్బందులు అధికమవుతున్నాయి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్‌ను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

జంక్షన్‌ను విస్తరించాలి

కొమ్మోజు ఈశ్వరరావు, చోడపల్లి పంచాయతీ



అచ్యుతాపురం జంక్షన్‌ను వెడల్పు చేయాల్సి ఉంది. గతంలో ట్రాఫిక్ నియంత్రణకు రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. కానీ ఇప్పటివరకు ప్రజాప్రతినిధులు, అధికారులు దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

డ్రైవర్లు సహకరించాలి

ఎస్‌కె మునాఫ్, ట్రాఫిక్ ఎస్ఐ



డ్రైవర్లు వేగంగా వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. సమయపాలన వల్ల ఉద్యోగులు తొందర పెడుతుండ డంతో వారు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. దీని వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఒక డ్రైవర్ నిబంధన ఉల్లంఘిస్తే వరుసగా అన్ని బస్సులు ఆగిపోవాల్సి వస్తుంది.


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీడీఓ శాంతలక్ష్మి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

మునగపాక : సీజనల్ వ్యాధులపై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎంపీడీవో శాంతలక్ష్మి సూచించారు. సోమవారం ఆమె తన కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో వీధుల్లో చెత్త నిల్వ లేకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టి, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. దీనికి పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సహకరించాలని తెలిపారు.

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం


మాట్లాడుతున్న ఎస్ఐ స్వామినాయుడు

మునగపాక : విద్యార్థులు క్రమశిక్షణతో చదివినప్పుడే ఉన్నత శిఖరాలు అధిరోహించగలరని ఎస్ఐ స్వామినాయుడు అన్నారు. సోమవారం మునగపాకలోని నేషనల్ జూనియర్ కళాశాలలో ర్యాగింగ్ నిషేధంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.విద్యార్థులు దూడుకు ప్రవర్తన మానుకోవాలని, చదువుకొనే సమయంలో కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్తులో అంధకారం అవుతుందని తెలిపారు. క్రమశిక్షణ తో మెలిగితే మంచి ఫలితాలు పొందవచ్చునని సూచించారు.

నంద్యాల ఓటమి వైసీపీకి గుణపాఠం

- మునగపాక ఎంపీపీ మంజు
- నియోజకవర్గంలో టీడీపీ సంబరాలు
- పార్టీ కార్యాలయాల వద్ద సందడి

ఎలమంచిలి/రూరల్ : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందడంతో పార్టీ నాయకులు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ సంబరాలు చేశారు. ఎలమంచిలి పట్టణంతో పాటు పెదపల్లి వార్డులో నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచి, బాణసంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొద్దపు శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుప్తా, రమణ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏటికొప్పాకలో టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు కాండ్రకోట చిరంజీవి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు దారా పోలిశెట్టి, కోరిబిల్లి రమణ, మేడేటి రాజు, బొద్దపు రాధాకృష్ణ, పాల్గొన్నారు.

మంచే విజయం సాధించింది : ఎంపీపీ

మునగపాక : నంద్యాల ఎన్నికలో ఓటమి వైసీపీకి గుణపాఠమని ఎంపీపీ ఆడారి మంజు అన్నారు. అక్కడి ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించడంతో పార్టీ కార్యకర్తలు సోమవారం మునగపాకలో సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజా మద్దతు ఉందని నంద్యాల ఉప ఎన్నిక రుజువు చేసిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు శ్రీను, డి. ముసిలినాయుడు, దొడ్డి శ్రీనివాసరావు, సూరిశెట్టి రాము, మళ్ల వరహా నరసింగరావు, మారిశెట్టి వెంకటరమణ, బొడ్డేడ రామచంద్రరావు, ఆడారి అబ్బాయినాయుడు, గణేష్, ఆడారి గోవింద్, పాల్గొన్నారు.


ఏటికొప్పాకలో స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు

రాంబిల్లిలో తెలుగుతమ్ముళ్ల ఆనందం

రాంబిల్లి : రాంబిల్లిలోనూ తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరిపారు.ముందుగా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రంగనాయకులు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు హరిపురం జంక్షన్‌లోని ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంచుకొని బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు దిన్‌బాబు, యువ నాయకుడు రాజు, కె. తిరుపతిరావు, లాలం రమణ, కోఆప్షన్ సభ్యుడు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


అచ్యుతాపురంలో నేతల ఆనందం

అభివృద్ధికి పట్టం కట్టిన నంద్యాల

అచ్యుతాపురం రూరల్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలే నంద్యాల ఉప ఎన్నికలో విజయానికి కారణమని ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు అన్నారు. ఎన్నికలో గెలు పొందడంతో ఇక్కడ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు,బైలపూడి రామదాసు, సూర్యనారాయణ, శివ అప్పారావు, పాల్గొన్నారు.


మునగపాక పార్టీ కార్యాలయంలో ఆనందం



రాంబిల్లిలో ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద కార్యకర్తల సందడి

తెలుగు తమ్ముళ్లలో నంద్యాల జోష్

ఉప ఎన్నికల్లో ఘన విజయంపై సంబరాలు



అనకాపల్లి పట్టణంలో జరిగిన వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్ / కశింకోట రూరల్ : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు సోమవారం సంబరాల్లో మునిగి తేలారు. అనకాపల్లి, కశింకోటలలో జరిగిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ హాజరై తొలుత ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నంద్యాల గెలుపు ప్రతిపక్షానికి చెంప పెట్టుగా పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వ పని తీరుకు ఈ గెలుపు నిదర్శనమన్నారు. వైసీపీ అధినేత జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా ఓటర్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటే నిలిచారన్నారు. కాకినాడ మున్సిపల్ ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీతో టీడీపీ గెలుపొందడం తథ్యమన్నారు. అనకాపల్లిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు, డాక్టర్ కేకేవీఏ నారాయణరావు, డాక్టర్ కేవీ సత్యవతి, డాక్టర్ కె.విష్ణుమూర్తి, మళ్ల సురేంద్ర, తాకాశి ఉమామహేశ్వరరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల వెంకటరావు, మలసాల కుమార్‌రాజా తదితరులు పాల్గొన్నారు. కశింకోటలో జరిగిన వేడుకల్లో అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళీధర్, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు, పెంటకోట రాము, టీడీపీ నాయకులు వేగి గోపీకృష్ణ, కుమార్‌రాజా, పంచదార్ల సూరిబాబు, ఆడారి నర్సింగరావు, కలగా సోమేశ్వరరావు, కరక రాజు, గొంతిన లోవ అప్పారావు, గొంతిన శ్రీనివాసరావు, పెంటకోట తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఒకటి నుంచి గౌరీ గ్రంథాలయ వార్షికోత్సవం



ప్రచార బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

అనకాపల్లి రూరల్ : గవరపాలెంలో గల గౌరీ గ్రంథాలయ వార్షికోత్సవాన్ని సెప్టెంబర్ ఒకటి నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్టు గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు ఇందుకు సంబంధించిన బ్యానర్లు, పోస్టర్లను సోమవారం ఇక్కడ ఆవిష్కరించి మాట్లాడారు. సెప్టెంబర్ ఒకటిన 6, 7, 8 తరగతుల విద్యార్థులకు స్వదేశీ ఉత్పత్తులు సమర్థనీయమా? కాదా? అంశంపై, 9, 10 తరగతుల విద్యార్థులకు భారతీయ సంస్కృతి- పెరుగుతున్న వృద్ధాశ్రమాలు అనే అంశంపై డిబేట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు గ్రంథాలయ లైబ్రేరియన్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షుడు మళ్ల సత్యనారాయణ, వేడుకల సమన్వయకర్త మళ్ల బాపునాయుడు, ప్రోగ్రాం కన్వీనర్ కాండ్రేగుల జగ్గారావు, ఉపాధ్యక్షులు బొడ్డేడ ఆదిబాబు, దాడి రవికుమార్ పాల్గొన్నారు.

ట్రైబల్ వలంటరీ టీచర్లకు ముగిసిన శిక్షణ



వలంటరీ టీచర్లకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

కొత్తూరు : సుందరయ్యపేట పంచాయతీ శివారు అచ్చియ్యపేటలో శ్రీనివాస చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రైబల్ వలంటరీ టీచర్లకు ఏర్పాటైన స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. ఏజెన్సీ పాంతాల్లోని ప్రజా చేతన, నిసర్గ ఆర్గనైజేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శంకరన్ తాతా ఆటల బడి విద్యా కేంద్రాల్లో పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఆట, పాటల ద్వారా పాఠ్యాంశాలు భోదించే అంశాలపై మెలకువలు నేర్పారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాలతో పిల్లలకు విద్యా భోదన చేయాలని శ్రీనివాస ఫార్మ్ లీడ్ సీఎస్ఆర్ శ్రీనివాస్ సూచించారు. విద్యా నిపుణులు విద్యా రాఘవన్, సూర్య ప్రభ, ప్రజా చేతన కార్యదర్శి మారుతి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'నాలుగు వారాలుగా విద్యార్థులకు అందని గుడ్లు'

అనకాపల్లి రూరల్ : అక్కిరెడ్డివానిపాలెం పంచాయతీ తారకరామా కాలనీ ప్రాథమికోన్నత పాఠశాలకు నాలుగు వారాలుగా గుడ్లు సరఫరా కావడం లేదని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మారావు, ఎస్ఎంసీ చైర్మన్ సాలాపు ఈశ్వరరావు తెలిపారు. దీంతో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు గుడ్లు అందించడం లేదన్నారు. గుడ్లు సరఫరా అయ్యేలా ఎంఈవో చర్యలు తీసుకోవాలని కోరారు.

'ప్రజావాణి'లో రేషన్ కార్డు కోసం దరఖాస్తు

కశింకోట రూరల్ : ఇక్కడి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఒక దరఖాస్తు అందినట్లు తహసీల్దార్ ప్రసాద్ తెలిపారు. కశింకోట పంచాయతీ నుంచి రేషన్‌కార్డు ఇప్పించాలని ఒకరు దరఖాస్తు చేసినట్టు చెప్పారు.

కేజీబీవీ ఉపాధ్యాయుల వేతనాలు సరిచేయాలి

అనకాపల్లి టౌన్ : రాష్ట్రంలోని కేజీబీవీ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు వేతనాల పెంపులో అన్యాయం జరిగిందని యూటీఎఫ్ ప్రతినిధులు జాజులు, దేవి, విజయ, నాగదేవి, లక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నెల రోజుల క్రితం విద్యాశాఖ మంత్రి జీతాల ఫైలుపై సంతకం చేసిన వేతనాలకు, ప్రస్తుతం అమలు చేస్తున్న వేతనాలకు బాగా వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. తక్షణమే దీనిని సరిచేయాలని కోరారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవు దినాలు మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు, సిబ్బందికి వైద్య సౌకర్యం అందుబాటులోకి తేవడంతో పాటు అపరిష్కృత సమస్యల పరిష్కరించాలని కోరారు.

ఘనంగా సర్వారావు జన్మదిన వేడుకలు



అనకాపల్లి : పట్టణ నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షుడు చాగంటి సర్వారావు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన న్యూకాలనీలోని శ్రీయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంపలి శివప్రసాద్, బొద్దపు కిరణ్, కాండ్రేగుల భాను, యాండ్ర జనార్ధన్, దొడ్డి మాణిక్యాలనాయుడు, సూర్యం, వానపల్లి రమణ, దొడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'ఏఎంఏఎల్'లో ఉత్సాహంగా క్రీడా పోటీలు



కొత్తూరు : ఏఎంఏఎల్ కళాశాలలో విద్యార్థులకు సోమవారం వివిధ పోటీలు నిర్వహించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటైన వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్, అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్ తదితరాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత ప్రిన్సిపాల్ డాక్టర్ జె.జయబాబు మాట్లాడుతూ కళాశాలలో మంగళవారం క్రీడా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్టు చెప్పారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. పీడీ నాయుడు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి.